మీడియాకు సంబంధించిన అన్ని విషయాల కోసం 9246213493
సహాయ
మీడియా సర్వీసు రి.
3-7-255,మన్సూరాబాద్,ఎల్బీనగర్,హైదరాబాద్-68

www.navabhoomi.in | epaper.navabhoomi.in | RNI No:TELTEL:82083

అనుక్షణం
# నవభూమి
ANUKSHANAM
NAVABHOOMI TELUGU DAILY
నవతరం తెలుగు దినపత్రిక

Published from Hyderabad and Vijayawada
ఎడిటర్ : అజీద్
హైదరాబాద్ | 24 మంగళవారం | సెప్టెంబర్ 2024 | పేజీలు 8-12 | వెల: రూ.6 | సంపుటి:3 సంచిక: 08
Navabhoomi daily fallows..

ANU FURNITURE®
HYDERABAD | BENGALURU
Call: +91 9100913033, 8688003033



1 స్టేట్..
## వన్ డిజిటల్ కార్డు

- ప్రజల కోసం రేవంత్ వినూత్న నిర్ణయం..
- సరికొత్త విధానంతో అర్హులైన వారికే
- ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు
- సంక్షేమ కార్యక్రమాలన్నింటికీ అనుసంధానం
- భవిష్యత్తులో రేషన్ కార్డులు, ఆరోగ్యశ్రీ కార్డులు,
- కల్యాణలక్ష్మి అన్ని కూడా ఈ కార్డు ద్వారానే

2



హైదరాబాద్-నవభూమిబ్యూరో
కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం గతంలో ఆధార్ పేరిట కార్డులను తీసుకొచ్చింది. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం గతంలో ఆధార్ పేరిట కార్డులను తీసుకొచ్చింది. దేశవ్యాప్తంగా ప్రతీ దానికి ఆధార్ కార్డును లింక్ చేశారు. ప్రతీ పథకానికీ ఆధార్‌తోనే ముడిపెట్టారు. ఇప్పుడు మన జీవితానికి అదే పెద్ద ఐడెంటిటి అయిపోయింది. ఇప్పుడు ఏ చిన్న పనికి అయినా ఆధార్ ప్రామాణికంగా మారింది. ఆధార్ లేనిదే ఏ పని కూడా అవ్వదు. తెలంగాణ రాష్ట్రంలో పది నెలల క్రితం రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చారు. అప్పటి నుంచి ప్రభుత్వ పథకాలు, పాలనపైనే ఆయన ప్రధానంగా దృష్టి పెట్టారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చే దిశగా ముందుకు సాగుతున్నారు. గత ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్తున్నారు. గత ప్రభుత్వంలో జరిగిన తప్పిదాలు రిపీట్ కాకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారని ఆ పార్టీ నేతలు చెబుతున్నారు. రెచిపోతున్న సైబర్ నేరగాళ్ల కట్ చేస్తే.. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఆధార్ కార్డు వలే రాష్ట్రంలోనూ అలాంటి వినూత్న ప్రయోగానికి రేవంత్ ఆలోచన చేశారు. సరికొత్త విధానంతో అర్హులైన వారికే ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు తీసుకోబోతున్నారు. ఇందుకోసం ప్రజలకు డిజిటల్ కార్డులు అందించేందుకు సిద్ధమయ్యారు. ఈ కార్డు ద్వారా కేవలం సంక్షేమ పతకాలకే కాకుండా ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలన్నింటికీ అనుసంధానం చేయబోతోంది. ఇటీవల రాష్ట్ర పీసీసీ చీఫ్‌గా మహేశ్ కుమార్ గౌడ్ నియామకం అయ్యారు. ఆయన సన్మానం సందర్భంగా కాంగ్రెస్ శాసనసభా పక్షం ప్రత్యేకంగా సమావేశం అయింది. ఈ సందర్భంగా ఈ రేవంత్ పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ప్రధానంగా ప్రజల కోసం డిజిటల్ కార్డులు తీసుకువచ్చేందుకు నిర్ణయం తీసుకున్నారు. ఈ కార్డును ప్రజల కోసం అమలయ్యే ప్రతీ కార్యక్రమానికి ఈ కార్డును అనుసంధానిస్తారు. భవిష్యత్తులో రేషన్ కార్డులు, ఆరోగ్యశ్రీ కార్డులు, కల్యాణ లక్ష్మి అన్ని కూడా ఈ కార్డు ద్వారానే ఇవ్వబోతున్నారు. అయితే.. ఈ డిజిటల్ కార్డుతో పాటే హెల్త్ కార్డును కూడా అందించబోతున్నారు. రాష్ట్రంలోని ప్రతీ పర్సన్‌కు ఈ కార్డును

100 ఎకరాల్లో అంతర్జాతీయ
## న్యాయ కళాశాల

- కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటుకు సర్కార్ సిద్ధం
- హైకోర్టు బెంచ్ ఏర్పాటు ప్రతిపాదనలను కేంద్రానికి
- మంత్రివర్గ భేటీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపిస్తాం
- జూనియర్ న్యాయవాదులకు నెలకు రూ.10 వేల గౌరవ వేతనం
- జూనియర్ న్యాయవాదులకు శిక్షణ అకాడమీ ఏర్పాటు
- న్యాయశాఖపై ఏపీ సీఎం చంద్రబాబు సమీక్ష

2



**అమరావతి-నవభూమిబ్యూరో:** కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. సోమవారం ఆయన న్యాయశాఖపై సమీక్ష నిర్వహించారు.
హైకోర్టు బెంచ్ ఏర్పాటు ప్రతిపాదనలను త్వరలోనే కేంద్రానికి పంపనున్న ట్లు స్పష్టం చేశారు. మంత్రివర్గ భేటీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపిస్తామ న్నారు. అమరావతిలో అంతర్జాతీయ న్యాయ కళాశాల ఏర్పాటుపైనా సీఎం సమీక్ష నిర్వహించారు. బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ట్రస్టు ద్వారా 100 ఎకరాల్లో న్యాయకళాశాల ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. జూనియర్ న్యాయవాదులకు నెలకు రూ.10 వేల గౌరవ వేతనం ఇవ్వాలని నిర్ణయించారు. ఈ ప్రక్రియ ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. జూనియర్ న్యాయవాదులకు శిక్షణ అకాడమీ ఏర్పాటుకు కార్యాచరణ సిద్ధం చేయాలన్నారు. అంతకుముందు మైనారిటీ సంక్షేమ శాఖపై ఏపీ సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. మైనార్టీ సంక్షేమ పథకాల పునర్వ్యవస్థీకరణపై చర్చించారు. కడప హజ్ హౌస్, గుంటూరు క్రిస్టియన్‌భవన్‌ను పూర్తి చేయాలని అధికారులను సీఎం ఆదేశించారు. నూర్ బాషా కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఇమామ్‌లకు రూ. 10 వేలు, మౌజన్‌లకు రూ. 5 వేలు గౌరవ వేతనం ఇవ్వాలని నిర్ణయించారు. మైనార్టీలకు లబ్ధి జరిగేలా వక్ఫ్ భూములను అభివృద్ధి చేయాలని అధికారులను ఆదేశించారు.

లడ్డూ వివాదంలో
## కేంద్ర ప్రభుత్వ జోక్యం

- తిరుమల లడ్డూకు నెయ్యి తయారీలో నాణ్యతా ప్రమాణాలు పాటించని తమిళనాడుకు చెందిన ఏఆర్ కంపెనీకి కేంద్ర ప్రభుత్వం షోకాజ్ నోటీసులు
- తిరుమల లడ్డూ ప్రసాదం వివాదం నేపథ్యంలో కేంద్ర ఆరోగ్య శాఖ విచారణ
- లడ్డూ తయారీకి నెయ్యి సరఫరా చేసే 4 కంపెనీల నెయ్యి నమూనాల సేకరణ

2



**న్యూఢిల్లీ-నవభూమిబ్యూరో:** తిరుమల శ్రీవెంకటేశ్వరస్వామి లడ్డూ ప్రసాదం కల్తీపై కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ చాలా సీరియస్ అయ్యింది. తిరుమల లడ్డూల తయారి కోసం సరఫరా చేసే నెయ్యి తయారీలో నాణ్యతా ప్రమాణాలు పాటించని తమిళనాడుకు చెందిన ఏఆర్ కంపెనీకి కేంద్ర ప్రభుత్వం షోకాజ్ నోటీసులు జారీ చేసింది.
తమిళనాడుకు చెందిన ఏఆర్ కంపెనీకి కేంద్ర ప్రభుత్వం నోటీసులు ఇవ్వడంతో ఇప్పుడు ఈ వివాదం కొత్త మలుపు తిరిగింది.
తిరుమల లడ్డూ ప్రసాదం వివాదం నేపథ్యంలో కేంద్ర ఆరోగ్య శాఖ విచారణ చేపట్టింది. ఈ క్రమంలో శ్రీవెంకటేశ్వర స్వామి వారి లడ్డూ ప్రసాదం తయారీకి నెయ్యి సరఫరా చేసే నాలుగు కంపెనీలకు చెందిన నెయ్యి

ఆస్కార్‌కు
## లాపతా లేడీస్

- ప్రముఖ నటుడు ఆమిర్ ఖాన్ నిర్మించిన చిత్రం
- సుప్రీంకోర్టు 75 ఏళ్ల వేడుకలోనూ ప్రదర్శించగా న్యాయవాదుల మన్నన పొందిన చిత్రమిది



**ముంబయి-నవభూమిబ్యూరో:** బాలీవుడ్ హీరో అమీర్‌ఖాన్ మాజీ సతీమణి కిరణ్‌రావు దర్శకత్వం వహించిన 'లాపతా లేడీస్' 2025 ఆస్కార్‌కు మనదేశం నుంచి అధికారికంగా ఎంపికైంది. దీనిపై ఆమె ఆనందం వ్యక్తం చేశారు.
"ఆస్కార్‌కు మా సినిమా ఎంపికైనందుకు ఆనందంగా ఉంది. అద్భుతమైన కథకు ప్రాణం పోయడంలో ఎంతగానో శ్రమించిన టీమ్, వారి హార్డ్‌వర్క్‌కు దక్కిన గుర్తింపు ఇది. సరిహద్దులు దాటి.. మనుషులను చేరువ చేయడంలో సినిమా అనేది ఒక కీలక మాధ్యమంగా మారింది. భారత్‌లో ప్రేక్షకులు ఏవిధంగా మా చిత్రాన్ని ఆదరించారో.. ప్రపంచస్థాయిలోనూ అదే విధంగా అభిమానిస్తారని ఆశిస్తున్నా. మా చిత్రంపై నమ్మకం ఉంచి.. మమ్మల్ని ఎంపిక చేసిన బృందానికి నా ధన్యవాదాలు. ఈ ఏడాది ఎన్నో అద్భుతమైన చిత్రాలు పోటీపడగా మా చిత్రానికి ఈ అవకాశం వచ్చినందుకు సంతోషంగా ఉంది. 'లాపతా లేడీస్' నిర్మాణంలో భాగమైన

-మిగతా 2లో

ఎదురు కాల్పుల్లో
## ముగ్గురు మావోల మృతి

- ◆ఛత్తీస్‌గఢ్, అబూజ్‌మడ్ అడవుల్లో ఎదురు కాల్పులు
- ◆నారాయణ్‌పూర్ జిల్లాలోని అడవుల్లో జవాన్ల కూంబింగ్
- ◆మావోలు కాల్పులు జరుపుతూనే అడవిలోకి..

**కొత్తగూడెం-నవభూమిబ్యూరో:** ఛత్తీస్‌గఢ్, అబూజ్‌మడ్ అడవుల్లో సోమవారం సాయంత్రం భద్రతా దళాలతో జరిగిన ఎదురు కాల్పుల్లో ముగ్గురు మావోయిస్టులు మరణించారు. విశ్వసనీయ సమాచారం ప్రకారం, మావోయిస్టులు సంచరిస్తున్నట్లు అందిన సమాచారం మేరకు భద్రతా దళాలు నారాయణ్‌పూర్ జిల్లాలోని అడవుల్లో సెర్చింగ్ ఆపరేషన్స్ నిర్వహించాయి. అప్పటికే మాటువేసిన మావోయిస్టులు జవాన్లపైకి కాల్పులు జరిపారు. వెంటనే అప్రమత్తమైన జవాన్లు ఎదురు కాల్పులకు దిగడంతో, మావోయిస్టులు కాల్పులు జరుపుతూనే అడవిలోకి పారిపోయారు.

జానీ మాస్టర్ కస్టడీ పిటిషన్ 2
## విచారణ వాయిదా



బెయిల్ కోరుతూ జానీ మాస్టర్ పిటిషన్

శ్రీలంక తొమ్మిదో అధ్యక్షుడిగా
## దిస్సనాయకే ప్రమాణం

- తొలి లెఫ్ట్ పార్టీ నేతగా దిస్సనాయకే రికార్డు
- 3 రోజుల క్రితం శ్రీలంక అధ్యక్ష ఎన్నికలు
- రెండో ప్రాధాన్య ఓట్లలో తేలిన జేవీపీ విజయం
- శుభాకాంక్షలు తెలిపిన భారత ప్రధాని మోదీ



**కొలంబో-నవభూమిబ్యూరో:** శ్రీలంక తొమ్మిదో అధ్యక్షుడిగా జనతా విముక్తి పెరమున (జేవీపీ) పార్టీ నేత, వామపక్ష నాయకుడు అనుర దిస్సనాయకే (55) ప్రమాణస్వీకారం చేశారు. దేశానికి అధ్యక్షుడైన తొలి లెఫ్ట్ పార్టీ నేతగా ఆయన రికార్డులకెక్కారు. కొలంబోలోని అధ్యక్ష సెక్రటేరియట్‌లో సోమవారం జరిగిన ఈ కార్యక్రమంలో చీఫ్ జస్టిస్ జయంత జయసూర్య ఆయనతో ప్రమాణ స్వీకారం చేయించారు. దేశంలో మొన్న అధ్యక్ష ఎన్నికలు జరగ్గా అదే రోజు ఓట్ల లెక్కింపు ప్రారంభమైంది. మొదటి ప్రాధాన్య ఓట్ల లెక్కింపు తర్వాత దిస్సనాయకే, సమగి జన సంధానయ అభ్యర్థి సజిత్ ప్రేమదాస ఇద్దరూ గెలుపునకు అవసరమైన ఓట్లను పొందడంలో విఫలమయ్యారు. దీంతో రెండో ప్రాధాన్య ఓట్లను లెక్కించడంతో దిస్సనాయకే విజయం ఖరారైంది.
నిన్న సాయంత్రం ఏడు గంటలకు తుది ఫలితం ప్రకటించిన తర్వాత దిస్సనాయకే మాట్లాడుతూ.. శతాబ్దాలుగా మనం పెంచుకున్న కల ఎట్టకేలకు సాకారం కాబోతోందని పేర్కొన్నారు. ఈ ఘతన ఏ ఒక్కరి వల్లో సాధ్యం కాలేదని, వేలాదిమంది సమష్టి కృషి వల్లే సాధ్యమైందని తెలిపారు. మీ నిబద్ధతే ఇంతదూరం తీసుకొచ్చిందని, ఈ విజయం అందరిదీ అని పేర్కొన్నారు. శ్రీలంక నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన దిస్సనాయకేకు భారత ప్రధాని నరేంద్రమోదీ శుభాకాంక్షలు తెలిపారు. దిస్సనాయకే విజయం తర్వాత భారత హైకమిషనర్ వెంటనే ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

### ప్రపంచ బ్యాంకు ప్రతినిధుల పర్యటన..

**అమరావతి-నవభూమిబ్యూరో:** ఏపీ రాజధాని అమరావతిలో ప్రపంచ బ్యాంకు, ఏడీబీ ప్రతినిధులు సోమవారం పర్యటించారు. లింగాయపాలెం గ్రామస్థులతో ప్రపంచ బ్యాంకు ప్రతినిధులు భేటీ అయ్యారు. రాజధాని భూసమీకరణ, రైతు కూలీల జీవన ప్రమాణాలతో పాటు వారి స్థితిగతులపై చర్చించారు. అనంతరం వీఐటీ యూనివర్సిటీలో యాజమాన్య ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ భేటీలో ప్రపంచ బ్యాంకు, ఏడీబీ ప్రతినిధులతో పాటు సీఆర్డీఏ అదనపు కమిషనర్ కూడా పాల్గొన్నారు.

పురందేశ్వరికి
## కీలక బాధ్యతలు

- కామన్వెల్త్ మహిళా పార్లమెంటరీ స్టీరింగ్ కమిటీ చైర్ పర్సన్‌గా పురందేశ్వరి
- రెండేళ్ల పాటు పదవిలో రాజమండ్రి ఎంపీ
- నేడు లోక్ సభ స్పీకర్ కార్యాలయం నుంచి ఉత్తర్వులు



**అమరావతి-నవభూమిబ్యూరో:** ఏపీ బీజేపీ చీఫ్, రాజమండ్రి ఎంపీ పురందేశ్వరికి కేంద్రం కీలక బాధ్యతలు అప్పగించింది. కామన్వెల్త్ మహిళా పార్లమెంటరీ స్టీరింగ్ కమిటీ చైర్ పర్సన్ గా నియమించింది. ఈ మేరకు లోక్ సభ స్పీకర్ కార్యాలయం నుంచి ఉత్తర్వులు వెలువడ్డాయి. పురందేశ్వరి ఈ పదవిలో 2026 వరకు కొనసాగనున్నారు. తాజా నియామకం నేపథ్యంలో, పురందేశ్వరికి కేంద్ర మంత్రి పదవి వస్తుందన్న ఊహాగానాలకు తెరపడినట్టయింది. కాగా, పురందేశ్వరి కామన్వెల్త్ పార్లమెంటరీ కమిటీ భారత ప్రాంతీయ ప్రతినిధిగానూ నామినేట్ అయ్యారు.

భూమన కరుణాకర్‌రెడ్డిపై
## కేసు నమోదు

**తిరుమల-నవభూమిబ్యూరో:** తితిదే మాజీ ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డిపై పోలీసులు కేసు నమోదు చేశారు. అఖిలాండం వద్ద ప్రమాణం చేస్తూ రాజకీయ వ్యాఖ్యలు చేయడంపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు వెల్లడించారు.
రాజకీయ వ్యాఖ్యలు చేయవద్దంటూ తిరుమలకు చేరుకునే ముందే తనిఖీ కేంద్రం వద్ద పోలీసులు నోటీసులిచ్చారు. అయినప్పటికీ నోటీసులను భూమన బేఖాతరు చేశారు. దీంతో పోలీసులు ఆయన్ని అరెస్టు చేశారు.



## వైసీపీకి ఆర్.కృష్ణయ్య గుడ్‌బై

- ◆త్వరలో బీజేపీలో చేరేందుకు ఆర్.కృష్ణయ్య సన్నాహాలు
- ◆తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీసీ నినాదం ఎత్తుకున్న బీజేపీ
- ◆బీసీలతో మరింతగా ముందుకెళ్లాలని భావిస్తున్న బీజేపీ
- ◆ఆర్ కృష్ణయ్యతో బీజేపీ జాతీయ నేత చర్చలు!
- ◆కీలక పదవి ఇచ్చేందుకు పార్టీ పెద్దల రెడీ!



హైదరాబాద్-నవభూమిబ్యూరో
అసెంబ్లీ ఎన్నికల్లో దారుణ పరాభవం మూటగట్టుకున్న వైఎస్సార్ సీపీకి వరుస ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. ఇటీవల పలువురు కీలక నేతలు పార్టీని వీడారు. మరికొందరు అదే దారిలో ఉన్నట్టు వార్తలు వినిపిస్తున్నాయి. ఆ పార్టీ రాజ్య సభ్యుడు, బీసీ సంక్షేమ సంఘం జాతీయ నేత ఆర్ కృష్ణయ్య త్వరలోనే పార్టీకి గుడ్ బై చెప్పి బీజేపీ తీర్థం పుచ్చుకోబోతున్నట్టు తెలుస్తోంది. తెలంగాణలో గతేడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీసీ నినాదాన్ని ఎత్తుకున్న బీజేపీ ఈ విషయంలో మరింతగా ముందుకెళ్లాలని భావిస్తోంది. అందులో భాగంగా బీసీల్లో పట్టున్న సీనియర్ నేత ఆర్ కృష్ణయ్యను పార్టీలో చేర్చుకోవడం ద్వారా ఓటు బ్యాంకును పెంచుకోవాలని భావిస్తోంది. అందులో భాగంగా కృష్ణయ్యతో జరిపిన చర్చలు ఫలించినట్టు తెలిసింది.
పార్టీ జాతీయ అగ్రనేత జరిపిన ఈ చర్చలు ఫలవంతమైనట్టు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. పార్టీలో ఆయనకు కీలక పదవి ఇవ్వనున్నట్టు కూడా ప్రచారం జరుగుతోంది. ఆర్ కృష్ణయ్య దాదాపు పదేళ్లపాటు ఆరెస్సెస్, ఏబీవీపీలో పనిచేసిన నేపథ్యంలో ఆ సంస్థ ముఖ్యులతో ఆయనకు సన్నిహిత సంబంధాలున్నాయి. ఈ నెల 13న కృష్ణయ్య పుట్టిన రోజు సందర్భంగా ప్రధాని మోదీ, కేంద్రమంత్రి అమిత్ షా జన్మదిన శుభాకాంక్షలు తెలపడం ఆయన పార్టీలో చేరబోతున్నారన్న వార్తలకు బలం చేకూరుస్తోంది.

మేం నాలుగోసారి అధికారంలోకి వస్తామన్న హామీ ఇవ్వలేను
తోటి మంత్రిపై గడ్కరీ వ్యాఖ్యలు 2

హమాస్ చీఫ్‌నూ లేపేసిన ఇజ్రాయెల్? 2

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
2 | హైదరాబాద్
మంగళవారం
24 । సెప్టెంబర్ । 2024

# ప్రజల దృష్టి మరల్చేందుకే జమిలి ఎన్నికలు : చాడా వెంకట్‌రెడ్డి



**భీమదేవరపల్లి-నవభూమి** ప్రజల దృష్టి మరల్చేందుకే మోదీ ప్రభుత్వం జమిలి ఎన్నికలు అంటున్నదని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడా వెంకట్‌రెడ్డి ధ్వజమెత్తారు. సోమవారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తపల్లి గ్రామంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు తక్కళ్లపల్లి శ్రీనివాసరావుతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గత ఎన్నికల్లో ప్రజలు గుణపాఠం చెప్పినప్పటికీ ప్రధాని మోదీ వైఖరి మారలేదని, రాష్ట్రాల హక్కులు కాలరాసేందుకే జమిలి ఎన్నికలు అంటున్నారని విమర్శించారు.రాష్ట్రంలో ఐదేళ్లపాటు ఉండాల్సిన ప్రభుత్వం ఒకవేళ రద్దయితే పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. జమిలి ఎన్నికల వల్ల ప్రయోజనమేమిటో మోదీ చెప్పాలన్నారు. రాజ్యాంగానికి జమిలి ఎన్నికలు విరుద్ధమని, వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. చెరువు శిఖం, నాలా వంటి ప్రదేశాల్లో నిర్మించిన అక్రమ కట్టడాలను హైడ్రా కూల్చివేయడం మంచిదేనని, కానీ పేదల గుడిసెలపై జులుం చేయడం సరైందికాదన్నారు.నిరాశ్రయులుగా మారిన పేద ప్రజలకు ప్రత్యామ్నాయం చూపాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదేనన్నారు. నాణ్యతా ప్రమాణాలు లేకుండా ఎల్కతుర్తి నుంచి సిద్దిపేటకు నేషనల్ హైవే నిర్మిస్తున్నారని ఆరోపించారు. వేసిన రోడ్డు వేసినట్టే పోతున్నదని, దీనిపై విజిలెన్స్ విచారణ జరపాలని డిమాండ్ చేశారు. ఈ నెల 26న ఈ రోడ్డు నాణ్యతా ప్రమాణాలపై సీపీఐ పెద్ద ఎత్తున ఆందోళన చేస్తుందని చాడా పేర్కొన్నారు.




## కాంగ్రెస్ గూండాల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నా : ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



**హైదరాబాద్-నవభూమి** సీనియర్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి సునీతా లక్ష్మారెడ్డి ఇంటి మీద కాంగ్రెస్ గూండాలు చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు బీఆర్ఎస్ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు ఆమె ట్వీట్ చేశారు. ఎమ్మెల్యే సునీత ఇంటిపై దాడి చేసిన వారిని తక్షణమే అరెస్టు చేయాలని డీజీపీ జితేందర్‌ను సబితా ఇంద్రారెడ్డి డిమాండ్ చేశారు.మెదక్ జిల్లాలోని నర్సాపూర్ నియోజకవర్గం పరిధిలోని గోమారంలోని ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి నివాసంపై ఆదివారం రాత్రి కాంగ్రెస్ గూండాలు దాడులకు పాల్పడిన సంగతి తెలిసిందే. ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి ఇంటిపై దాడి ఘటనలో నలుగురిపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. మణిదీపక్ ఫిర్యాదుతో కాంగ్రెస్ కార్యకర్తలు రమేశ్, నరసింహా, భాస్కర్, సుధాకర్‌పై కేసు నమోదైనట్లు వివరించారు.

## మంచిర్యాల జిల్లాలో డెంగ్యూతో బాలిక మృతి



**లక్షెట్టిపేట-నవభూమి** రాష్ట్రంలో విష జ్వరాలు ప్రబలిపోతున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజారోగ్యాన్ని పట్టించుకోకపోవడంతో ప్రజల ప్రాణాలు పిట్టల్లా రాలిపోతున్నాయి. తాజాగా మంచిర్యాల జిల్లా( లక్షెట్టిపేట పట్టణంలోని ఇటిక్యాలకు చెందిన దావనపల్లి దీక్ష(12) అనే బాలిక సోమవారం డెంగ్యూతో చెందినట్లు వైద్యులు తెలిపారు. దీక్ష 15 రోజులుగా తీవ్ర జ్వరంతో అవస్థపడుతుండగా, పట్టణంలోని ఓ ప్రైవేట్ దవాఖానలో చికిత్స చేయించారు.ఐదు రోజుల క్రితం ఇక్కడి వైద్యులు మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌కు రెఫర్ చేయగా, అక్కడ చికిత్స పొందుతూ సోమవారం తుది శ్వాస విడిచింది. దీక్ష ఇటిక్యాల ప్రభుత్వ పాఠశాలలో 5వ తరగతి చదువుతున్నట్లు తెలిసింది. కాగా, రాష్ట్ర వ్యాప్తంగా విష జ్వరాలతో ప్రజలు బాధపడుతున్నా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండటంపై అన్ని వర్గాల ప్రజల నుంచి విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

## తెలంగాణలో మరో మూడురోజులు భారీ వర్షాలు.. ఎల్లో అలెర్ట్ జారీ చేసిన ఐఎండీ



**హైదరాబాద్-నవభూమి** తెలంగాణలో రాగల మూడురోజుల పాటు భారీ వర్షాలు కురిసే ఛాన్స్ ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. నిన్నటి పశ్చిమ మధ్య బంగాళాఖాతంలోని అల్పపీడనం, దక్షిణ కోస్తా మయన్మార్‌లోని ఉపరితల ఆవర్తనం తూర్పు, పశ్చిమ ద్రోణితో కలిసిపోయి.. సగటు సముద్రమట్టానికి 5.8 కిలోమీటర్ల ఎత్తు వరకు విస్తరించి ఉందని.. ఎత్తుకు వెళ్లే కొలది నైరుతి దిశగా వంగి ఉంటుందని.. దీని ప్రభావంతో రాగల 24గంటల్లో పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడేందుకు ఛాన్స్ ఉందని వాతావరణ కేంద్రం పేర్కొంది. ఈ క్రమంలో మంగళవారం నిర్మల్, నిజామాబాద్, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, రంగారెడ్డి, వికారాబాద్, సంగారెడ్డి, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్క భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది.

మంగళవారం కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, రంగారెడ్డి, వికారాబాద్, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో భారీ వర్షాలుపడే అవకాశం ఉందని హెచ్చరించింది. బుధవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగామ, సిద్దిపేట, భువనగిరి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నారాయణపేట జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలుపడుతాయని వివరించింది. ఈ క్రమంలో ఆయన జిల్లాలకు వాతావరణశాఖ ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది.

## హైదరాబాద్‌లో పలుచోట్ల వర్షం..

**హైదరాబాద్-నవభూమి** హైదరాబాద్‌లో సోమవారం పలుచోట్ల వర్షం కురుస్తున్నది. తార్నక, ఓయూ క్యాంపస్, లాలాపేట, హబ్సిగూడ, నాచారం, మల్లాపూర్‌లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం పడుతున్నది. దిల్‌సుఖ్‌నగర్, మలక్‌పేట, ముషీరాబాద్, చంపాపేట, సైదాబాద్, సరూర్‌నగర్, కోఠి, సుల్తాన్‌బజార్, బేగంపేట, అబిడ్స్, చాంద్రయాణగుట్ట, ఫలుక్‌నుమా, చార్మినార్ వద్ద వర్షం పడుతున్నది. బహదూర్‌పుర, ఉప్పుగూడ, నాంపల్లి, బషీర్‌బాగ్, హిమాయత్‌నగర్, నారాయణగూడ, బోయిన్‌పల్లి, అల్వాల్, చిలకలగూడ, మేడ్చల్, దుండిగల్, గండిమైసమ్మ, మల్లంపేటలో వర్షంపడుతున్నది. ఒక్కసారిగా వర్షం కురవడంతో జనం ఇబ్బందులకు గురయ్యారు. పలుచోట్ల ట్రాఫిక్ జామ్ అయ్యింది. ఇదిలా ఉండగా.. రాగల మూడురోజుల పాటు రాష్ట్రవ్యాప్తంగా పలుచోట్ల భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఈ క్రమంలో ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది.

# మల్లన్న మాటల తీన్మార్.. రేవంతే తెలంగాణకు చివరి ఓసీ సీఎం



**హైదరాబాద్-నవభూమి** తదుపరి ఎన్నికల్లో బీసీలే సీఎంలు.. అవసరమైతే ఎమ్మెల్సీ పదవి పోతుంది.. మళ్లీ చానెల్ నడుపుకొంటా.. ఇవీ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న వ్యాఖ్యలు. యూట్యూబ్ చానల్ ద్వారా కేసీఆర్ ప్రభుత్వాన్ని చీల్చిచెండాలి అత్యంత పాపులర్ అయిన మల్లన్న.. రెండోసారి ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీకి ఇటీవల గెలుపొందారు. అయితే, కాంగ్రెస్ పార్టీ తరపున గెలిచినా.. ఆయన తన దూకుడు తగ్గించుకోవడం లేదు. బీసీ వాదం వినిపిస్తూనే.. ప్రభుత్వంపైనా విమర్శలు చేస్తున్నారు. తాజాగా జరిగిన కార్యక్రమంలో తెలంగాణకు రేవంత్‌రెడ్డే చివరి అగ్ర వర్ణ (ఓసీ) సీఎం అని అన్నారు. 2028లో జరిగే అసెంబ్లీ ఎన్నికల తర్వాత తెలంగాణకు బీసీ నాయకుడు ముఖ్యమంత్రి అవుతారని వ్యాఖ్యానించారు. గత నెలలో వరంగల్ లో జరిగిన కార్యక్రమంలోనూ మహా అయితే ఎమ్మెల్సీ పదవి పోతుంది.. ఏమవుద్ది అని వ్యాఖ్యానించారు. ఎస్ఎల్‌బీసీని పూర్తి చేసేందుకు అంచనాలను రూ.4,500 కోట్లకు పెంచారని.. దీనికి గత పాలకులు చేసిన తప్పులు కారణం అంటున్నారని.. మరి నాటి ప్రభుత్వంలో పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, పోచారం శ్రీనివాస్‌రెడ్డి ఉన్నారు కదా? అని నిలదీశారు. ఓ సందర్భంలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిపైనా విమర్శలు చేశారు. 42 శాతం రిజర్వేషన్లపైనా స్థానిక ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చింది. దీనిని అమలు చేయాల్సిందేనని సొంత పార్టీని డిమాండ్ చేస్తున్నారు మల్లన్న. జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అఖిలపక్ష, బీసీ కుల సంఘాల సదస్సులోనే ఆయన ఈ మాటలన్నారు. సీఎం దగ్గర ఉన్న ఫైల్ పై త్వరలో సంతకం పెడతారని భావిస్తున్నట్లు చెప్పారు. కాంగ్రెస్ ఎమ్మెల్సీగా ఉన్న మల్లన్న చేసిన వ్యాఖ్యలు ప్రతిపక్షాలకు ఆయుధంగా మారే అవకాశం ఉంది. సంచలనాల కేంద్ర మంత్రి వ్యాఖ్యలు రెడ్ల ఆధిపత్యంలో.. తెలంగాణలో సామాజికంగా రెడ్ల ఆధిపత్యం ఎక్కువ. కాంగ్రెస్ పార్టీలో కూడా. ఇలాంటి సమయంలో మల్లన్న కాంగ్రెస్ లో ఉంటూ తెలంగాణ రాష్ట్రం బీసీ రాజ్యంగా మారబోతుందని అంటున్నారు. 42 శాతం రిజర్వేషన్ల కల్పనతో పాటు.. సమగ్ర కులగణనను చేయించే బాధ్యత తనదేనని చెప్పుకొచ్చారు. అది జరగకపోతే.. బాధ్యత వహిస్తానని ప్రకటించారు. రాష్ట్రంలో మొదటగా.. ఈడబ్ల్యూఎస్ కోటాను నిర్ణయించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఓసీలు 6.98 శాతం మాత్రమేనని, ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ కింద నూటికి ఒకటి లేదా ఒకటిన్నర శాతం మాత్రమే దక్కాలని.. కానీ వాళ్లకు 10 శాతం దక్కుతుందని పేర్కొన్నారు. మిగతా 9 శాతం రిజర్వేషన్లు బీసీల నుంచి ఎత్తుకుపోతున్నారని అన్నారు. నాయకుడిగా ఎదగాలనేనా? సొంతంగా పార్టీనీ స్థాపించిన మల్లన్న ఇప్పుడు కాంగ్రెస్ ఎమ్మెల్సీ. అయితే, ఆయన అడుగులు సొంతంగా ఎదిగే దిశలో ఉన్నాయని అంటున్నారు. బీసీ జనాభా అధికంగా ఉండే తెలంగాణలో ప్రముఖ నాయకుడిగా ఎదగడానికి ప్రయత్నాలు చేస్తున్నట్లు స్పష్టం అవుతోంది. రేవంత్ నాయకత్వాన్ని నిలదీస్తూనే, పార్టీలోని అగ్రకుల సీనియర్ నాయకులను విమర్శలు చేస్తున్నారు. తెరవెనుక ఎవరైనా ఉన్నారా? మల్లన్నను ఎవరైనా వెనక ఉండి నడిపిస్తున్నారా? అనే అనుమానాలూ కలుగుతున్నాయి. కాంగ్రెస్ లోని నాయకులే తమ ప్రత్యర్థులను దెబ్బకొట్టేందుకు ఆయనను వాడుకుంటున్నారా? అనే సందేహాలూ వస్తున్నాయి. అయితే, మల్లన్నది ఒకరికి లొంగే స్వభావం కాదని కొందరు విశ్లేషిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీలో ఉండే స్వేచ్ఛను ఆయన వాడుకుంటున్నారని మరికొందరు పేర్కొంటున్నారు.

# ధాన్యం బోనస్‌పై మంత్రి ఉత్తమ్ కీలక ప్రకటన



**హైదరాబాద్-నవభూమి** హైదరాబాద్‌బీ తెలంగాణలో ఖరీఫ్ నుంచి సన్నాల వడ్లకు రైతులకు రూ. 500 బోనస్ ఇస్తామని.. ఈ నిర్ణయం విప్లవాత్మకమైనదని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రంలో ఖరీఫ్ పంట కొనుగోలుపై జాయింట్ కలెక్టర్‌లు, జిల్లా పౌర సరఫరాల అధికారులు, జిల్లా స్థాయి పౌర సరఫరాల శాఖా మేనేజర్లతో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సోమవారం ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ... ప్రతి ధాన్యం గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని హామీ ఇచ్చారు. 7,139 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. సన్నాలకు, దొడ్డు వడ్లకు వేర్వేరుగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తామని అన్నారు. ఖరీఫ్‌లో 60 లక్షల 39 వేల ఎకరాల్లో ధాన్యాన్ని రైతులు సాగు చేస్తున్నారని చెప్పారు. 146 లక్షల 28 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని అంచనా వేశామని తెలిపారు. 91 లక్షల 28 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలుకు ప్రభుత్వం అంచనా వేసిందని అన్నారు.మొట్టమొదటిసారిగా 40 మెట్రిక్ టన్నుల ధాన్యం నిల్వకు గోడౌన్‌లను ఏర్పాటు చేశామని చెప్పారు. డిఫాల్టర్ మిల్లర్లకు ధాన్యం ఇచ్చేది లేదని స్పష్టం చేశారు. సరిహద్దు రాష్ట్రల నుంచి వచ్చే ధాన్యంపై గట్టి నిఘా ఉంచాలని ఆదేశించారు. ప్రభుత్వం ఆశించిన మేరకు సన్నాల దిగుబడి చేస్తున్నారని అన్నారు. 36 లక్షల 80 వేల ఎకరాల్లో సన్నాలు సాగు చేస్తున్నారని వివరించారు. 88 లక్షల 9 వేల మెట్రిక్ టన్నుల దిగుబడి అంచనా వేశామన్నారు. సరిహద్దు రాష్ట్రాల నుంచి వచ్చే ధాన్యాన్ని కొనుగోలు చేస్తే చర్యలు కఠినంగా ఉంటాయని హెచ్చరించారు.ధాన్యం కొనుగోలులో అధికారులదే కీలక పాత్ర అని స్పష్టం చేశారు. ప్రభుత్వ పరంగా అన్నీ ఏర్పాటు చేస్తామని వివరించారు. రైతులు సున్నిత మనస్కులు అని తెలిపారు. వారి మనస్తత్వన్నీ బట్టి అధికారులు నడుచుకోవాలని సూచించారు. ఖరీఫ్‌లో సేకరించిన సన్నాలతో జనవరి నుంచి చౌక ధరల దుకాణాల్లో సన్న బియ్యం పంపిణీ చేస్తామని వెల్లడించారు. మూడు కోట్ల మంది లబ్ధిదారులకు గానూ ఒక్కొక్కరికి 6 కిలోల సన్న బియ్యం పంపిణీకి ఏర్పాట్లు చేస్తున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి పేర్కొన్నారు.

# జలపాతంలో వైద్య విద్యార్థుల మృతి



**మారేడుమిల్లి-నవభూమిప్రతినిధి:** విద్యార్థులు, యువత విహార యాత్రలు చేసేందుకు ఎక్కువగా ఆసక్తి చూపిస్తుంటారు. తరచూ వివిధ ప్రాంతాలను తమ స్నేహితులతో కలసి పర్యటిస్తుంటారు. జలపాతాలు, పచ్చని చెట్లు, కొండలతో కూడిన ప్రకృతిని ఆస్వాదిస్తూ తెగ ఎంజాయ్ చేస్తుంటారు.

అయితే కొన్నిసార్లు ఈ విహార యాత్రలు విషాద యాత్రలుగా మారుతున్నాయి. గతంలో కాలేజీ విద్యార్థులు జలపాతల ఉండే ప్రాంతాలకు టూర్ వెళ్లి..అకస్మాత్తుగా వచ్చిన వరదల్లో చిక్కుకుని ప్రాణాలు పోగొట్టుకున్నారు. అలా తరచూ ఏదో ఒక ప్రాంతంలో ఇలాంటి ఘటనలు జరుగుతూనే ఉంటాయి. తాజాగా అల్లూరి సీతారామరాజు జిల్లాలోని మారేడిమిల్లిలో విషాదం చోటుచేసుకున్న సంగతి తెలిసింది. జలపాతంలో పడిపోయి..ముగ్గురు వైద్య విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారు. మృతుల్లో ఇద్దరు యువతులు ఉన్నారు. ఇక ఈ ఘోర ప్రమాదం ఎలా జరిగిందని, అందరిలో సందేహాలు వ్యక్తమవుతున్నాయి. మరి.. అసలు మారేడుమిల్లి జలపాతంలో వైద్య విద్యార్థుల ప్రమాదంలో ఎలా చిక్కుకున్నారు. ఆ వివరాలు ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం..

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏలూరులోని ఆశ్రం కళాశాలలో ఎంబీబీఎస్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న 15 మంది వైద్యవిద్యార్థులు మారేడుమిల్లికి వెళ్లారు. వారందరూ ట్రావెలర్ వాహనంలో ఆదివారం మారేడుమిల్లి పర్యాటక ప్రాంతానికి వెళ్లారు. ఆ విద్యార్థులు మారేడుమిల్లి నుంచి చింతూరు వెళ్లే అంతర్రాష్ట్ర రహదారిలోని 'జలతరంగిణి' జలపాతం వద్దకు చేరుకున్నారు. విద్యార్థులు ఆ జలపాతం వద్ద కాసేపు సరదగా గడిపారు. ఇలా వారు సరదగా ప్రకృతిని ఆస్వాదిస్తున్న క్రమంలోనే ఒక్కసారిగా భారీ వర్షం కురిసింది. ఇదే సమయంలో భారీ వరద వస్తుందని ఆ విద్యార్థులు భావించలేదు. జలపాతం పై నుంచి..భారీ వరద పోటెత్తింది. ఈ క్రమంలోనే జలపాతంలో ఒక్కసారిగా ఉద్ధృతి పెరగడంతో ఓ అయిదుగురు విద్యార్థులు ఆ ప్రవాహంలో కొట్టుకుపోయారు. ఇదే సమయంలో ఇక కొట్టుకుపోయిన వారిలో విజయనగరానికి చెందిన హరిణిప్రియ, గాయత్రి పుష్ప అనే ఇద్దరమ్మాయిలను ఒడిశా నుంచి విహారయాత్రకు వచ్చిన ఇద్దరు యువకులు కాపాడారు. అనంతరం వారిద్దరిని రంపచోడవరం ప్రాంతీయ ఆసుపత్రికి తరలించారు. అందులో హరిణిప్రియ పరిస్థితి విషమంగా ఉండడంతో రాజమహేంద్రవరం తరలించారు. మిగిలిన ముగ్గురు వరద ప్రవాహంలో కొట్టుకునిపోయి మృతి చెందారు. హరదీప్, కొసిరెడ్డి సౌమ్య, బి. అమృత అనే ముగ్గురు విద్యార్థులు మృతి చెందారు. మృతులు ముగ్గురు 22 ఏళ్ల లోపువారే. హరదీప్ ప్రకాశం జిల్లా మార్కాపురానికి చెందిన వ్యక్తి. అలానే కొసిరెడ్డి సౌమ్యది విజయనగరం కాగా, బి. అమృత బాపట్ల జిల్లాకు చెందిన యువతి.

ఇక గల్లంతైన ముగ్గురు విద్యార్థుల్లో ఇద్దరి మృతదేహాలు లభ్యమయ్యాయి. ఇక విద్యార్థుల మృతి విషయం తెలిసి.. వారి తల్లిదండ్రులు కన్నీరుమన్నీరుగా విలపిస్తున్నారు. కొన్నేళ్ల క్రితం ఓ కాలేజీకి చెందిన 23 మంది విద్యార్థులు హిమాచల్ ప్రదేశ్ లో వరద నీటిలో కొట్టుకుపోయి చనిపోయారు. మొత్తంగా కారణం ఏదైనప్పటికీ తరచూ విహార యాత్రలు విషాద యాత్రలుగా మారుతున్నాయి. జలపాతల వద్దకు విద్యార్థులు వెళ్లినప్పుడు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచిస్తున్నారు. చిన్నపాటి నిర్లక్ష్యం కూడా ఇలా పెను విషాదాలను నింపుతుందని పోలీసులు చెబుతున్నారు.

# పోలీసుల కాల్పుల్లో నిందితుడి హతం!



**థాణె-నవభూమిబ్యూరో:** మహారాష్ట్రలోని థాణె జిల్లా బద్లాపుర్‌లో ఇటీవల ఓ పాఠశాలలో ఇద్దరు చిన్నారులపై స్వీపర్ లైంగిక దాడికి పాల్పడిన ఘటన సంచలనం రేపింది. ఓ కేసు విచారణలో భాగంగా తలోజా జైలు నుంచి బద్లాపుర్‌కు తీసుకొస్తున్న సమయంలో పోలీసులపై నిందితుడు తిరగబడ్డాడు.

ఓ పోలీసు అధికారి తుపాకీ లాక్కుని కాల్పులు జరిపాడు. దీంతో పోలీసులు ఎదురు కాల్పులు జరిపారు. ఈ క్రమంలోనే తీవ్రంగా గాయపడిన నిందితుడిని ఆసుపత్రికి తరలించగా మృతి చెందినట్లు నిర్ధరించారు.

బద్లాపుర్ పాఠశాలలో చోటుచేసుకున్న అత్యాచార ఘటనకు సంబంధించి విచారణ కొనసాగుతోంది. ఇదే సమయంలో నిందితుడు అక్షయ్ శిందే (23)పై.. అతడి మొదటి భార్య పెట్టిన కేసులో ప్రశ్నించేందుకు పోలీసులు సిద్ధమయ్యారు. ఇందులో భాగంగా తలోజా జైలుకు వెళ్లి.. అక్కడి నుంచి నిందితుడిని కారులో తీసుకొని బద్లాపుర్‌కు బయలుదేరారు. ముంబ్రా బైపాస్‌కు చేరుకున్న సమయంలో కారులో ఉన్న పోలీసు అధికారి తుపాకీని లాక్కొన్న అక్షయ్.. వారిపై కాల్పులకు తెగబడ్డాడు. దీంతో అప్రమత్తమైన మరో పోలీస్ అధికారి నిందితుడిపై కాల్పులు జరిపాడు. ఈ ఘటనలో అక్షయ్‌తోపాటు పోలీసులు గాయపడ్డారు. తీవ్ర గాయాలపాలైన నిందితుడిని ఆసుపత్రికి తరలించగా.. అక్కడ ప్రాణాలు కోల్పోయినట్లు అధికారులు వెల్లడించారు.

# వన్ డిజిటల్ కార్డు

**(1వపేజీ తరువాయి)** అందించనున్నారు. ఇక హెల్త్ కార్డులో ప్రతి ఒక్క వ్యక్తి హెల్త్ ప్రొఫైల్ ఉంటుందని ప్రభుత్వ పెద్దలు చెబుతున్నారు. ఏదేని వ్యక్తి అనారోగ్యంతో ఆస్పత్రిలో చేరితే ఆ హెల్త్ కార్డు ఆధారంగా ఆయనకు ట్రీట్‌మెంట్ అందించనున్నారు.

**వన్ స్టేట్.. వన్ డిజిటల్ కార్డు.. తెలంగాణ ప్రభుత్వం యోచన**

రాష్ట్రంలో కుటుంబ డిజిటల్ కార్డుల జారీకి కార్యాచరణ చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. డిజిటల్ కార్డులపై మంత్రులు దామోదర రాజనర్సింహ, ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో కలిసి వైద్యారోగ్యశాఖ ఉన్నతాధికారులతో సీఎం సమీక్ష నిర్వహించారు.

కుటుంబ డిజిటల్ కార్డుల జారీ కోసం ప్రతి నియోజకవర్గంలోని ఒక పట్టణం, ఓ గ్రామంలో పైలట్ ప్రాజెక్టు చేపట్టాలని రేవంత్‌రెడ్డి అధికారులకు సూచించారు.

'వన్ స్టేట్.. వన్ డిజిటల్ కార్డు' విధానం చేయాలని ప్రభుత్వం యోచిస్తోంది. రేషన్, ఆరోగ్య సేవలతోపాటు సంక్షేమ పథకాలన్నీ ఒకే కార్డు ద్వారా అమలు చేసేలా ప్రణాళిక చేస్తోంది. కుటుంబ డిజిటల్ కార్డు ద్వారా రాష్ట్రంలో ఎక్కడైనా సంక్షేమ పథకాలు పొందేలా ప్రణాళికలు వేయాలని సీఎం సూచించారు. డిజిటల్ కార్డులో కుటుంబ సభ్యులందరి హెల్త్ ప్రొఫైల్ పొందుపరిచి, దాని ద్వారానే ఆరోగ్య సేవలు అందించాలన్నారు. అర్హులందరికీ కుటుంబ డిజిటల్ కార్డులు అందేలా చర్యలు తీసుకోవాలని, దీని కోసం జిల్లాల వారీగా ప్రత్యేక వ్యవస్థ ఉండాలని సీఎం సూచించారు. రాజస్థాన్, హరియాణా, కర్ణాటక వంటి రాష్ట్రాల్లో అమల్లో ఉన్న విధానాలను అధ్యయనం చేయాలని రేవంత్‌రెడ్డి ఆదేశించారు.

## ఆస్కార్‌కు లాపతా లేడీస్

**(1వపేజీ తరువాయి)**ఆమిర్ ఖాన్ ప్రొడక్షన్స్, జియో స్టూడియోస్‌కు హృదయపూర్వక ధన్యవాదాలు. నా ఆశయాన్ని తమ ఆశగా చేసుకుని సినిమా కోసం శ్రమించిన నటీనటులు, టీమ్‌కు ధన్యవాదాలు. మా చిత్రాన్ని ఆదరించిన ప్రేక్షకులకు కృతజ్ఞతలు. వారి ప్రేమాభిమానాలే నా ప్రపంచం. మరెన్నో అద్భుతమైన చిత్రాలు తెరకెక్కించడానికి ఈ ప్రేమ నాకు ఎంతో ఉపయోగపడుతుంది" అని కిరణ్ రావు పేర్కొన్నారు. ఈ మేరకు ఆమె స్టేట్‌మెంట్ రిలీజ్ చేశారు.

2001 కాలపు చిత్రకథ ఇది. గ్రామీణ ప్రాంతానికి చెందిన ఇద్దరు నవ వధువులు రైలు ప్రయాణంలో అనుకోకుండా తారుమారైన సంఘటన ఇతివృత్తంగా 'లాపతా లేడీస్'ని తెరకెక్కించారు. ప్రముఖ నటుడు ఆమిర్ ఖాన్ నిర్మించారు. సుప్రీంకోర్టు 75 ఏళ్ల వేడుకలోనూ దీనిని ప్రదర్శించారు. మన దేశం తరఫున ఆస్కార్ అధికారిక ఎంపిక కోసం తమిళం నుంచి 6, మలయాళం 4, హిందీ నుంచి 12 చిత్రాలు పోటీ పడ్డాయి. 13 మంది సభ్యులతో కూడిన బృందం వీటిని వీక్షించి 'లాపతా లేడీస్'ను 2025 ఆస్కార్‌కు మనదేశం నుంచి అధికారికంగా ఎంపిక చేసింది.

## జానీ మాస్టర్ కస్టడీ పిటిషన్ విచారణ వాయిదా

**హైదరాబాద్-నవభూమిబ్యూరో:** లైంగిక వేధింపుల కేసులో జానీ మాస్టర్ కస్టడీ పిటిషన్‌పై విచారణ మంగళవారానికి వాయిదా పడింది. జానీ మాస్టర్‌ను 5 రోజుల కస్టడీకి నార్సింగి పోలీసులు కోరారు.పోక్సో కేసుకు సంబంధించి రంగారెడ్డి జిల్లా కోర్టులో కస్టడీ పిటిషన్ దాఖలైంది. దీనిపై న్యాయస్థానం విచారణను వాయిదా వేసింది. మరోవైపు, బెయిల్ మంజూరు చేయాలని జానీ మాస్టర్ పిటిషన్ దాఖలు చేశారు. బెయిల్ పిటిషన్‌పై వాదనలు బుధవారానికి కోర్టు వాయిదా వేసింది.తనపై అత్యాచారానికి పాల్పడ్డారంటూ ఓ అసిస్టెంట్ మహిళా కొరియోగ్రాఫర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు జానీ మాస్టర్‌ను అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. ఉప్పరపల్లి కోర్టులో హాజరు పరచగా.. న్యాయస్థానం 14 రోజుల రిమాండ్ విధించింది.

## కేంద్ర ప్రభుత్వ జోక్యం

**(1వపేజీ తరువాయి)**నమూనాలను కేంద్ర ప్రభుత్వం సేకరించింది. ఈ మేరకు ఆ నెయ్యి నాణ్యతపై పరీక్షలు నిర్వహించింది. వాటిలో తిరుమలకు నెయ్యి పరఫరా చేసిన మూడు కంపెనీలు సరైన ప్రమాణాలు పాటించినట్లు కేంద్ర ప్రభుత్వ ఆరోగ్య శాఖ గుర్తించింది.

అయితే తమిళనాడుకు చెందిన ఏఆర్ కంపెనీ మాత్రం నెయ్యి నాణ్యతా పరీక్షల్లో ఫెయిల్ అయ్యిందని కేంద్ర ఆరోగ్య శాఖ తెలిపింది. ఈ మేరకు సరైన ప్రమాణాలు పాటించకుండా కల్తీ నెయ్యి తిరుమల శ్రీవారి లడ్డూలు తయారు చెయ్యడానికి సరఫరా చేస్తున్న ఆ కంపెనీకి ఫుడ్ స్టాండర్డ్స్ సేఫ్టీ అథారిటీ ఆఫ్ ఇండియా షోకాజ్ నోటీసులు జారీ చేసింది. ఈ విషయంపై ఏఆర్ కంపెనీ యాజమాన్యం ఎలా స్పందిస్తుంది, ఏం చెబుతుంది అంటూ కోట్లాది మంది శ్రీవారి భక్తులు వెయ్యి కళ్లతో ఎదురు చూస్తున్నారు.

కమీషన్ల కోసం కక్కుర్తిపడిన వైసీపీ నాయకులు తిరుమలకు నెయ్యి సరఫరా చెయ్యడానికి కాంట్రాక్టులు ఇచ్చారని కూటమి ప్రభుత్వంలోని పలువురు నాయకులు ఆరోపిస్తున్నారు. అప్పటి టీటీడీ బోర్డుకు చెందిన కొందరు నెయ్యి కాంట్రాక్టులతో కుమ్మక్కు అయ్యారని టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులతో పాటు ప్రజలు కూడా ఆరోపిస్తున్నారు. ఇలాంటి సమయంలో కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ జోక్యం చేసుకుని నెయ్యి నమూనాలు సేకరించి వాటిని పరీక్షించి ఏఆర్ కంపెనీకి షోకాజ్ నోటీసులు ఇవ్వడం ఇప్పుడు హాట్ టాపిక్ అయ్యింది.

## హైదరాబాద్‌లో భారీ వర్షాల సమయంలో వేగంగా స్పందించేందుకు ప్రత్యేక చర్యలు..

**హైదరాబాద్-నవభూమి:** హైదరాబాద్ నగరంలో భారీ వర్షాల సమయంలో వేగంగా స్పందించేందుకు అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. దీనిపై అన్ని శాఖల అధికారులతో నగర సీపీ సీవీ ఆనంద్ సమీక్షించారు.

ఈ సమావేశంలో జీహెచ్ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి, మూడు కమిషనరేట్ల సీపీలు, మున్సిపల్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి దానకిషోర్, హెచ్ఎండీఏ, హైడ్రా అధికారులు పాల్గొన్నారు. భారీ వర్షాల సమయంలో పలు ప్రధాన కూడళ్లలో వరదనీరు, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, వాతావరణ శాఖ హెచ్చరికలను అనుసరించి ట్రాఫిక్ మళ్లింపులు చేయడం, నీరు నిలిచే ప్రాంతాల్లో వెంటనే చర్యలు చేపట్టడం వంటి అంశాలపై చర్చించారు.

ప్రజలకు వాతావరణ శాఖ హెచ్చరికలు, ట్రాఫిక్ జామ్ అప్‌డేట్ వివరాలను అందించాలని సీపీ అధికారులకు సూచించారు. ట్రాఫిక్ మేనేజ్‌మెంట్‌పై దీర్ఘకాలిక ఫలితాలిచ్చే చర్యలు చేపట్టాలన్నారు. ట్రై-పోలీస్ కమిషనరేట్లు, జీహెచ్ఎంసీ ఇతర విభాగాల ట్రాఫిక్ కమిషనర్లతో కూడిన ఓ ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేయాలని అధికారులు నిర్ణయించారు.

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
3
హైదరాబాద్
మంగళవారం
24, సెప్టెంబర్, 2024




## పొదల వద్ద మలవిసర్జన చేస్తున్న వ్యక్తిపై పులి దాడి.. తర్వాత ఏం జరిగిందంటే?

**న్యూఢిల్లీ-నవభూమి:** బహిరంగ ప్రదేశంలో పొదల వద్ద మలవిసర్జన చేస్తున్న వ్యక్తిపై పులి దాడి చేసింది. ఇది చూసి గ్రామస్తులు భయాందోళన చెందారు. అక్కడి నుంచి పరుగులు తీశారు. ఆ తర్వాత పులిని తరిమేందుకు వారు ప్రయత్నించారు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. ఉత్తరప్రదేశ్‌లోని పిలిభిత్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. పిలిభిత్ టైగర్ రిజర్వ్ పరిధిలోని నగరియా కాట్ ప్రాంతంలో సోమవారం ఒక వ్యక్తి బహిరంగ ప్రాంతంలో మలవిసర్జన చేస్తుండగా పులి దాడి చేసింది. అతడ్ని తీవ్రంగా గాయపర్చింది.కాగా, ఆ వ్యక్తిపై పులి దాడి చేయడం చూసి అక్కడున్న గ్రామస్తులు భయాందోళన చెందారు. తొలుత వారంతా అక్కడి నుంచి దూరంగా



పరుగులు తీశారు. ఈ గందరగోళంలో కొంత మంది రోడ్డుపై పడి గాయపడ్డారు. అనంతరం ధైర్యం చేసిన గ్రామస్తులు ఆ పులిని తరిమారు.మరోవైపు పులి దాడి గురించి తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. పులి దాడిలో తీవ్రంగా గాయపడిన వ్యక్తిని హాస్పిటల్‌కు తరలించి చికిత్స అందిస్తున్నారు. అటవీ శాఖ అధికారులతో కలిసి పులిని పట్టుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. కాగా, ఈ సంఘటనకు సంబధించిన వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.

## మణిపూర్‌లో డెంగ్యూ విజృంభణ.. ఇప్పటి వరకూ 448 కేసులు నమోదు



**న్యూఢిల్లీ- నవభూమి:** ఈశాన్య రాష్ట్రం మణిపూర్ లో డెంగ్యూ విజృంభిస్తోంది. గత నెల రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా డెంగ్యూ కేసులు అంతకంతకూ పెరుగుతున్నాయి. ఈ వైరస్ కారణంగా వెస్ట్ ఇంఫాల్ జిల్లాలో ఓ మరణం కూడా సంభవించింది. సెప్టెంబర్ నాటికి రాష్ట్ర వ్యాప్తంగా ఏకంగా 448 డెంగ్యూ కేసులు నమోదయ్యాయి. అందులో ఇంఫాల్ వెస్ట్ లో అత్యధికంగా 259 కేసులు వెలుగు చూశాయి. ఇక ఇంఫాల్ ఈస్ట్ లో 117 కేసులు నమోదైనట్లు అధికారులు వెల్లడించారు. ఈ విషయాన్ని ఆ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సపమ్ రంజన్ సింగ్ కూడా ధ్రువీకరించారు. ఈ మేరకు విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఆగస్టులో 148 కేసులు నమోదైనట్లు చెప్పారు. సెప్టెంబర్ 13 నాటికి ఆ సంఖ్య 230కి పెరిగిందన్నారు. డెంగ్యూ వ్యాప్తిని అరికట్టేందుకు అధికారులు కృషి చేస్తున్నారని తెలిపారు. డెంగ్యూ నివారణకు ఆరోగ్య శాఖ సిద్ధంగా ఉందన్నారు. ఓ వ్యక్తికి డెంగ్యూ పాజిటివ్ తేలితే అతను ఉన్న 100 మీటర్ల పరిధిలో ఫాగింగ్ చేస్తున్నట్లు చెప్పారు. అయితే, సమాజ భాగస్వామ్యం లేకుండా ఇన్‌ఫెక్షన్‌ను నియంత్రించడం కష్టమన్నారు. డెంగ్యూ దరిచేరకుండా ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పూల కుండీలతోపాటు తమ ఇళ్లలో, చుట్టుపక్కల నీరు నిలవకుండా చూసుకోవాలని విజ్ఞప్తి చేశారు. డెంగ్యూపై పోరాటంలో దోమల ఉత్పత్తి కేంద్రాలను నిర్మూలించడమే కీలకమని చెప్పారు. ఆ రాష్ట్ర ఆరోగ్య శాఖ డేటా ప్రకారం.. గతేడాది మణిపూర్ వ్యాప్తంగా 2,548 డెంగ్యూ కేసులు వెలుగు చూశాయి. ఇందులో ఇంఫాల్ వెస్ట్‌లో 1,639 కాగా, ఇంఫాల్ ఈస్ట్‌లో 521 కేసులు నమోదయ్యాయి. అయితే అప్పుడు ఒక్క మరణం కూడా సంభవించలేదు.

## పిడుగుపాటుకు చిన్నారులు సహా ఎనిమిది మంది మృతి..!



**ఛత్తీస్‌గఢ్- నవభూమి:** ఛత్తీస్‌గఢ్‌లో విషాదం చోటు చేసుకుంది. పిడుగుపాటుకు ఎనిమిది మంది ప్రాణాలు కోల్పోయారు. మృతుల్లో నలుగురు చిన్నారులు కూడా ఉండటం కలచివేస్తోంది. రాజ్‌నంద్‌గావ్ జిల్లాలోని జోరటరాయ్ గ్రామంలో సోమవారం మధ్యాహ్నం 1:30 గంటల సమయంలో ఈ ఘటన చోటు చేసుకున్నట్లు ఎస్పీ మోహిత్ గార్గ్ తెలిపారు. పిడుగుపాటుకు నలుగురు పాఠశాల విద్యార్థులు సహా ఎనిమిది మంది ప్రాణాలు కోల్పోయినట్లు చెప్పారు. ఒకరికి గాయాలైనట్లు పేర్కొన్నారు. సమాచారం అందుకున్న అధికారులు వెంటనే ఘటనాస్థలికి చేరుకుని పరిస్థితిని పరిశీలించామన్నారు. ఈ ఘటనతో గ్రామస్థులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. ఈ ఘటనపై ఛత్తీస్‌గఢ్ మాజీ ముఖ్యమంత్రి భూపేష్ బఘేల్ స్పందించారు. తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. రాజ్‌నంద్‌గావ్‌లోని జోరటరాయ్ గ్రామంలో పిడుగుపాటుకు నలుగురు పాఠశాల విద్యార్థులు సహా ఎనిమిది మంది మరణించడం చాలా బాధాకరం అని ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టారు. ఈ మేరకు సంతాపం వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాలను ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలని.. సరైన నష్టపరిహారం అందించాలని కోరారు.

## పార్టీ పరంగా అజిత్ పవార్ వేరు.. కుటుంబంగా కలిసే ఉన్నాం: శరద్ పవార్



**న్యూఢిల్లీ- నవభూమి::** మహారాష్ట్ర డిప్యూటీ సీఎం అజిత్ పవార్ తాను కుటుంబంగా కలిసే ఉన్నామని ఎన్సీపీ (ఎస్పీ) చీఫ్ శరద్ పవార్ తెలిపారు. అయితే ఆయన వేరే రాజకీయ పార్టీకి సారథ్యం వహిస్తున్నారని అన్నారు. కొంకణ్ తీర ప్రాంతంలోని చిప్లున్‌లో జరిగిన మీడియా సమావేశంలో శరద్ పవార్ మాట్లాడారు. ఎన్సీపీని చీల్చి షిండే ప్రభుత్వంలో చేరిన అజిత్ పవార్, శరద్ పవార్ తిరిగి కలవాలని వస్తున్న డిమాండ్లపై మీడియా ప్రశ్నించింది. దీనికి సమాధానంగా కనీసం ఇంట్లో అయినా మేం కలిసే ఉన్నామని శరద్ పవార్ తెలిపారు. కాగా, లోక్‌సభ ఎన్నికల్లో సోదరి సుప్రియా సూలేపై భార్య సునేత్ర పవార్‌ను పోటీకి దించడం పొరపాటు నిర్ణయమన్న అజిత్ పవార్ వ్యాఖ్యలపై మీడియా అడిగిన ప్రశ్నకు శరద్ పవార్ బదులిచ్చారు. 'ఆయన వేరే పార్టీలో ఉన్నారు. వేరే పార్టీ తీసుకున్న నిర్ణయాలపై మనం ఎందుకు వ్యాఖ్యానించాలి?' అని అన్నారు. ప్రతిపక్ష మహా వికాస్ అఘాడి (ఎంవీఏ) కూటమి సీఎం అభ్యర్థిని నిర్ణయించిందా? అన్న ప్రశ్నకు ప్రస్తుతం ఇది అత్యవసర సమస్యగా తాను భావించడం లేదని శరద్ పవార్ తెలిపారు. ఎమర్జెన్సీ తర్వాత ఎన్నికలు జరిగినప్పుడు, ప్రధాని అభ్యర్థిగా మొరార్జీ దేశాయ్ పేరును ముందుగా వెల్లడించలేదని ఆయన గుర్తు చేశారు. మరోవైపు సమాజ్‌వాదీ పార్టీ, రైతులు, కార్మికుల పార్టీ వంటి ఇతర పార్టీల సహాయంతో మహారాష్ట్రలో ప్రత్యామ్నాయ ప్రగతిశీల ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడమే ఎంవీఏ కూటమి ప్రయత్నమని శరద్ పవార్ తెలిపారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఎంవీఏ కూటమికి అవకాశం ఇవ్వాలన్నది మహారాష్ట్ర ప్రజల మనసులో ఉన్నట్లుగా తమ పరిశీలనలో తేలిందన్నారు.

## డెహ్రాడూన్ టూ బెజవాడ... నటి జెత్వానీ కేసులో కీలక పరిణామం!



**ఏపీ-నవభూమి:** ఏపీ రాజకీయాల్లో ముంబై నటి జెత్వానీ కేసు తీవ్ర సంచలనం సృష్టించిన సంగతి తెలిసిందే. గత ప్రభుత్వ హయాంలో తనను, తన కుటుంబాన్ని వైసీపీ నేత కుక్కల విద్యాసాగర్ వేధించాడని.. ఈ విషయంలో ముగ్గురు ఐపీఎస్ లు తనను చిత్రహింసలకు గురిచేశారంటూ ఆమె చేసిన ఆరోపణలు తీవ్ర సంచలనంగా మారాయి. ఈ సమయంలో ఆ కేసులో అరెస్టులు మొదలయ్యాయి. అవును... ఏపీ రాజకీయాల్లో తీవ్ర సంచలనం సృష్టించిన ముంబై నటి కాదాంబరి జెత్వానీ కేసులో అరెస్టులు మొదలయ్యాయి. ఇందులో భాగంగా ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న వైసీపీ నేత కుక్కల విద్యాసాగర్‌ను పోలీసులు అరెస్ట్ చేసి, విజయవాడకు తీసుకొచ్చారు. డెహ్రాడూన్ నుంచి ట్రైన్‌లో విద్యాసాగర్ ను తీసుకుని అర్ధరాత్రి నగరానికి చేరుకున్నారు. అనంతరం విద్యాసాగర్‌ను ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ వద్దకు తీసుకెళ్లిన పోలీసులు.. ఆ తర్వాత విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, అక్కడ వైద్య పరీక్షలు పూర్తి చేశారు. అనంతరం న్యాయమూర్తి ఎదుట హాజరుపరిచారు. ఈ సమయంలో నిందితుడికి న్యాయమూర్తి వచ్చే నెల 4 వరకూ రిమాండ్ విధించారు. దీంతో... అతడిని విజయవాడ సబ్ జైలుకు తరలించారు. కాగా... ముంబైలోని ఓ పారిశ్రామికవేత్తపై కాదంబరీ జెత్వానీ పెట్టిన కేసును వెనక్కి తీసుకునేలా వేదింపులు జరిగాయని.. ఆ వేధింపుల్లో భాగంగా కుక్కల విద్యాసాగర్‌ను వైసీపీ ప్రభుత్వం పావుగా వాడుకుందని ఆరోపణలు వినిపిస్తున్న సంగతి తెలిసిందే. ఈ సమయంలో ఇబ్రహీంపట్నం పీఎస్ లో జెత్వానీపై విద్యాసాగర్ కేసు పెట్టారు. ఆమెను, ఆమె కుటుంబ సభ్యులను అరెస్ట్ చేసి విజయవాడ జైలుకు పంపించారు. అనంతరం సదరు పారిశ్రామిక వేత్తపై పెట్టిన కేసును వెనక్కి తీసుకుని ఆమె ముంబైకి వెళ్లి పోయింది. దీంతో.. నాడు ఆ వ్యవహారం ముగిసింది. అయితే నాడు జెత్వానీపై విద్యాసాగర్ పెట్టిన కేసు తప్పుడు కేసని తేలడంతో ఈ వ్యవహారంలో ఆయనను ఏ1గా చేర్చారు. మరోపక్క ఈ వ్యవహారంలో ఐపీఎస్ అధికారుల పాత్ర కీలకంగా ఉందనే విషయం నిర్ధారణ అయ్యిందని.. ఫలితంగా వారిని కూడా కలిపి ఛార్జిషీటు తయారు చేయనున్నారని అంటున్నారు. దీంతో... ఇటీవల సస్పెండ్ అయిన ముగ్గురు ఐపీఎస్ అధికారులను కూడా పోలీసులు అరెస్ట్ చేసే అవకాశం ఉందని అంటున్నారు.

## జానీ మాస్టర్ వ్యవహారం.. పుష్ప ప్రొడ్యూసర్ క్లారిటీ!



**హైదరాబాద్- నవభూమి:** కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్ వ్యవహారం గురించి అందరికీ తెలిసిందే. తనపై పలుమార్లు అత్యాచారం చేశాడంటూ అతడి దగ్గర వర్క్ చేసిన అసిస్టెంట్ లేడీ కొరియోగ్రాఫర్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు.. పరారీలో ఉన్న అతడిని అరెస్టు చేశారు. గోవాలో ఉన్న జానీ మాస్టర్ ను హైదరాబాద్ కు తీసుకొచ్చారు. అనంతరం కోర్టు ఆదేశాల మేరకు జ్యుడీషియల్ కస్టడీకి తరలించారు. తదుపరి దర్యాప్తు చేస్తున్నారు. అయితే తెలుగు రాష్ట్రాల్లో జానీ మాస్టర్ వ్యవహారం పెద్ద చర్చనీయాంశమైంది. సోషల్ మీడియాలో తెగ డిస్కస్ చేసుకుంటున్నారు. అదే సమయంలో పలు వార్తలు వైరల్ అవుతున్నాయి. ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ పుష్ప -2 మూవీ సెట్స్ లో బాధితురాలికి, జానీ మాస్టర్‌కు గొడవ అయిందని రూమర్స్ చక్కర్లు కొడుతున్నాయి. మూవీ నిర్మాత వచ్చి సాల్వ్ చేశారని పుకార్లు వచ్చాయి. అల్లు అర్జున్, సుకుమార్ పేర్లు కూడా వినిపించాయి. క్యూట్ అవికా స్టన్నింగ్ లుక్స్ ఇప్పుడు ఈ విషయంపై పుష్ప -2 మూవీ ప్రొడ్యూసర్ రవిశంకర్ రెస్పాండ్ అయ్యారు. రీసెంట్‌గా వచ్చి బ్లాక్ బస్టర్ హిట్ అయిన మత్తు వదలరా -2 సినిమా ప్రెస్ మీట్ లో స్పందించారు. ప్రజంట్ హాట్ టాపిక్ గా మారిన జానీ మాస్టర్ వ్యవహారంలో పుష్ప సెట్స్, బన్నీ, సుకుమార్ పేర్లు వినిపిస్తున్నాయి.. దానిపై క్లారిటీ ఇవ్వండని మీడియా ప్రతినిధి అడిగిన ప్రశ్నకు రవిశంకర్ సమాధానమిచ్చారు. ఇప్పటి వరకు జరిగిన విషయాలన్నీ అబ్జర్వ్ చేస్తే.. అది వాళ్ళ వాళ్ళ పర్సనల్ విషయంగా అర్థమవుతుందని రవిశంకర్ తెలిపారు. పుష్ప -2 మూవీకి గాను అడిషనల్ కొరియోగ్రాఫర్ గా ఆమె(బాధితురాలు)ను సెలెక్ట్ చేశామని చెప్పారు. ఆమె అన్ని పాటలకు వర్క్ చేసేందుకు ఎంపిక చేశామని తెలిపారు. ఇప్పుడు రెండు పాటల షూటింగ్ పార్ట్ పెండింగ్ ఉందని, వచ్చే నెల 15వ తేదీ కల్లా కంప్లీట్ అవుతుందని వెల్లడించారు. ఇప్పటికే తాము రిలీజ్ చేసిన లిరికల్ సాంగ్స్‌లో ఆమె పేరు ఉందని తెలిపారు. అదే సమయంలో సినిమాలో జానీ మాస్టర్ స్పెషల్ సాంగ్ చేయాల్సి ఉందని తెలిపారు రవిశంకర్. మరికొద్ది రోజుల్లో ఆ సాంగ్ షూటింగ్ మొదలవ్వాల్సి ఉందని, ఇంతలోనే ఇలా జరిగిందని చెప్పారు. అయితే కొన్ని యూట్యూబ్ ఛానెల్స్.. తప్పుడు విషయాలు పబ్లిసిటీ చేస్తున్నాయని మండిపడ్డారు. సెన్సేషన్ కోసం అలా చేస్తున్నాయని అన్నారు. మెయిన్ మీడియా స్ట్రీమ్‌లో అలాంటి వార్తలు రావడం లేదని చెప్పారు. పుష్ప -2 యూనిట్ కు జానీ మాస్టర్ వ్యవహారంతో ఎలాంటి సంబంధం లేదని అన్నారు. అది వారి వ్యక్తిగత గొడవ అని, దానిపై తాను కామెంట్స్ చేయదలుచుకోలేదని వ్యాఖ్యానించారు. ప్రస్తుతం రవిశంకర్ వ్యాఖ్యలు వైరల్ గా మారాయి.

## ఢిల్లీ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టినా అతిశీ ఆ కుర్చీలో మాత్రం కూర్చోలేదు.. ఎందుకంటే?



**న్యూఢిల్లీ- నవభూమి:** ఢిల్లీ నూతన ముఖ్యమంత్రిగా అతిశీ బాధ్యతలు స్వీకరించారు. సోమవారం ఉదయం ఢిల్లీ సచివాలంలో సీఎంగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా గతంలో సీఎంగా అరవింద్ కేజ్రీవాల్ కూర్చున్న కుర్చీలో కాకుండా.. వేరే కుర్చీలో కూర్చుని బాధత్యలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో పలువురు ఆప్ నేతలు పాల్గొన్నారు. వచ్చే ఏడాది ఫిబ్రవరిలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో అతిశీ 5 నెలలు మాత్రమే ఢిల్లీ సీఎంగా ఉండనున్నారు. ఢిల్లీ కొత్త ముఖ్యమంత్రిగా అతిశీ శనివారం ప్రమాణ స్వీకారం చేసిన విషయం తెలిసిందే. రాజ్ నివాస్‌లో జరిగిన కార్యక్రమంలో లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా ఆమెతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఆమెతోపాటు ఆప్ నేతలు గోపాల్‌రాయ్, కైలాశ్ గెహ్లాట్, సౌరభ్ భరద్వాజ్, ఇమ్రాన్ హుస్సేన్, ముఖేష్, అహ్లావత్ క్యాబినెట్ మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. అతిశీ ఢిల్లీకి ఎనిమిదో ముఖ్యమంత్రి కాగా, అత్యంత పిన్న వయస్కురాలైన సీఎంగా ఆమె రికార్డులకెక్కారు. అలాగే, ఢిల్లీ పీఠాన్ని అధిష్టించిన మూడో మహిళగానూ మరో ఘనత సాధించారు.

## రన్నింగ్ ట్రైన్‌లో పాము ప్రత్యక్షం.. భయంతో వణికిపోయిన ప్రయాణికులు..



**న్యూఢిల్లీ- నవభూమి:** ముంబై గరీభ్ రథ్ ఎక్స్‌ప్రెస్ రైలు లో పాము ప్రత్యక్షమైంది. బుసలు కొడుతూ ప్రయాణి కులను భయబ్రాంతులకు గురిచేసింది. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం వైరల్‌గా మారింది. మధ్యప్రదేశ్‌లోని జబల్‌పూర్ నుంచి గరీభ్ రథ్ ఎక్స్‌ప్రెస్ ముంబైకి బయల్దేరింది. మార్గం మధ్యలో కాసర రైల్వే స్టేషన్ సమీపిస్తున్న తరుణంలో ఏసీ కోచ్ జీ3లో ఒక్కసారిగా పాము ప్రత్యక్షమైంది. అప్పర్ బెర్త్ (23) పైన ఐరన్ రాడ్‌ను చుట్టేసుకుని బుసలు కొడుతూ కనిపించింది. పామును చూసిన ప్రయాణికులు ఒక్కసారిగా భయంతో వణికిపోయారు. గట్టిగా కేకలు వేస్తూ వేరే కోచ్‌లోకి పరుగులు తీశారు. సమాచారం అందుకున్న రైల్వే అధికారులు అక్కడికి చేరుకుని పామును పట్టుకొని బయటకు వదిలేశారు. ఈ ఘటనలో ప్రయాణికులకు ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. ఈ ఘటనకు సంబంధించిన దృశ్యాలను కొందరు ప్రయాణికులు తమ ఫోన్లలో బంధించి సోషల్ మీడియాలో పోస్టు చేయగా.. అవికాస్తా ప్రస్తుతం వైరల్‌గా మారాయి.

### మేం నాలుగోసారి అధికారంలోకి వస్తామన్న హామీ ఇవ్వలేను కానీ.., :

## తోటి మంత్రిపై నితిన్ గడ్కరీ వ్యాఖ్యలు



**న్యూఢిల్లీ- నవభూమి:** తోటి కేబినెట్ మంత్రి, రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా(ఏ) చీఫ్ రామ్‌దాస్ అథవాలే ని ఉద్దేశించి కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ కీలక వ్యాఖ్యలు చేశారు. తమ ప్రభుత్వం (ఎన్డీయే) నాలుగోసారి అధికారంలోకి వస్తుందో రాదో తెలియదు కానీ.. ఆయన మాత్రం మరోసారి మంత్రి అవుతారంటూ వ్యాఖ్యానించారు. మహారాష్ట్ర నాగ్‌పూర్ లో జరిగిన ఓ కార్యక్రమంలో గడ్కరీ ఈ వ్యాఖ్యలు చేశారు. ఆ సమయంలో స్టేజ్‌పై అథవాలే కూడా ఉండటం గమనార్హం. 'మా ప్రభుత్వం నాలుగోసారి అధికారంలోకి వస్తుందని హామీ ఇవ్వలేను.. కానీ రాందాస్ అథవాలే మాత్రం మంత్రి అవుతారని ఖచ్చితంగా హామీ ఇవ్వగలను' అంటూ చమత్కరించారు. ఇది జోక్ మాత్రమే అంటూ చెప్పుకొచ్చారు. ఆ సమయంలో స్టేజ్‌పై ఉన్న అథవాలే సరదాగా నవ్వులు చిందించారు. ప్రస్తుతం గడ్కరీ వ్యాఖ్యలు వైరల్‌గా మారాయి. కాగా, రామ్‌దాస్ అథవాలే వరుసగా మూడుసార్లు కేంద్ర మంత్రిగా పనిచేసిన విషయం తెలిసిందే. బీజేపీ తిరిగి అధికారంలోకి వస్తే తన పరంపరను కొనసాగిస్తానని ఈ సందర్భంగా విశ్వాసం వ్యక్తం చేశారు.

## బ్రెయిన్ ఈటింగ్ అమీబా ఇన్‌ఫెక్షన్‌తో కేరళవాసి మృతి



**తిరువనంతపురం:నవభూమి:** కేరళలోని కాసరగడ్ జిల్లాకు చెందిన 38 ఏళ్ల మణికందన్ అనే వ్యక్తి బ్రెయిన్ ఈటింగ్ అమీబా వ్యాధితో మృతిచెందాడు. కన్నూరులోని ప్రైవేటు ఆస్పత్రిలో అతను అమీబిక్ మెనింజోఇన్‌సెఫలైటిస్‌కు చికిత్స తీసుకున్నాడు. ఆదివారం సాయంత్రం అతను కన్నుమూశాడు. బాధిత వ్యక్తి ముంబైలో పనిచేస్తున్నాడు. జ్వరం రావడంతో అతను ఇంటికి వచ్చాడు. కాసరగడ్‌లోని ప్రభుత్వ ఆస్పత్రిలో అతను చికిత్స పొందాడు. సెరిబ్రోస్పైనల్ ఫ్లూయిడ్ టెస్టు ఆధారంగా.. అతనికి అమీబిక్ మెనింజ్జోసెఫలైటిస్ ఉన్నట్లు గుర్తించారు. అమీబిక్ పీసీఆర్ టెస్టు ఆధారంగా దీనిపై మరోసారి పూర్తి కన్ఫర్మేషన్ ఇవ్వనున్నారు.

## అత్యాచారానికి గురైన కుమార్తెను.. కుమారులతో కలిసి చంపిన తల్లి



**న్యూఢిల్లీ-నవభూమి:** కుమార్తె అత్యాచారానికి గురి కావడం వల్ల కుటుంబానికి చెడ్డపేరు వస్తుందని తల్లి భావించింది. తన ఇద్దరు కుమారులతో కలిసి కుమార్తెను హత్య చేసింది. బెయిల్‌పై విడుదలైన అత్యాచార నిందితుడు ఆమెను కాల్చి చంపినట్లుగా నమ్మించేందుకు ప్రయత్నించింది. అయితే పోలీసుల దర్యాప్తులో అసలు విషయం బయటపడింది. ఉత్తరప్రదేశ్‌లోని సంభాల్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. ఈ ఏడాది ఫిబ్రవరిలో 20 ఏళ్ల రింకూ 17 ఏళ్ల యువతిపై అత్యాచారానికి పాల్పడ్డాడు. ఘజియాబాద్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు కావడంతో పోలీసులు అతడ్ని అరెస్ట్ చేశారు. కోర్టులో ప్రవేశపెట్టిన తర్వాత రిమాండ్ నిమిత్తం జైలుకు తరలించారు. సెప్టెంబర్ ఆరంభంలో అతడు బెయిల్‌పై జైలు నుంచి విడుదలయ్యాడు.

## ఘోర రోడ్డు ప్రమాదం.. లోయలో పడిన బస్సు.. నలుగురు మృతి



**న్యూఢిల్లీ- నవభూమి:** మహారాష్ట్రలో ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. అమరావతికి సమీపంలోని మేలేఘాట్ వద్ద ప్రయాణికులతో వెళ్తున్న బస్సు లోయలోకి పడిపోయింది. ఈ ఘటనలో నలుగురు ప్రాణాలు కోల్పోగా.. పదుల సంఖ్యలో ప్రయాణికులు గాయాలపాలయ్యారు. ప్రాథమిక సమాచారం ప్రకారం.. అమరావతి కి అత్యంత సమీపంలో ఉన్న మేలేఘాట్ వద్ద ఈ ఘటన చోటు చేసుకుంది. ప్రైవేట్ ట్రావెల్స్‌కు చెందిన బస్సు ప్రయాణికులతో అమరావతి నుంచి ధరణి వైపు వెళ్తోంది. ఉదయం 8:30 గంటల ప్రాంతంలో సేమడోహ్ సమీపంలోని భూత్‌ఖోరా ప్రాంతంలో ప్రమాదకరమైన వంపు వద్ద డ్రైవర్ నియంత్రణ కోల్పోయాడు. దీంతో బస్సు అదుపుతప్పి వంతెనపై నుంచి లోయలోకి పడిపోయింది. ప్రమాద సమయంలో బస్సులో 50 మంది ప్రయాణికులు ఉన్నట్లు సమాచారం. వారిలో నలుగురు ప్రాణాలు కోల్పోగా.. 30 మందికిపైగా గాయాలపాలయ్యారు. గాయపడిన వారిలో పలువురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిసింది. సమాచారం అందుకున్న పోలీసులు, రెస్క్యూ టీమ్ వెంటనే ఘటనాస్థలికి చేరుకున్నారు. క్షతగాత్రులను హుటాహుటిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ప్రస్తుతం అక్కడ సహాయక చర్యలు కొనసాగుతున్నాయి.

## పాము కాటుకు బలైన వ్యక్తి.. అతని చితిమీదే ఆ సర్పం సజీవ దహనం

**న్యూఢిల్లీ- నవభూమి:** ఛత్తీస్‌ఘడ్‌లో ఓ వ్యక్తి పాము కాటుకు బలయ్యాడు. అయితే ఆ పామును చంపిన గ్రామస్థులు.. దాన్ని అతని చితిమీద పేర్చి కాల్చారు. ఈ ఘటన కోర్బా జిల్లాలో జరిగింది. శనివారం 22 ఏళ్ల దిగేశ్వర్ రథియా అనే వ్యక్తిని ఓ విషపూరిత పాము కాటు వేసింది. బైగామర్ గ్రామంలో అతను ఇంట్లో రాత్రి పడుకునే సమయంలో పాము కాటుకు గురయ్యాడు. అయితే అతన్ని కోర్బా ఆస్పత్రికి తీసుకెళ్లారు. చికిత్స పొందుతూ ఆ వ్యక్తి.. ఆదివారం ఉదయం మరణించారు. ఈలోగా ఇంట్లో కాటేసిన పామును స్థానికులు పట్టుకున్నారు. ఆదివారం ఆ వ్యక్తికి అంత్యక్రియలు నిర్వహిస్తున్న సమయంలో.. పామును అతని చితిమీద పేర్చారు. ఆ మంటల్లో పామును కాలి బూడిదైంది. మరెవరినైనా కాటు వేస్తుందో అన్న భయంతో.. గ్రామస్థులు దాన్ని పట్టుకుని .. చితిమంటల్లో వేసేశారు. అంత్యక్రియల ఊరేగింపు సమయంలో పామును తాడుకు కట్టేసి లాక్కెళుతున్న ఓ వీడియో కూడా సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.
దిగేశ్వర్ ఇంటి నుంచి అతన్ని దహనం చేసిన ప్రదేశం వరకు పామును కూడా లాక్కెళ్లారు.

## లడ్డూ ప్రసాదం కల్తీ.. శ్రీవారి ఆలయంలో శాంతి హోమం



**తిరుమల-నవభూమి:**శ్రీవారి లడ్డూ ప్రసాదం కల్తీ ఘటన నేపథ్యంలో ఆలయంలోని యాగశాలలో టీటీడీ శాంతి హోమం నిర్వహిస్తున్నది. పాత్రశుద్ధి, యంత్రశుద్ధి, స్థల శుద్ధితో పాటు పంచగవ్య ప్రోక్షణతో ప్రాయశ్చిత్తం కార్యక్రమం కొనసాగుతున్నది. దోష నివారణ ఆలయ యాగశాలలో ఉదయం 6 గంటలకు ప్రారంభమైన హోమం 10 గంటలకు ముగియనుంది. హోమంతోపాటు అన్ని పోటుల్లో అర్చకులు సంప్రోక్షణ చేయనున్నారు. వాస్తు యాగం అనంతరం లడ్డూపోటు, విక్రయాశాలలో వాస్తు శుద్ధి చేయనున్నారు.

విమాన ప్రాకారం దగ్గర 3 హోమగుండాలతో మహా క్రతువు కొనసాగుతున్నది. 8 మంది అర్చకులు, ముగ్గురు ఆగమ సలహాదారులతో యాగం నిర్వహిస్తున్నారు. సమస్త దోష పరిహారం, సంశయాల నివృత్తి కోసం ప్రత్యేక సంకల్పంతో టీటీడీ ఈ యాగం ఏర్పాటు చేసింది. లడ్డూ పోటు, ద్రవ్యశాల, ఆలయ ప్రాంగణంతో పాటు గర్భాలయంలో సంప్రోక్షణ చేయాలని నిర్ణయించారు. హోమం తర్వాత అర్చకులు పంచగవ్య ప్రోక్షణ నిర్వహించనున్నారు ఈ కార్యక్రమంలో ఈవో శ్యామలరావు, అదనపు ఈవో వెంకయ్య చౌదరి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఈవో శ్యామలరావు మాట్లాడుతూ.. శ్రీవారి లడ్డూకు వాడే ఆవు నెయ్యిలో దోషం వల్ల అపచారం కలిగిందన్నారు.

## ఇంటర్మీడియట్ ఎత్తివేత

నూతన విద్యా విధానం తెరమీదకుతెచ్చిన 5ం3ం3ం4 పద్ధతిని పాఠశాల విద్యలో అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందా? నూతన విద్యా విధానం సిఫారసులతో విద్యారంగం గట్టెక్కే అవకాశం ఉన్నదా? విద్య ఉమ్మడి జాబితాలో ఉన్నందున రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా నూతన విద్యా విధానంపై చర్చించి, నిర్ణయం తీసుకోకుండా కేంద్రం ఒత్తిడితో ఇంటర్ తరగతులు రద్దు చేయనున్నదా? ఒకవేళ అదే నిజమైతే రాష్ట్ర విద్యా కమిషన్‌ను ఏర్పాటుచేసి విద్యా విధానంపై సూచన చేయాలని రాష్ట్రం ప్రభుత్వం ఎందుకు కోరినట్టు? రాష్ట్ర ప్రభుత్వ చర్యల వల్ల ఇలాంటి అనేక అనుమానాలు కలుగుతున్నాయి.రాష్ట్రంలో ఏటా సుమారు 5 లక్షల మంది విద్యార్థులు పదో తరగతి పాసవుతున్నారు. వీరిలో లక్ష మందికి పైగా ఇంటర్‌తోనే విద్యను ఆపేస్తున్నట్టు గణాంకాలు వెల్లడిస్తున్నాయి. రాష్ట్రంలో ప్రభుత్వ, ప్రైవేట్ రంగంలో కలిపి 3,287 జూనియర్ కాలేజీలున్నాయి. వీటిలో ప్రైవేట్ కాలేజీలు 1,482 కాగా, ప్రభుత్వ జూనియర్ కాలేజీలు, గురుకులాలు, కేజీబీవీలు కలిపి మొత్తం 1,805 కాలేజీలు ప్రభుత్వరంగంలో ఉన్నాయి. గ్రాస్ ఎన్‌రోల్‌మెంట్ రేషియో 9, 10వ తరగతుల్లో 94 శాతంగా ఉండగా, ఇంటర్‌కు వచ్చేసరికి 76 శాతంగా ఉన్నది.నూతన విద్యా విధానం ప్రకారం.. జూనియర్ కళాశాలలు, ఇంటర్మీడియట్ తరగతులు రద్దయిపోయి, అంగన్‌వాడీలో ప్రాథమిక తరగతులను కలిపేస్తే విద్యారంగం స్వరూపమే మారిపోతుంది. ఇప్పుడున్న అంగన్‌వాడీ, పూర్వ ప్రాథమిక విద్య, ప్రాథమిక విద్య కలిసిపోతాయి. 9 , 10వ తరగతులతో కలిపి ఇంటర్మీడియట్ అంటే 11 %-% 12 తరగతులను కూడా పాఠశాల స్థాయిలోనే నిర్వహించే పద్ధతి వస్తుంది. ప్రస్తుత పాఠశాల విద్యా విధానం కొఠారి కమిషన్ 1966లో చేసిన సిఫారసుల మేరకు నడుస్తున్నది. దీని ప్రకారం.. సెకండరీ విద్య, ఇంటర్మీడియట్, ఆ తర్వాత డిగ్రీ.. ఇలా ఒక క్రమ పద్ధతి ప్రకారం ఉన్నది. ఈ విధానంలో పాఠశాల విద్య పదవ తరగతికే పరిమితమైపోతుంది. జూనియర్ కళాశాలల పేరుతో ఇంటర్మీడియట్ విద్య 11 ,12వ తరగతుల వరకు ఉంటుంది.కొత్త విధానంలో పూర్వ ప్రాథమిక విద్య (ప్రీ ప్రైమరీ), ప్రాథమిక విద్య (3-8), సెకండరీ విద్య (9-12)పేరుతో మూడు విభాగాలుగా విద్యా విధానం ఉండబోతున్నది. ఇది అమల్లోకి వస్తే సుమారు ఐదున్నర దశాబ్దాలుగా ఉన్న జూనియర్ కళాశాల వ్యవస్థ, ఇంటర్మీడియట్ బోర్డు రద్దయి పాఠశాల విద్యలో విలీనమవుతాయి. ఎస్ఎస్‌సీ పరీక్షలు రద్దయి, 12వ తరగతిలో టర్మినల్ ఎగ్జామినేషన్ ఉంటుంది. ఎస్-ఎస్‌సీ బోర్డు కూడా రద్దవుతుంది.విద్యా విధానాన్ని సమగ్రంగా పరిశీలించి, చర్చించి, ఒక సమగ్ర విధానాన్ని సూచించాలని ఒక విద్యా కమిషన్‌ను రాష్ట్ర ప్రభుత్వం రెండు వారాల కిందట నియమించింది. ఆ కమిషన్ పని ప్రారంభించకుండానే, కమిషన్‌లో ఉండే ముగ్గురు సభ్యుల నియామకం జరగకుండానే కొత్త మార్పులను తీసుకొచ్చే ప్రయత్నాలు చేయడం ఏమిటనే ప్రశ్నలు ఎదురవుతున్నాయి.ఇదంతా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన విద్యా విధానం- 2020 సిఫారసుల మేరకే జరగబోతోంది. రాష్ట్ర ప్రభుత్వం నూతన విద్యా విధానం సిఫారసులను పూర్తిగా ఆమోదించిందా? ఆమోదించచే ముందు అవసరమైన చర్చలు జరిపిందా? అనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. విద్యా విధానాన్ని సమగ్రంగా పరిశీలించి, చర్చించి, ఒక సమగ్ర విధానాన్ని సూచించాలని విద్యా కమిషన్‌ను రాష్ట్ర ప్రభుత్వం రెండు వారాల కిందట నియమించింది.ఆ కమిషన్ పని ప్రారంభించకుండానే, కమిషన్‌లో ఉండే ముగ్గురు సభ్యుల నియామకం జరగకుండానే కొత్త మార్పులను తీసుకొచ్చే ప్రయత్నాలు చేయడం ఏమిటి? ఈ విధానంతో ఇంటర్మీడియట్ స్థాయిలో డ్రాపౌట్ సమస్య ఎంత మాత్రం సమసిపోదు. పైగా బోధన, విద్యా ప్రమాణాలు మరింత క్షీణించే ప్రమాదం ఉంది. ఉపాధ్యాయుల నియామకాల్లో కూడా నాణ్యత తగ్గడం, విద్యార్థుల మానసిక పరిస్థితిని బట్టి బోధన జరగాల్సిన ప్రక్రియకు ప్రాధాన్యం లేకుండా పోతుంది.నూతన విద్యా విధానంపై విద్యావేత్తలు, ప్రొఫెసర్లు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ, అధ్యాపక సంఘాలు తీవ్ర విమర్శలు చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో నూతన విద్యా విధానంపై పార్లమెంటులో చర్చించకుండా, ఆమోదించకుండానే దాన్ని అమలు చేయడానికి కేంద్ర ప్రభుత్వం హడావుడి చేస్తున్నది. ఇది రాష్ట్రాల హక్కులను హరిస్తూ, కేంద్రీకరణ దిశగా అడుగులు వేయడమే. విద్య ఉమ్మడి జాబితాలో ఉంది. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వాలతో చర్చించకుండా కేంద్ర ప్రభుత్వం అమలుకు పూనుకోవడం ఫెడరల్ స్వభావానికి విఘాతం కలిగించడమే. రాష్ట్ర ప్రభుత్వం పూర్తిస్థాయిలో చర్చించకుండానే విద్యారంగంలో కేంద్రం పెత్తనాన్ని ఎట్లా అంగీకరిస్తున్నది?విద్యారంగంలో రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్లను ఈ విధానం నిరాకరిస్తున్నది. దాని స్థానంలో ప్రతిభ అనే భావనను నూతన విద్యా విధానం ముందుకుతెస్తోంది. పాఠశాలలను మూసివేస్తూ, స్కూల్ కాంప్లెక్స్‌ల ఏర్పాటు, ఏకోపాధ్యాయ పాఠశాలలు, ఇంటి నుంచే విద్య, డిజిటల్ విద్య, ఓపెన్ స్కూల్ వంటి ప్రత్యామ్నాయ విధానాలను ప్రోత్సహిస్తున్నది. ఈ క్రమంలో పేదలు, వెనుకబడిన వర్గాలకు రాజ్యాంగం కల్పిస్తున్న సమానత్వ హక్కును ఉల్లంఘిస్తోంది. నూతన విద్యా విధానంలో అందరికీ ఉచిత నిర్బంధ విద్య ప్రస్తావన లేకపోవడం ప్రాథమిక విద్యాహక్కు ఉల్లంఘన అవుతుంది.పాఠ్యాంశాల తొలగింపు, కేంద్ర ప్రభుత్వ భావజాలానికి అనుగుణంగా సిలబస్ రూపకల్పన, మళ్లీ ప్రాచీన వృత్తులకు సంబంధించిన వృత్తి విద్యలు ప్రవేశపెట్టడం వంటి ఏకపక్ష విధానాలకు కేంద్రం ఊతమిస్తున్నది. పూర్వ ప్రాథమిక విద్యను ప్రాథమిక విద్యకు అనుసంధానం చేయాలనే సిఫారసు చేసినప్పటికీ ఉపాధ్యాయుల శిక్షణ, నియామకాల గురించిన ప్రస్తావన లేదు. దీనివల్ల పూర్వ ప్రాథమిక విద్యలోకి మార్కెట్ శక్తులు ప్రవేశించే అవకాశం ఉంది. రెగ్యులర్ పోస్టుల్లో ఉపాధ్యాయుల నియామకాలను నూతన విద్యా విధానం నిరాకరిస్తుంది.కాంట్రాక్టు టీచర్లను రెగ్యులర్ చేసే ప్రస్తావన నూతన విద్యా విధానంలో లేదు. పైగా ఉపాధ్యాయులకు సీనియారిటీ ప్రకారం పదోన్నతుల ద్వారా కాకుండా, ప్రతిభ పేరుతో పదోన్నతులకు అవకాశం కల్పిస్తుంది. అక్రిడియేషన్ పద్ధతి ద్వారా ప్రభుత్వ విశ్వవిద్యాలయాలను నిర్వీర్యం చేయడంతో పాటు ప్రైవేట్ రంగంలో విశ్వవిద్యాలయాల ఏర్పాటుతో విద్యా వ్యాపారీకరణను మరింత పెంచుతుంది.స్కాలర్‌షిప్ విధానానికి తిలోదకాలు ఇచ్చి, విద్యా రుణాల ద్వారా విద్యార్థులను, తల్లిదండ్రులను అప్పుల ఊబిలోకి నెడుతుంది. విద్యారంగంపై వినియోగించే బడ్జెట్‌ను వృథా ఖర్చుగా భావిస్తూ నిధుల కొరత సాకుతో విద్యారంగం ప్రైవేటీకరణను పెద్దఎత్తున ప్రోత్సహిస్తున్నది. విద్య, ఉపాధి అంశాలపై ఉన్నత వర్గాల ఆధిపత్యాన్ని నిలుపుకోవడానికి నూతన విద్యా విధానం దోహదం చేస్తున్నది.55 ఏండ్లుగా రాష్ట్రంలో ఇంటర్మీడియట్ విద్య కీలక పాత్ర పోషిస్తూ, ప్రమాణాలతో కూడిన విద్యను అందిస్తున్నది. విద్యార్థులను మెరికల్లా తీర్చిదిద్దుతున్నది. అంతేకాదు, వైద్య, ఇంజినీరింగ్ లాంటి వృత్తి విద్య కోర్సుల్లో రాణించేలా ప్రోత్సహిస్తున్నది. మన సిలబస్‌కు ఆకర్షితులై వివిధ రాష్ట్రాల విద్యార్థులు కూడా ఇక్కడికి వచ్చి చదువుకుంటున్నారు.

# ఆదరణ కరువైన ఔషధ ప్రదాత



మానవారోగ్యం సురక్షితంగా ఉండడంలో ఔషధాలపాత్ర ప్రధానమైనది. ఒకప్పుడంటే ఇన్నిమందులు ఉండేవికావు. కాని ఇప్పుడు మాత్రం మాత్ర లేనిదే పూట గడవని పరిస్థితి. మారుతున్న కాలంలో అవసరానికి అనుగుణంగా ఔషధాల తయారీ, వినియోగం విపరీతంగా పెరిగిపోయింది. ప్రతి ఒక్కరూ ఆరోగ్యం కోసం మందులమీదనే ఆధారపడుతున్నారు. ఏచిన్న సుస్తీ చేసినా ఏదో ఒక మందును వాడడం పరిపాటి అయిపోయింది. ఆరోగ్య పరిరక్షణలో ప్రధానపాత్ర పోషించే ఈ ఔషధ సృష్టికర్తలనే ఫార్మసిస్టులు అంటారు. వారి కఠోర శ్రమ ఫలితంగానే ప్రజారోగ్యం పదిలంగా ఉంటోంది. వారి ఈ అమూల్యమైన సేవలను ప్రజలకూ, ప్రభుత్వాలకూ గుర్తుచేయడానికి ఇంటర్నేషనల్ ఫార్మాస్యూటికల్ ఫెడరేషన్ ప్రతి సంవత్సరం కార్యక్రమాలు చేపడుతుంది. ఔషధ రంగంలో ఫార్మసిస్టుల పాత్రకు అద్దంపడుతూ ప్రతి యేడూఒక నినాదంతో సెప్టెంబర్ 25 న ప్రపంచ ఫార్మసిస్టుల దినోత్సవాన్ని నిర్వహిస్తోంది. ఈ సంవత్సరం **Pharmacists: Meeting global health needs** అన్న నినాదంతో ఫార్మసిస్ట్ డే నిర్వహిస్తున్నారు. నిజం చెప్పాలంటే ప్రపంచ ఆరోగ్య అవసరాలు తీర్చడంకోసం ఫార్మసిస్టులు ముందువరుసలోనే ఉన్నారు. ఆరోగ్యవంతమైన ప్రపంచం కోసం అహర్నిశలూ పాటు పడుతున్నది ఫార్మసిస్టులే. అందుకే ఆరోగ్య కేంద్రాల్లో అత్యవసర పరిస్థితుల్లో వైద్యాధికారులు అందుబాటులో లేనప్పుడు చికిత్స అందించే బాధ్యత వారి భుజాలపైనే ఉంటుంది. శంకర్రావు చవాన్ పార్లమెంటరీ సబ్ కమిటీ ఈవిషయాన్ని అధికారికంగా ధృవీకరించింది. కేంద్ర ఆరోగ్యశాఖ జాతీయ ఆరోగ్యవిధానం 2017 లో ఫార్మసిస్టు విశిష్టతను గుర్తించింది. ఫార్మసిస్టులకు సామాజిక ఆరోగ్యంపై శిక్షణ ఇచ్చి వారి సేవలను క్షేత్రస్థాయిలో వినియోగించుకోవాలని సూచించింది. జైసుఖ్ లాల్ హాతీ, జస్టిస్ లెంటిన్ , బజాజ్ కమిటీలు




వైద్యశాల ఫార్మసీ విభాగాల మెరుగుదలకు అనేక సూచనలు, సిఫారసులు చేశాయి. అజిత్ ప్రసాద్ జైన్ అధ్యక్షతన ఏర్పాటైన స్టడీగ్రూప్ ఆన్ హాస్పిటల్స్, చిన్నపాటి వైద్యశాలల్లో కూడా కనీసం ముగ్గురు ఫార్మసిస్టులు ఉండాలని 1966 లోనే సిఫారసు చేసింది. ఈ అవసరాన్ని స్వాతంత్ర్యం తొలినాళ్ళలోనే గుర్తించిన నాటి దేశాధినేతలు ప్రజారోగ్య పరిరక్షణే ధ్యేయంగా ఫార్మసీ చట్టానికి రూపకల్పన చేశారు. 1948 లో పార్లమెంటు దాన్ని ఆమోదించింది. అయితే అన్ని చట్టాలకు లాగానే ఇది కూడా పాక్షిక అమలుకే పరిమితమైపోయింది. ఆరోగ్యం పదికాలాల పాటు పదిలంగా ఉండాలంటే అందులో ఫార్మసిస్టుపాత్ర అత్యంత ప్రధానం. ప్రపంచవ్యాప్తంగా నానాటికీ పెరిగిపోతున్న కొత్తకొత్త వ్యాధులనూ, వైరస్‌లను దృష్టిలో ఉంచుకొని, దానికి తగినట్లుగా కొత్తమందులను తయారు చేయడం, నివారణా మార్గాలు కనుగొనడంలో ఫార్మసిస్టు పాత్రకీలకం. ప్రపంచ దేశాలకు ఏమాత్రం తీసిపోని విధంగా నూతన ఔషధాల ఆవిష్కరణలో మన దేశ ఫార్మసిస్టుల కృషి శ్లాఘనీయం. ఔషధాల తయారీ, వాటి నాణ్యతా ప్రమాణాలను పర్యవేక్షించడం, తగిన సాంకేతిక పరిజ్ఞానంతో ఔషధాలను నిల్వచేయడం, వ్యాధిగ్రస్తులకు మందుల వినియోగ విధానం పట్ల తగిన సూచనలు, సలహాలు అందజేయడం, వాటి దుష్ఫలితాల పట్ల అవగాహన కల్పించడం లాంటి అనేక విషయాల్లో ఫార్మాసిస్టుపాత్ర విస్మరించలేనిది. ఔషధాన్ని ఏమోతాదులో ఎలా వినియోగించుకోవాలో ఫార్మసిస్టులే అవగాహన కల్పించగలరు. రోగికి వైద్యునికి మధ్య ఒక సంధానకర్తగా వ్యవహరించి, ప్రజారోగ్య పరిరక్షణలో తన భూమికను బాధ్యతాయుతంగా నిర్వర్తిస్తాడు ఫార్మసిస్టు. వ్యాధిని గుర్తించి, దానికి తగిన మందును సూచించేవాడు వైద్యుడైతే, ఔషధ ఎంపిక, మోతాదు, వినియోగ విధానం సమస్తమూ అవగాహన కల్పించేది ఫార్మసిస్టు. చికిత్సద్వారా ఆశించిన ఫలితం రావాలంటే ఫార్మసిస్టు ప్రమేయం తప్పనిసరి. ఎందుకంటే, ఏవ్యాధికి ఏమందు ఏవిధంగా పనిచేస్తుందో తెలిసేది ఒక్క ఫార్మసిస్టుకే. అంతేకాదు కొన్ని సమయాల్లో వైద్యులు రాసిన మందులను సమీక్షించే అధికారం కూడా ఫార్మసిస్టుకు ఉంటుంది. మందుల వినియోగంలో ఫార్మసిస్టుల పాత్రను విస్మరించడంవల్ల, వాటి వినియోగం నియమ రహితంగా, విచ్చల విడిగా పెరిగిపోయింది. తద్వారా అనేక ఆరోగ్య సమస్యలు చుట్టుముట్టి ప్రాణాంతకమైన దుష్ప్రభావాలు సంభవిస్తున్నాయి. ఔషధ ప్రమాణం, వినియోగాల విషయంలో నిర్ణయాధికార విజ్ఞానం ఫార్మసిస్టులకే ఉంటుంది. అందుకని ప్రజారోగ్య పరిరక్షణలో ఫార్మసిస్టు పాత్రను ఎట్టి పరిస్థితిలోనూ విస్మరించడానికి వీల్లేదు. ఈకారణంగానే జర్మనీ, ఫ్రాన్స్ , బ్రిటన్ , ఇటలీ లాంటి యూరోపియన్ దేశాల్లో, సౌదీ అరేబియా లాంటి అరబ్ దేశాల్లో ఫార్మసిస్టులకు పెద్దపీట వేస్తారు. ఆయాదేశాల్లోని వైద్యులు పరీక్షల అనంతరం వ్యాధిని గుర్తించి, ఫలానా వ్యాధి, ఫలానా మందు అని నిర్ధారణ చేస్తారు. ఆవ్యాధికి ఏ ఔషధం సరిపోతుందో, అది ఏఏ సమయాల్లో, ఏ మోతాదులో, ఏవిధంగా వినియోగించాలో ఫార్మసిస్టే రోగికి సూచిస్తాడు. కొన్ని యూరప్ దేశాల్లో రోగివ్యాధిని గుర్తించి, ఔషధాన్ని సిఫారసు చేసే అధికారం కూడా ఫార్మసిస్టుకు ఉంటుంది. కాని మన దేశంలో పరిస్థితి దీనికి పూర్తి భిన్నం. ఫార్మసిస్టుకు, వైద్యునికి మధ్య అసలు సంబంధమే ఉండదు. అటువంటి వ్యవస్థే ఇక్కడ ఉనికిలో లేదు. మందుల పంపిణీలో ఏమాత్రం అజాగ్రత్త, నిర్లక్ష్యం జరిగినా ఆరోగ్యం ప్రభావితమవుతుంది. ఔషధాన్ని సరైన విధానంలో, సరైన మోతాదులో వినియోగిస్తేనే రోగి త్వరిత గతిన కోలుకునే అవకాశాలు ఉంటాయి. అందుకని ఫార్మసిస్టు పర్యవేక్షణ లోనే వ్యాధిగ్రస్తులకు మందుల పంపిణీ జరగాలి. నిజానికి ఫార్మసిస్టు లేకుండా మందూలేదు, చికిత్సాలేదు. ఇంతటి ప్రాముఖ్యం ఉన్న ఫార్మసిస్టులను ప్రభుత్వాలు పట్టించుకోవడంలేదు. వైద్యశాలల్లో రోగుల సంఖ్యకు అనుగుణంగా తగినంతమంది ఫార్మసిస్టుల నియామకం లేదు. పదోన్నతులు లేవు. ఇన్ పేషంట్ లకు వార్డ్ ఫార్మసిస్టు వ్యవస్థ లేదు. బస్తీ దవాఖానాల్లో అసలు ఫార్మసిస్టులే లేరు. జాతీయ ఆరోగ్య కార్యక్రమాలలో వారి జాడే ఉండదు. ఫలితంగా అన్నిరకాల అర్హతలు ఉన్న ఫార్మసిస్టులు కూడా చిరుద్యోగులుగా, నిరుద్యోగులుగా ఆత్మన్యూనతా భావంతో నలిగిపోతున్నారు. దీని వల్ల ఫార్మసిస్టులు వ్యక్తిగతంగా నష్ట పోవచ్చు కాని, ఈ లోపభూయిష్టమైన ఆరోగ్య వ్యవస్థ వల్ల నిజంగా నష్ట పోయేదిమాత్రం ప్రజలే. కనుక ఫార్మసిస్టులకు ప్రభుత్వ వైద్యశాలల్లో, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో, గ్రామీణ ఆరోగ్య ఉప కేంద్రాల్లో ఉద్యోగాలు ఇచ్చి ఉపాధి అవకాశాలు కల్పించాలి. నిరుద్యోగులైన ఫార్మసిస్టులకు ఫార్మసీలు ఏర్పాటు చేసుకోడానికి వడ్డీ రహిత రుణ సౌకర్యం కల్పించాలి. ప్రజారోగ్య పరిరక్షణలో తమవంతు పాత్రను బాధ్యతాయుతంగా పోషిస్తున్న ఫార్మసిస్టులను ఆదుకోవాలి. మరిన్ని నూతన ఆవిష్కరణలు చేసేవిధంగా వారిని ప్రోత్సహించాలి. అప్పుడే వారు సర్టిఫికెట్లు అద్దెలకిచ్చుకునే పరిస్థితులనుండి బయటపడి తమ కాళ్ళపై తాము నిలబడగలిగే అవకాశాలవైపు అడుగులు వేయగలుగుతారు. ప్రతియేటా ప్రపంచ ఫార్మసిస్టు దినోత్సవం జరుపుకుంటున్న సందర్భాల్లోనైనా ఫార్మసిస్టుల సంక్షేమాన్ని గురించి పాలకవర్గాలు ఆలోచన చేయాలి.

**(సెప్టెంబర్ 25 ప్రపంచ ఫార్మసిస్టుల దినోత్సవం)**

*- యండిఉస్మాన్‌ఖాన్*
*సీనియర్ జర్నలిస్టు*
*సీనియర్ కెమిస్టు*
*9912580645*

# తెలుగు సినీ రంగంలో గాన గంధర్వుడు



**సెప్టెంబర్ 25 ఎస్పీ బాలు వర్ధంతి**

చాలా మంది పాటలు పాడుతారు. అందులో కొందరి గాత్రంలోనే జీవం ఉట్టిపడి ఉంటుంది. అలాంటి వారిలో ఒకాయన తన విద్యార్థి దశలో తండ్రి కోరికతో అనంతపురంలో ఇంజనీరింగులో ప్రవేశంపొంది అక్కడ ఆరోగ్యం సహకరించక ఎ.ఎం.ఐ.ఇ కోర్సులో చేరి సుసర్ల దక్షిణామూర్తి, పెండ్యాల నాగేశ్వరరావు, ఘంటసాల వెంకటేశ్వరరావు గార్లు న్యాయనిర్ణేతలగా మద్రాస్ సోషల్ అండ్ కల్చరల్ క్లబ్ నిర్వహించిన లలిత సంగీత పోటీల్లో ప్రథమ బహుమతిని పొంది ఎస్. పి. కోదండపాణి గారి ప్రోత్సాహంతో సినిమాల్లో సాధారణ గాయకునిగా చేరి తెలుగు సినిమా రంగంలో గాన గంధర్వుడుగా పేరుపొందిన మహానుభావుడు మనందరినీ విడిపెట్టి 25 సెప్టెంబర్ 2020 నాడు భువి నుండి దివికేగారు. ఆయనే యస్.పి. బాల సుబ్రహ్మణ్యం. 1946 జూన్ 4 న నెల్లూరు జిల్లా కోనేటమ్మపేటలో శ్రీపతి పండితారాధ్యుల సాంబమూర్తి, శకుంతలమ్మ దంపతులకు జన్మించారు. ఈయన తండ్రి హరికథలో ప్రసిద్ధి చెందిన వ్యక్తి. తనకు చిన్నప్పటినుండే పాడటం అంటే చాలా ఇష్టం. సంగీతంపై ఆసక్తిని పెంచుకున్నారు. తన తండ్రి మాటలను వింటూనే స్వతహాగా హార్మోనియం, ఫ్లూట్ వంటి వాయిద్యాలను వాయించడం నేర్చుకున్నారు.

**గొప్ప గాయకుడు:**

బాలు గారు గొప్ప నేపథ్య గాయకుడు, సంగీత దర్శకుడు, నటుడు, టెలివిజన్ వ్యాఖ్యాత. తెలుగు, తమిళ, కన్నడ, హిందీ లాంటి భాషల్లో సుమారు 40



వేలకు పైగా పాటలు పాడారు. 40 ఏళ్ళ సినీ ప్రస్థానంలో 40 వేల పాటలు 11 భాషలలో పాడి 40 సినిమాలకి సంగీత దర్శకత్వం వహించి ప్రపంచం లోనే ఒక అరుదయిన రికార్డు సృష్టించారు. అతను చేసే పదాల మాధుర్యం, ఉచ్చారణ అతని పాటను పండిత పామరులకి చేరువ చేసింది. బాలసుబ్రహ్మణ్యం తన గురువు కోదండపాణి సంగీతాన్ని అందించిన శ్రీశ్రీశ్రీ మర్యాద రామన్న చిత్రంతో డిసెంబర్ 15, 1966లో గాయకుడిగా సినీ సంగీతంలో అరంగేట్రం చేశారు.

అప్పటి నుండి అతను తెలుగు, తమిళం, కన్నడ, హిందీ, మలయాళంతో సహా విభిన్న భారతీయ భాషలలో నలభై వేలకు పైగా పాటలు పాడి గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో స్థానాన్ని పొందారు. చాలా మంది నటులకు వారి హావభావాలకు, నటనా శైలికి అనుగుణంగా పాటలు పాడారు. శంకరాభరణం, సాగరసంగమం లాంటి తెలుగు చిత్రాలే కాకుండా ఏక్ దుజే కేలియే లాంటి హిందీ చిత్రాలకు అతను పాడిన పాటలు దేశమంతా ఉర్రూతలూగించాయి. అన్నమయ్య సినిమాలో పాటలు వింటే నిజంగా ఆ అన్నమయ్యే వచ్చి పాడినట్లుంటుంది.

ఒక్క రోజులో తమిళంలో 19 పాటలు, హిందీలో 16 పాటలు రికార్డ్ చేయడం చెప్పుకోదగ్గ విజయం. ఫిబ్రవరి 8, 1981న ఉదయం 9.00 నుండి రాత్రి 9.00 గంటల వరకు బెంగళూరులో స్వరకర్త ఉపేంద్ర కుమార్ కోసం కన్నడలో 21 పాటలను పాడారు. ఇది ఒక రికార్డు. ఘంటసాల తరువాత తెలుగు సినీపాటకు సిసలయిన వారసుడు.

**డబ్బింగ్ ఆర్టిస్ట్ కూడా:**

ఆయన ఎంతో మంది నటులకు గాత్రదానం చేసారు. కమల్ హాసన్, రజనీకాంత్, సల్మాన్ ఖాన్, భాగ్యరాజ్, మోహన్, విష్ణువర్ధన్, జెమిని గణేశన్, గిరీష్ కర్నాడ్, అర్జున్, కార్తీక్, నగేష్, రఘువరన్ లాంటి వారికి గాత్రదానం చేసారు. పసివాడిప్రాణం చిత్రంలో రఘువరన్ కు చెప్పిన డబ్బింగ్ సినిమాకే హైలెట్. తెలుగులో కమల్ హాసన్ చిత్రాలన్నింటికి బాలుగారే డబ్బింగ్ చెప్పేవారు. దశావతారం సినిమాలో కమల్ పోషించిన పది పాత్రల్లో యేడు పాత్రలకు బాలునే డబ్బింగ్ చెప్పారు. అన్నమయ్య చిత్రంలో సుమన్ పోషించిన వేంకటేశ్వర స్వామి పాత్రకు, సాయి మహిమ చిత్రంలో బాలు డబ్బింగ్ చెప్పారు. ఈ రెండు చిత్రాలకు ఆయనకు ఉత్తమ డబ్బింగ్ కళాకారుడిగా నంది పురస్కారం లభించింది.అటెన్ బరో దర్శకత్వంలో వచ్చిన గాంధీ చిత్రంలో గాంధీ పాత్రధారియైన బెన్ కింగ్‌స్లే కు తెలుగులో బాలు డబ్బింగ్ చెప్పారు.

**నటుడుగా:**

ఐదేళ్ళ వయసులో తండ్రితో కలిసి భక్త రామదాసు అనే నాటకంలో నటించారు.1969 లో మొదటిసారిగా నటుడిగా కనిపించిన ఈయన తర్వాత కొన్ని అతిథి పాత్రల్లో నటించాడు. తర్వాత అనేక తమిళ, తెలుగు చిత్రాల్లో సహాయ పాత్రలు పోషించాడు. ప్రేమ, ప్రేమికుడు, పవిత్రబంధం, ఆరో ప్రాణం, రక్షకుడు, దీర్ఘసుమంగళీభవ మొదలైనవి ఆయన నటించిన కొన్ని సినిమాలు.

**గాయకులను వెలికితీశారు:**

"పాడుతా తీయగా", "పాడాలని ఉంది " "స్వరాభిషేకం" లాంటి కార్యక్రమాలను నిర్వహించి ఎంతో మంది నూతన గాయకులను తెలుగు సినీ రంగానికి అందించారు.

**అవార్డులు:**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నుంచి 25 సార్లు వివిధ విభాగాల్లో నంది పురస్కారాలు వరించాయి.

2016 నవంబరులో గోవాలో జరిగిన 47 వ అంతర్జాతీయ చలన చిత్రోత్సవాలలో అయనికి శతవసంత భారతీయ చలనచిత్ర మూర్తిమత్వ పురస్కారాన్ని (సెంటినరీ అవార్డ్ ఫర్ ఇండియన్ ఫిల్మ్ పర్సనాలిటీ ఆఫ్ ది ఇయర్ 2016) ప్రదానం చేసారు. తమిళనాడు, కర్ణాటక రాష్ట్రప్రభుత్వాల నుంచి కూడా పలు పురస్కారాలు అందుకున్నారు. 2001 లో పద్మశ్రీ, 2011 లో పద్మభూషణ్ పురస్కారాన్ని అందుకున్నారు. 2021లో మరణానంతరం కేంద్ర ప్రభుత్వం బాలుకు పద్మ విభూషణ్ పురస్కారాన్ని ప్రకటించింది.

*జనక మోహన రావు దుంగ*
*ఫోన్ 8247045230*

# మానవీయ మహేతిహాసం

రామకథను వాల్మీకి వినిపించి ఎన్ని వేల ఏళ్లు గడిచాయో! అది మొదలు, సీతారాములు భారతీయులకు ఆరాధ్య దంపతులయ్యారు. సర్వ పశు పక్షి జాతుల నుంచి విడివడి విశుద్ధం, విశిష్టం అయిన జీవనపథాన్ని ఏర్పరచుకుంది మానవజాతి. వారికి లభించిన వరం దాంపత్య జీవితం. ఆ జీవన రహస్యాన్ని వాల్మీకి మహర్షి తన రామాయణం నిండా నిక్షేపించాడు.

లోక వ్యవహారాన్ని విస్పష్టంగా బోధించిన మహాకావ్యం రామాయ ణం. ఆదికవి వాల్మీకి నుంచి నేటి వరకు రమణీయమైన ఆ రామకథ పలు భాషల్లో, అనేక రీతుల్లో రూపుది ద్దుకొంది. భారతా వనిలోనే కాకుండా, ఈ సంస్క ృతి ప్రసరించిన అన్యదేశాల్లోనూ ప్రశస్తి పొందింది.

రామాయణం మానవజాతికి ధర్మ పద్ధతిని ఉపదేశిస్తుంది. అది వేదం వంటిది. పురాణాలు రామాయణాన్ని 'మిత్ర సమ్మితం'గా చెబుతాయి. కావ్యాలు నెచ్చెలిగా వర్ణిస్తాయి.

లోకంలో రామాయణం ఒక ఇక్షు సాగరం. ఎక్కడ దోసిలిపట్టి తాగినా తియ్యదనమే! మానవజాతి తాపత్రయాలను పోగొట్టి, శరణాగతి తత్వానికి ప్రాధాన్యమిచ్చి, ఒక్కొక్క కాండలో ఒక్కో రసావిష్కరణ చేశాడు వాల్మీకి.

మానవ విలువల్ని అన్వేషిస్తూ రాముడు పయనం సాగించాడు. తాను మానవుడైనందుకు గర్వించాడు. మనసా వాచా కర్మణా పరిపూర్ణ మానవుడిగా జీవించాడు. ప్రతి దేహంలోనూ రాముడు అంతర్యామి. ప్రతి అంతరంగంలోనూ ఆయన ఆనందధాముడు, ఆత్మారాముడు. 'రామ' శబ్దం రామణీయకానికి మారుపేరు.

సీతాదేవి ధైర్య, కరుణా సమన్విత. మహోన్నత ప్రేమమూర్తి. కలవరపరచే కష్టాలు, అవరోధాలను జీవితం నిండా దర్శించింది. తన భర్త పట్ల అచంచల విశ్వాసం, అంకిత భావం గల నారీ శిరోమణి. ఆమె అంటే రావణుడికీ గౌరవభావమే. రామచంద్రుడి ఘనతను ఆమె పెంచింది. ఆయనను సంపూర్ణ మానవుణ్ని చేయడానికి తన జీవితాన్నంతా వెచ్చించింది.

లక్ష్మణ భరత శత్రుఘ్నులు ఓంకారంలోని అకార ఉకార మకారాలనే బీజాక్షరాలకు రూపాలు. ఆ మూడూ చేరి 'ఓంకారం' అనే రామశబ్దం ఏర్పడింది. రాముడు శబ్ద బ్రహ్మం. లక్ష్మణుడు గొప్ప సేవకుడు. భరతుడు సత్యశీలుడు. శత్రుఘ్నుడు గుణవంతుడు. హనుమ శక్తి సంపన్నుడైన రామదూత, నీతివర్తనుడు.

విశ్వ సోదరభావానికి, మానవ గౌరవానికి, సామాజిక సమన్వయానికి పునాది కుటుంబం అని రామాయణం గుర్తించింది. భిన్న సంస్క ృతుల్ని అది దర్శించింది. వాటి మధ్య సమతూకం సాధించగలిగింది. అయోధ్య, కిష్కింధ, లంక- ఆ మూడు చోట్ల భిన్న పరిస్థితులున్నాయి. అక్కడ సంస్క ృతీ సంపన్నులైన రామ సోదరులు, సుగ్రీవుడు, విభీషణుడు- వీరందరి మధ్యనా వాల్మీకి సమతుల్యత సాధించడాన్ని రామాయణం ప్రస్ఫుటీకరిస్తుంది.





## ముంగోడీ ఔర్ టమోటర్ కా సాలన్

**ముంగోడీలకు కావాల్సిన పదార్థాలు**
పెసరపిండి- 100 గ్రాములు, శనగపిండి- నాలుగు టీ స్పూనులు, నూనె- తగినంత, ఉప్పు- తగినంత, నీళ్లు- తగినన్ని

**సాలన్‌కు కావాల్సిన పదార్థాలు**
తరిగిన టమోటా ముక్కలు- అర కిలో, పెసర పప్పు పకోడీలు- 150 గ్రాములు, తరిగిన ఉల్లిపాయ- ఒకటి, అల్లం వెల్లుల్లి పేస్ట్- ఒక టేబుల్ స్పూను, కారం- అర టీస్పూను, పసుపు- అర స్పూను, తరిగిన కొత్తిమీర- అరకప్పు, నూనె- అర కప్పు, ఉప్పు- తగినంత, నీళ్లు- తగినన్ని

**తయారీ విధానం**
ముందుగా ఒక గిన్నెలో పెసరపిండి, శనగపిండిలను నీళ్లతో కొద్దిగా గట్టిగా కలపాలి. దానిలో తగినంత ఉప్పు వేయాలి.
ఒక మూకుడులో నూనెను వేసి- పెసరపిండి మిశ్రమాన్ని పకోడీల మాదిరిగా వేసి వేయించాలి. ఇలా వేగిన పకోడీలను ఒక ప్లేటులో పెట్టి చల్లార్చాలి.
అదే మూకుడులో మరి కొంత నూనె వేసి, ఉల్లిపాయ ముక్కలను బాగా వేయించాలి. ఆ తర్వాత దానిలో అల్లం వెల్లుల్లి పేస్ట్ వేసి వేయించాలి.
ఆ తర్వాత కారం, పసుపు, ఒక పావు కప్పు తరిగిన కొత్తిమీర, ఉప్పు వేసి మూత పెట్టి ఉడకనివ్వాలి. ఆ తర్వాత టమోటా ముక్కలను వేయాలి. తగనన్ని నీళ్లు పోయాలి. ఈ మిశ్రమం బాగా ఉడికి- నూనె పైకి తేరుతున్న సమయంలో మూంగోడీలను వేసి మరి కొంత సేపు ఉడకనివ్వాలి.
జాగ్రత్తలు:మూంగోడీలు లేకపోతే సోయా ముక్కలను కూడా వాడవచ్చు.మూంగోడీల తయారీలో శనగపిండికి బదులుగా బియ్యపు పిండి కూడా వాడవచ్చు.



# యాదోంకీ బారాత్





జ్ఞాపకం మనసు పొరల్లో రికార్డ్ చేసిన ఓ సందర్భం మాత్రమే కాదు. అలా ఉండేందుకు మెదడేమీ హార్డ్ డిస్క్ కాదు. జ్ఞాపకంతోపాటు దాని తాలూకు ఉద్వేగాలు కూడా నిలిచి ఉంటాయి. రంగు, రుచి, వాసనలు తోడవుతాయి. తొలి జ్ఞాపకమైన అమ్మ చీర దగ్గర్నుంచీ, ప్రియురాలి ఎడబాటు వరకూ ఇష్టమైన హోటల్లో ఇడ్లీ సాంబార్ నుంచి చివరిసారి తిరుపతికి వెళ్లిన ట్రైన్ వరకూ అన్నీ అద్భుతమైన జ్ఞాపకాలే! వాటిని తలుచుకుంటే ఏదో తృప్తి. ఆనాటి బాధ కూడా తెలియని సంతృప్తిని ఇస్తుంది. గత సంతోషాన్ని తలుచుకున్న కొద్దీ అది రెట్టింపవుతుంది.

ఆలోచిస్తే ఆ జ్ఞాపకాలకు కూడా మనతోపాటు ఓ సమాంతర జీవితం ఉంటుందేమో! అవమానపడిన చోటే గౌరవం దక్కితే ఓ అద్భుతమైన ముగింపు దక్కినట్టే కదా! శ్రమకోర్చి పెంచిన పిల్లలే మనల్ని పసిపాపల్లా సాకితే ఓ వలయం పూర్తయినట్టే కదా! అందుకే ఈ నోస్టాల్జియా గురించి ఓసారి మాట్లాడుకుందాం. సాధారణంగా నోస్టాల్జియా అంటే సానుకూలమైన జ్ఞాపకాలే అన్న అభిప్రాయం ఉంటుంది. కానీ ప్రతి ముఖ్యమైన గురుతూ పదిలమే. మన ఉనికిలో భాగమయ్యే ఆ జ్ఞాపకాలు మన వ్యక్తిత్వం మీదా, ఆరోగ్యం మీదా అనూహ్యమైన ప్రభావాన్ని చూపిస్తాయని అంటున్నారు. మరి ఆ జ్ఞాపకాలే లేని పరిస్థితులు వచ్చేస్తే ఎలా? అదీ ఆలోచించాల్సిందే!

**దూరంగా**
ఉన్న అమ్మకు ఫోన్ చేయాలంటే సెంటర్‌కి వెళ్లి పావుగంట లైన్లో నిలబడే రోజులవి. కరెంటు బిల్లు కట్టాలంటే ఒక పూట సెలవు పెట్టాల్సిన కాలమది. కావాల్సిన పాట కోసం టేప్ రికార్డరులో ఫాస్ట్ ఫార్వార్డ్ నొక్కుతూ, ఆ వేగానికి టేపు వదిలేస్తే పెన్సిల్‌తో తిప్పుతూ, నచ్చిన పాట పదిసార్లు విన్నాక అరిగిపోతే మనసు విరిగినంత బాధపడే పరిస్థితులవి. అర్ధరాత్రి ఆకలేస్తే వండుకోవడమే నో స్విగ్గీ! ఊరి చివరికి వెళ్లాలంటే రిక్షావాడితో బేరం ఆడటమే నో ఓలా! సినిమాకి వెళ్లాలంటే ఫంక్షన్ లాంటి సందడి, కొత్తబట్టలు కావాలంటే టైలరే సెలెబ్రిటీ.

వినాయకచవితి పందిళ్లలో నోరు తెరుచుకుని చూసిన సినిమాలు, దూరదర్శన్ చిత్రలహరిలో ప్రకటనల మధ్య ఇరుక్కున్న పాటలు ఇవన్నీ అప్పట్లో అసౌకర్యంగానో, కాలయాపనగానో తోచేవి! కానీ ఇప్పుడవే మధుర జ్ఞాపకాలుగా మారిపోయాయి. రోజులు గడుస్తున్న కొద్దీ ఇలాంటి అనుభూతులు తగ్గిపోతున్నాయా 1990-2010 మధ్య పుట్టిన జెన్ జి దే ఈ నోస్టాల్జియాలో ఆఖరి తరమా అంటే అవునన్నట్టుగానే జవాబులు వినిపిస్తున్నాయి.

**ఇలా పనిచేస్తుంది!**
మన నిత్యజీవితంలో ఎదురయ్యే చిన్నచిన్న విషయాలను మర్చిపోవడానికి కారణం మెదడులో ఉపయోగపడే జ్ఞాపకాలను దాచుకునే ప్రయత్నం. ఇలాంటి సందర్భాలలో మరపు ఓ వరం. అదే లేకపోతే మెదడు పేకాట కౌంట్లతోను, గత ఏడాది కరెంటు బిల్లులతోను నిండిపోతుంది. మన జ్ఞాపకాలలో అనుభూతిపరమైన వాటిని తిరిగి గుర్తుచేసుకోవడం ఓ సాధారణ ప్రక్రియ కాదు. మన కార్ నెంబర్ ఎంత? మన టీవీ కంపెనీ ఏంటి?%ా% లాంటి విషయాల్లాగా, అవి ఓ డేటా రూపంలో బయటకు రావు. మన మెదడులోని హిప్పోకేంపస్, వెంట్రల్ స్ట్రేటం, సబ్‌స్టాన్షియా నిగ్రా అనే భాగాలు కలిసి ఈ నోస్టాల్జియా అనుభూతిని కలిగిస్తాయని తేలింది. నోస్టాల్జియా అందరిలోనూ ఒకేలా ఉండదని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. తరచూ ఈ అనుభూతిని పొందే లక్షణాన్ని ట్రెయిట్ నోస్టాల్జియాగా పేర్కొంటారు. ఓ నాలుగు సిద్ధాంతాల ద్వారా ఈ స్థాయిని అంచనా వేసే ప్రయత్నం చేస్తారు.

ఇక ఓ వ్యక్తి నోస్టాల్జియాను అనుభూతి చెందడం వెనుక ఉన్న ఉద్దేశాల మీద కూడా చాలా పరిశోధనలే జరిగాయి. కొందరు తమ సామాజిక బంధాలను మెరుగుపర్చుకునేందుకు వ్యక్తులు, అనుబంధాలకు సంబంధించిన జ్ఞాపకాలను నెమరువేసుకుంటారనీ, కొందరు విఫల జీవితాన్ని కప్పిపుచ్చుకునేందుకు గతకాలపు చిన్నచిన్న విజయాలను తల్చుకుంటూ ఉంటారనీ చెబుతారు. అలాగే అనుభూతులను గుర్తు చేసుకునే విధానంలోనూ భిన్నరకాలు కనిపిస్తాయి. కొందరు గతకాలాన్ని తల్చుకుంటే కొందరు తమ వ్యక్తిగత జీవితాన్ని జ్ఞప్తి చేసుకుంటారు.

**ఎన్ని లాభాలో!**
జ్ఞాపకం, అనుభూతి, ఆలోచన, ఉద్వేగం ఇవన్నీ మానసికమైనవిగా మనకి తోచవచ్చు. కానీ, ఇదంతా కూడా హార్మోన్లు ఆడే ఆటే అన్నది శాస్త్రవేత్తల మాట. కాబట్టి నోస్టాల్జియా వల్ల ఏర్పడే రసాయనిక చర్యలు మన మనసు మీదా, వ్యక్తిత్వం మీదా, తప్పకుండా సానుకూలమైన ప్రభావం చూపిస్తాయని నమ్మాల్సిందే. వాటిలో కొన్ని

'గతంలో ఇలా ఉండేవాడిని' అనే ఆలోచన వర్తమానంలోనూ మంచి అలవాట్లను ప్రేరేపిస్తుందని కొన్ని పరిశోధనలు నిరూపించాయి. కొందరు తాము యవ్వనంగా ఉన్న రోజుల్ని తల్చుకుని అదే స్థాయి ఆరోగ్యాన్ని నిలిపి ఉంచుకునేందుకు వ్యాయామం, ఆహారాల విషయంలో జాగ్రత్త పడటాన్ని ఇందుకు ఉదాహరణగా పేర్కొంటున్నారు.

హడావుడిగా సాగిపోయే జీవితంలో సామాజిక నైపుణ్యాలు తగ్గిపోతున్నాయి. కలిసి పెరిగిన మిత్రులను, చిన్నప్పటి వేడుకల్లో కలుసుకున్న బంధువులను, మన ఇరుగుపొరుగు ఉండి వెళ్లినవారిని ఇలా పాత బంధాలను మళ్లీ గుర్తుచేసుకుని, వారితో అనుబంధాన్ని తిరిగి బలపర్చుకునేందుకు నోస్టాల్జియా ఉపయోగపడుతుందట.

నోస్టాల్జియా అంటే కేవలం జ్ఞాపకం మాత్రమే కాదు నాటి సందర్భాన్ని తిరిగి ఊహించుకునే ప్రయత్నం చేయడం. ఇక్కడ గత అనుభవంతోపాటు అనుభూతి ఉంటుంది. అందుకే తరచూ నోస్టాల్జియాకు ప్రయాణించేవారిలో సృజన పాళ్లు ఎక్కువగా ఉంటాయని చెబుతున్నారు.

కొవిడ్ లాంటి విషమ పరిస్థితిని ఎదుర్కొనేందుకు ఉపయోగపడిన అంశాల్లో నోస్టాల్జియా ఒకటని తేలింది. గతాన్ని తల్చుకుంటే, మళ్లీ పరిస్థితులు అలాంటి స్థితికి చక్కబడతాయనే ఆశతో చాలామంది జీవించారు. కొవిడ్ ముగిసిన తర్వాత చాలామంది తమకు ఇష్టమైన ప్రదేశాలకు వెళ్లేందుకు క్యూ కట్టడానికి%ా% మేల్కొన్న నాటి అనుభూతులే కారణమని పేర్కొన్నారు.

ఒత్తిడిగా ఉన్నప్పుడో, జీవితంలో నిరాశ పెరిగిపోయినప్పుడో%ా% గతకాలపు మధురస్మృతులను నెమరువేసుకుంటే మూడ్ మారిపోతుందని మానసిక నిపుణుల మాట. ఆ సందర్భంలో వెలువడే డోపమైన్ హార్మోన్ బాధను దిగమింగేంతటి సంతోషాన్ని అందిస్తుందని సూచిస్తున్నారు.

ఆశ్చర్యంగా అనిపించినా మన సంస్కృతీ సంప్రదాయాలను కాపాడటంలో నోస్టాల్జియాది ప్రధాన పాత్ర. ఆ పండుగల అనుభూతులు, గతచరిత్ర వైభవం, తరతరాలుగా ప్రత్యేకంగా నిలుస్తున్న అలవాట్లు వీటన్నిటినీ గర్వకారణంగా ముందుకు తీసుకువెళ్లేందుకు నోస్టాల్జియా ప్రేరణగా నిలుస్తుంది.



ఈ జాబితా ఇక్కడితో ఆగేది కాదు. నోస్టాల్జియా మన ఉనికికి బలాన్నిస్తుందనీ, నేను భిన్నమైనవాడిననే ఆత్మవిశ్వాసానికి ఆలంబనగా నిలుస్తుందనీ, ఇతరులను కూడా అర్థం చేసుకోగల సహానుభూతిని పెంచుతుందనీ ఇలా చాలా లాభాలే పేర్కొంటున్నారు.

**ఎందుకు తగ్గిపోతున్నది!**
ఇప్పటి తరానికి అన్నీ దొరుకుతున్నాయి. కానీ, దక్కినవాటికి ఎంత సంతృప్తి లభిస్తున్నందంటే కాస్త ఆలోచించాల్సిందే. ఉరుకుల పరుగుల జీవితంలో తన గతంలోకి ప్రయాణించే వెసులుబాటు కూడా ఉండటం లేదు. ఆ మాటకు వస్తే ఏ రోజుకారోజే అన్నట్టు జీవితం సాగిపోతున్నది. ఈ హడావుడికి తోడు మరిన్ని కారణాలూ ఉన్నాయి.

అనుకున్నది అరచేతిలో: ఒకప్పుడు ఏదన్నా కావాలంటే ఎదురుచూడాల్సి వచ్చేది. టెలిఫోన్ కనెక్షన్ దగ్గర్నుంచీ మెయిల్ డౌన్లోడ్ వరకూ అన్నిటికీ ఓపిక పట్టాల్సి వచ్చేది. ఎదురుచూపుల ఫలితం కచ్చితంగా గుర్తుండిపోయేది. కానీ ఇప్పుడు ఏది కావాలంటే అది ఎలా కావాలంటే అలా అన్నీ అందుబాటులోకి వచ్చేస్తున్నాయి. ఓటీటీ, హోం డెలివరీ, ఆన్‌లైన్ షాపింగ్‌తో అనుకున్నది వెంటనే అరచేతిలో వాలిపోతున్నది. దాంతో అదెంత విలువైనదైనా.. వినియోగం వరకే దాని ప్రాధాన్యం పరిమితం అవుతున్నది.



ఎంపికలు: ప్రపంచీకరణ జీవితాన్ని మార్చేసింది. ఒక టీవీని పాతిక వేలు పెట్టయినా కొనవచ్చు, పాతిక లక్షలు పెట్టాల్సిన టీవీలూ అందుబాటులోకి వచ్చాయి. ఫోన్, అపార్ట్‌మెంట్, ఫ్రిజ్, నగలు, కారు ఇలా ప్రతిదానిలోనూ ఎంపికలు పెరిగిపోతున్నాయి. దాంతో ఏ వస్తువు కొన్నా, ఏ అనుభూతిని సొంతం చేసుకున్నా అది సంతృప్తిని కలిగించడం లేదు సరికదా%ా% రాజీపడాల్సి వచ్చిందే అన్న లోటే మిగులుతున్నది. ఇంటికి వచ్చిన వస్తువులు జ్ఞాపకాలుగా కాకుండా స్తోమతకు చిహ్నాలుగా మారిపోతున్నాయి.

ఓపిక ఏది: ఒకప్పుడు చిన్న మెయిల్ ఓపెన్ అయ్యేందుకు కూడా చాలాసేపు పట్టేది. ఇప్పుడు జీబీల కొద్దీ వీడియోలు కూడా చిటికెలో డౌన్లోడ్ అవుతున్నాయి. నెట్ స్పీడ్‌కి సమాంతరంగా పిల్లల్లో సహనం కూడా తగ్గుతుందనేది ఓ గమనింపు. వాళ్లు చూడాలనుకున్నది 30 సెకన్లలోనే చూసేస్తున్నారు. రాబోయే రోజుల్లో ఇది 15 సెకన్లకు చేరుకుంటుందని అంచనా. ఈ తరహా మనస్తత్వంలో అనుభూతి స్థానంలో అలజడి రాజ్యమేలుతున్నది. ఫోన్ చూడకుండా ఒక్క క్షణం కూర్చోవడం అంటే సమయాన్ని వృథా చేసుకోవడం అనే ఆలోచన బలపడుతున్నది.

విశ్వమానవుడు: గ్లోబల్ విలేజ్ నేపథ్యంలో ఇది నా ఇల్లు, నా ఊరు, నా ఇరుగుపొరుగు, నా భాష అనే భావన బలహీనపడిపోతున్నది. ఎక్కడ అవకాశాలున్నా రెక్కలు కట్టుకుని ఎగిరిపోవడం, కొత్తకొత్త పరిస్థితులకు సర్దుకుపోవడం, మమకారాలు తగ్గించుకోవడం తప్పనిసరిగా మారింది. ఇలాంటి పరిస్థితుల వల్ల 'నేను, నాది' అనే భావన కూడా బలహీనపడిపోతున్నది. తన ఉనికే ప్రశ్నార్థకమైన నేపథ్యంలో మనిషి త్వరగా కుంగుబాటుకు లోనవుతున్నాడని పరిశోధనలు తేల్చాయి.

అబండెన్స్ ఆఫ్ మెమరీస్: గ్లోబలైజేషన్ నేపథ్యంలో మనకు ఓ మంచి అనుభూతిని కల్పించేందుకు మార్కెట్ శతవిధాలా ప్రయత్నిస్తున్నది. సినిమా హాల్ దగ్గర్నుంచీ, సెల్‌ఫోన్ వరకూ వీలైనన్ని సౌలభ్యాలతో మనల్ని ఆకట్టుకుంటున్నాయి. సహజీవనం సహజమైపోతున్నది. ఈ అనుభవాల ఉప్పెనలో కొట్టుకుపోతూ స్పష్టమైన నోస్టాల్జియా లేకుండా సాగిపోతున్నాడు ఇప్పటి మనిషి.

వేగంగా మార్పులు: ఉత్తరాలు, టెలిగ్రాం, డయల్ ఫోన్, బటన్ ఫోన్, వైర్‌లెస్, పేజర్, 2జీ, 3జీ, స్మార్ట్‌ఫోన్ కేవలం ఫోన్ల విషయంలోనే కాదు వాహనాలు, జీతాలు, టీవీలు ఇలా అన్ని అంశాల్లోనూ ఒకప్పటి తరంలో మార్పులు ఇలా అంచెలవారీగా జరిగేవి. కానీ ఇప్పుడు ఊహ తెలుస్తూనే, నేరుగా తుదిదశలో ఉన్న ఉత్పత్తిని చేతిలోకి తీసుకుంటున్నారు పిల్లలు. దాంతో ఓ ప్రయాణం కోసం, వార్త కోసం, టీవీ కోసం ఎంత శ్రమించేవారమో వారికి తెలియడం లేదు. అవే నోస్టాల్జియాకు కీలకం కదా! ఇవేనా! సోషల్ మీడియా మనకు వైరస్‌లా సోకి వదలడం లేదు, పట్టణీకరణతో పల్లెల స్వచ్ఛమైన అనుభవాలు మాయమైపోయాయి, చిన్న కుటుంబాలతో బంధాలు చెదిరిపోయాయి ఇలాంటి సవాలక్ష కారణాలు నోస్టాల్జియాను దూరం చేసేసేవే.

# మహిళలూ అందుకోసం ఆర్టిఫిషియల్ లూబ్రికేంట్స్ వాడుతున్నారా..?




ఆకలి, దప్పికల తర్వాత మనిషి జీవితంలో అత్యంత ప్రాధాన్యం ఉన్నది శృంగారానికే. ఎందుకంటే శృంగారం సృష్టి కార్యం. అయితే ఈ విషయంలో చాలామంది చాలా రకాల సమస్యలు ఎదుర్కొంటుంటారు. పురుషుల్లో ఇలాంటి సమస్యలు ఎక్కువగా ఉంటాయి. అంగస్తంభన, శీఘ్ర స్కలనం లాంటి సమస్యలు ప్రధానంగా వినిపిస్తాయి. మహిళల్లో ముఖ్యంగా మోనోపాజ్ దశలో ఉన్న మహిళల్లో సహజ లూబ్రికెంట్స్ విడుదల కావు. దాంతో శృంగార సమయంలో వారు తీవ్రమైన నొప్పిని అనుభవించాల్సి వస్తుంది. ఈ సమస్య నుంచి ఉపశమనం కోసం కృత్రిమ లూబ్రికెంట్స్‌ను వాడుతుంటారు. కానీ అది ప్రమాదకరమని గైనకాలజిస్టులు హెచ్చరిస్తున్నారు. నిపుణులు వాడకూడదంటున్న ఆ ఆర్టిఫిషియల్ లూబ్రికేంట్స్ ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం..

**పెట్రోలియం జెల్లీ**
సాధారణంగా చాలామంది దంపతులు శృంగార సమయంలో నొప్పిగా ఉంటుందని ఉపశమనం కోసం పెట్రోలియం జెల్లీని వినియోగిస్తుంటారు. అయితే, ఇలా చేయడం కరెక్టు కాదంటున్నారు వైద్య నిపుణులు. పెట్రోలియం జెల్లీవల్ల స్త్రీల జననావయవాల్లో బ్యాక్టీరియా వృద్ధి చెందుతుందని, ఇది రకరకాల సుఖ వ్యాధులకు దారితీసే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు.

**జారుడు పదార్థాలు**
మరి కొంత మంది మీగడ లాంటి జారుడు పదార్థాలను కృత్రిమ లూబ్రికెంట్స్‌గా ఉపయోగిస్తుంటారు. అలా జారుడు పదార్థాల వినియోగం కూడా ఆరోగ్యానికి అనర్థమేనని నిపుణులు చెబుతున్నారు. కృత్రిమ లూబ్రికెంట్స్‌గా రకరకాల జారుడు పదార్థాలను వినియోగించడంవల్ల స్త్రీ, పురుష జననేంద్రియాల్లో ఇన్‌ఫెక్షన్‌లు సోకుతాయని హెచ్చరికలు చేస్తున్నారు.

**బాడీ లోషన్, ఆలివ్ ఆయిల్**
అదేవిధంగా శృంగార సమయంలో నొప్పి రాకుండా ఉండేందుకు ఇంకొంత మంది మహిళలు కాస్మటిక్ బాడీ లోషన్‌ను కృత్రిమ లూబ్రికెంట్‌గా వాడుతుంటారు. అది కూడా అసహజమైన పద్ధతేనని గైనిక్ నిపుణులు చెబుతున్నారు. మరి కొందరు ఆలివ్ ఆయిల్‌ను ఆర్టిఫిషియల్ లూబ్రికెంట్‌గా వినియోగిస్తారని అది కూడా అంత శ్రేయస్కరం కాదని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు.

**ఇదీ పరిష్కారం..**
సహజంగా స్త్రీ జననాంగాల్లో విడుదలయ్యే సహజ లూబ్రికెంట్స్‌తోనే శృంగారాన్ని ఎంజాయ్ చేయాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. మోనోపాజ్ దశలో ఉన్న మహిళలు సమస్య పరిష్కారం కోసం లూబ్రికెంట్స్‌గా కండోమ్స్ వాడాలని, వాటిలో ఉండే లేటెక్స్ పదార్థం కృత్రిమ లూబ్రికెంట్‌గా ఉపయోగపడుతుందని చెబుతున్నారు. గర్భనిరోధక నియమాలను పాటించేవారు కూడా జెల్లీలు, లోషన్‌ల జోలికి వెళ్లకుండా కండోమ్స్ వాడటమే ఉత్తమమని సలహా ఇస్తున్నారు.

### ప్రమాదంలో
# ప్రథమ చికిత్స!

రోడ్డుపై వెళ్తున్నప్పుడు ఏ చిన్న యాక్సిడెంట్ చూసినా ముచ్చెమటలు పడతాయి. గుండె దడ



దడలాడుతుంది. అందుకే ఏం చేయాలో వెంటనే తోచదు. ఇలాంటి ఆందోళనకరమైన పరిస్థితిలో చేయాల్సింది చేయకుండా, చేయకూడనిది చేస్తే మరింత ప్రమాదం అవుతుంది. అందుకే వైద్య సహాయం అందేలోపు ఏం చేయాలో సూచిస్తున్నారు నిపుణులు.

వవవతీణవనిఇఃఎ

-ప్రమాదం జరిగినప్పుడు కడుపు లేదా రొమ్ములోకి ఏ ఇనుప చువ్వనో చొరబడితే దాన్ని లాగివేయాలనే ప్రయత్నం చేయకూడదు. కొన్నిసార్లు అది గుచ్చుకున్నప్పుడు లోపలి అవయవాలకు దెబ్బ తగలకపోయినా తీసివేసే సమయంలో దెబ్బతినవచ్చు. ఇలాంటివి డాక్టర్ పర్యవేక్షణలో మాత్రమే తీసివేయాలి.

-ప్రమాదంలో వెన్నుపాముకు కొంచెం దెబ్బ తగిలినప్పుడు కాళ్లూ చేతులు చాలా బలహీనంగా తయారవుతాయి. వాటి కదలికలు నెమ్మదిగా ఉంటాయి. కాని వెన్నెముక విరిగిపోయినప్పుడు మాత్రం కాళ్లూ చేతుల కదలికలు పూర్తిగా ఆగిపోతాయి. ఇలాంటప్పుడు మరింత జాగ్రత్త అవసరం.

-వెన్నుకు దెబ్బ తగిలినప్పుడు తల భాగాన్ని ఇద్దరు, వెనుక భాగాన్ని ఇద్దరు, మరో ఇద్దరు కాళ్లను.. మొత్తం ఆరుగురైనా జాగ్రత్తగా పట్టుకుని తీసుకువెళ్లాలి.

-సాధ్యమైనంతవరకు తీవ్ర రక్తస్రావం కాకుండా జాగ్రత్తపడాలి.

-వాపు ఉన్నా, వెన్నుపూసల భాగంలో అసాధారణంగా కనిపించినా అత్యవసరంగా చికిత్స అవసరమని గ్రహించాలి.

-ప్రమాదం జరిగిన వ్యక్తికి ఎంత త్వరగా వైద్యం అందితే అంత త్వరగా ప్రాణాలను




## భారతీయ స్టాక్ మార్కెట్ల జైత్రయాత్ర.. మరోసారి ఆల్‌టైమ్ రికార్డు స్థాయికి సూచీలు..!

**న్యూఢిల్లీ– నవభూమి:** భారతీయ స్టాక్ మార్కెట్లు వరుసగా మూడో సెషన్‌లో లాభాల్లో ముగిశాయి. సెన్సెక్స్, నిఫ్టీ తొలిసారిగా రికార్డు స్థాయికి చేరాయి. సెన్సెక్స్ 85వేల పాయింట్లకు చేరువ కాగా.. నిఫ్టీ 26వేల పాయింట్లకు చేరుకుంది. అమెరికా ఆర్థిక వ్యవస్థ సాధారణ స్థితికి చేరుకుందన్న వార్తలు స్టాక్ మార్కెట్లకు కొత్త ఊపునిచ్చింది. ఈ క్రమంలో ఆల్‌టైమ్ రికార్డు స్థాయికి చేరాయి. ఇటీవల అమెరికా ఫెడ్ రిజర్వ్ నాలుగేళ్ల తర్వాత వడ్డీ రేట్లను 50 బేసిస్ పాయింట్లు తగ్గించింది. మళ్లీ నవంబర్ 7న ఫెడ్ రిజర్వ్ వడ్డీ రేట్లను మరో 50 బేసిస్ పాయింట్లు తగ్గించే అవకాశం ఉందని ఆర్థిక నిపుణులు అంచనా వేస్తున్నారు. ఈ క్రమంలో భారతీయ మార్కెట్లు వరుసగా గరిష్ఠా లకు చేరుతున్నాయి. సెన్సెక్స్ ఉదయం క్రితం సెషన్‌తో పోలిస్తే 84,651.15 పాయింట్ల వద్ద లాభాల్లో మొదలైంది. ఇంట్రాడేలో 84,607.38 పాయింట్ల కనిష్ఠానికి చేరిన సెన్సెక్స్.. అత్యధికంగా 84,980.53 పాయింట్ల గరిష్ఠానికి చేరుకున్నది. సెన్సెక్స్ ఈ స్థాయికి చేరుకోవడం ఇదే తొలిసారి. చివరకు 384.30 పాయింట్ల లాభంతో 84,928.61 వద్ద ముగిసింది. నిఫ్టీ 25,872.55 పాయింట్ల వద్ద లాభాల్లో మొదలైంది. ఆ తర్వాత స్వల్పంగా తగ్గిన సూచీలు.. మధ్యాహ్నం వరకు మళ్లీ లాభాల్లోకి దూసుకెళ్లాయి. ఇంట్రాడేలో 25,847.35 పాయింట్లు తగ్గిన నిఫ్టీ.. గరిష్ఠంగా 25,956 పాయింట్లకు చేరింది. చివరకు 148.10 పాయింట్ల లాభంతో 25,939.05 వద్ద స్థిరపడింది. ట్రేడింగ్‌లో దాదాపు 2,274 షేర్లు పురోగమించగా.. 1661 షేర్లు పతనమ య్యాయి. నిఫ్టీలో ఎంఅండ్ఎం, ఓఎన్జీసీ, బజా జ్ ఆటో, ఎస్‌బీఐ లైఫ్ ఇన్సూరెన్స్, హీరో మోటో కార్ప్ లాభపడ్డాయి. ఐషర్ మోటార్స్, దివీస్ ల్యాబ్స్, ఐసీఐసీఐ బ్యాంక్, టెక్ మహీంద్రా, ఇండస్ఇండ్ బ్యాంక్ నష్టపోయాయి.

## షేర్లను ఒడిసిపట్టేద్దాం




**న్యూఢిల్లీ– నవభూమి:** స్టాక్ మార్కెట్లలో పెట్టుబడులపట్ల ఆసక్తి ఉన్న మదుపరులకు ఇనీషియల్ పబ్లిక్ ఆఫర్ (ఐపీవో) ఎప్పుడూ అత్యంత ప్రాధాన్యతగల అంశమే. ఎందుకంటే ఈ ఆఫర్లు అనేకానేక ప్రయోజనాలను కలిగి ఉంటాయి. అయినప్పటికీ పెద్ద ఎత్తున డిమాండ్ కారణంగా ఈ పబ్లిక్ ఇష్యూల్లో షేర్లను దక్కించుకోలేకపోతుంటారు చాలామంది. అందుకే కొన్నిరకాల మార్గాల్లో ప్రయత్నిస్తే మదుపరులు తాముల అనుకున్నది సాధించవచ్చు.

**ఇదీ సంగతి..**

దేశీయ స్టాక్ మార్కెట్లు రోజుకో రికార్డు స్థాయిని తాకుతున్నాయి. ఒకప్పుడు స్టాక్ మార్కెట్లలో ఇన్వెస్ట్‌మెంట్‌పట్ల పెద్దగా ఆసక్తిచూపనివారే ఎక్కువ. కానీ ఇప్పుడు అంతా అమితాసక్తిని ప్రదర్శిస్తున్నారు. ఈక్విటీ పెట్టుబడులపై పెరిగిన అవగాహనే ఇందుకు కారణం. ఇక ఏదైనా సంస్థ ఐపీవోకు వచ్చినప్పుడు అందులో షేర్లను కొనాలనుకుంటే మీ కుటుంబ సభ్యులందరి పేర్లపైనా దరఖాస్తు చేసుకోవాలి. గడువులోగా ఈ పని పూర్తిచేయాలి. ఇతరత్రా విషయాలకొస్తే..

**బహుళ డీమ్యాట్ అకౌంట్లతో**

ఒకటికి మించి డీమ్యాట్ అకౌంట్ల ద్వారా పలుమార్లు దరఖాస్తు చేసుకోవడం వల్ల కూడా షేర్లను పొందవచ్చు. మీ కుటుంబ సభ్యుల పేరిట ఉన్న డీమ్యాట్ ఖాతాలను ఇందుకు వాడుకోండి. దీనివల్ల రష్ ఎక్కువగా ఉన్నప్పటికీ దేనికో ఒకదానికి మీ షేర్ల అలాట్‌మెంట్ జరుగుతుంది. అయితే దరఖాస్తు సమయంలో మీకున్న అన్ని డీమ్యాట్ ఖాతాల వివరాలను పేర్కొనడం తప్పనిసరి.

**ఆఖరుదాకా ఆగవద్దు**

ఐపీవో వచ్చినప్పుడు గంటల వ్యవధిలోనే రష్ పెరుగుతూ ఉంటుంది. కాబట్టి సమయం ఉన్నదికదా అని ఆఖరు గంటదాకా వేచిచూడవద్దు. చాలావరకు ఐపీవోలు 2 నుంచి 5 రోజుల వ్యవధితో పబ్లిక్ ఇష్యూలకు వస్తూంటాయి. తొలిరోజే దరఖాస్తు చేసుకోవడం ఉత్తమం. రోజులు గడుస్తున్నకొద్దీ సర్వర్లు హ్యాంగైపోవచ్చు. దీనివల్ల మీ దరఖాస్తులు తిరస్కరణకు గురయ్యే ప్రమాదం ఉంటుంది.

**సాంకేతిక సమస్యలపై..**

దరఖాస్తు ఫారాల్లో బ్యాంక్/డీమ్యాట్ ఖాతాలు, ఇతరత్రా వివరాలను తప్పుగా పేర్కొనవద్దు. ఒకటికి రెండుసార్లు పరిశీలించి సరైన వివరాలనే ఇవ్వాలి. లేదంటే మీ అప్లికేషన్లు తిరస్కరణకు గురవుతాయి. ఐపీవోల్లో చాలావరకు బిడ్లు ఇలానే పోతుంటాయి.

**మాతృ సంస్థలకు మద్దతుగా**

మాతృ సంస్థల్లో మీకు షేర్లున్నట్టైతే వాటి అనుబంధ కంపెనీలు ఐపీవోలకు వచ్చినప్పుడు తప్పక దరఖాస్తు చేసుకోండి. మీ విశ్వసనీయత, దీర్ఘకాలిక అంకితభావం కారణంగా షేర్ల కేటాయింపుల్లో మీకు తొలి ప్రాధాన్యత దక్కగలదు. ఉదాహరణకు ఆర్ఐఎల్‌లో మీకు షేర్లున్నట్టైతే ఆ సంస్థకు అనుబంధంగా ఉన్న రిలయన్స్ జియో, రిలయన్స్ ఫ్రెష్, రిలయన్స్ జ్యుయెల్లర్స్ సంస్థలు ఐపీవోలకు వస్తే వాటి కోసం దరఖాస్తు చేసుకున్నప్పుడు మీకు మొదటి ప్రాధాన్యత ఉంటుంది.

**చివరగా..**

ప్రస్తుతం ఐపీవో మార్కెట్ సందడిగా ఉన్నది. అనేక రంగాల్లోని కంపెనీలు, స్టార్టప్‌లు నిధుల సమీకరణ కోసం పబ్లిక్ ఇష్యూకు వస్తున్నాయి. కాబట్టి ఈక్విటీ మార్కెట్లలో మదుపుపై ఆసక్తి ఉన్నవారు పెద్దపెద్ద సంస్థలను కాకుండా.. చిన్నచిన్న సంస్థలను ఎంచుకొంటే లాభదాయకం. నష్టాలు వాటిల్లినా పెద్దగా అవి మన పెట్టుబడులకున్న అవకాశాల్ని దెబ్బతీయవు.

**గరిష్ఠ ధరకే బిడ్డింగ్**

ఐపీవోల్లో షేర్ల ధరల శ్రేణిని గమనించే ఉంటారు. రూ.70–75, రూ.150–160, రూ.500–515 ఇలా రకరకాల బ్యాండ్లలో ఈ ధరలను ప్రకటిస్తారు. ఇందులో మీరు గరిష్ఠ ధరలకు బిడ్డింగ్ చేసినప్పుడే మీకు షేర్లను దక్కించుకోవడానికి ఎక్కువ అవకాశాలుంటాయి. ఉదాహరణకు ఐపీవో ప్రైస్ బ్యాండ్ రూ.92–97 మధ్య ఉన్నది. అప్పుడు రూ.97కు షేర్లను కొంటామని మీరు బిడ్లను దాఖలు చేయాలి. తొలి ప్రాధాన్యతగా మిమ్మల్ని పరిగణిస్తారు.

**ఒక్క లాట్‌కే దరఖాస్తు**

ఐపీవోలో అలాట్‌మెంట్ దక్కాలంటే సింగిల్ లాట్‌కే దరఖాస్తు చేసుకోవడం ఉత్తమం. అప్పుడే మీకున్న అవకాశాలు పెరుగుతాయి. సాధారణంగా చిన్న రిటైల్ మదుపరులను ప్రోత్సహించడానికి అలాట్‌మెంట్లలో వారికి తగిన ప్రాధాన్యాన్నిస్తారు. కనుక ఒక్క లాట్‌లోనే దరఖాస్తు చేసుకున్నవారికి ప్రయోజనం ఉంటుంది. ఒక్కో లాట్‌లో సాధారణంగా 100 షేర్లుంటాయి.

## ఐదేళ్లలో లక్షను 96 లక్షలు చేసిన స్టాక్.. ఇన్వెస్టర్లకు కాసుల వర్షం

**న్యూఢిల్లీ– నవభూమి:** స్టాక్ మార్కెట్లో( అప్పుడప్పుడు పలు కంపెనీల షేర్ల ధరలు భారీగా పెరిగిపోతాయి. దీంతో ఆయా కంపెనీలలో పెట్టుబడులు చేసిన పెట్టుబడిదారులకు పెద్ద ఎత్తున లాభాలు వస్తాయి. ఇక్కడ కూడా అచ్చం అలాగే జరిగింది. %ూఱఅషaఅశీఎ ాూస్త్రతీశీ ×అబరబతీఱవం% కంపెనీ స్టాక్ ధర అమాంతం పుంజుకుంది. %దీూజు% డేటా ప్రకారం 5 సంవత్సరాల క్రితం సెప్టెంబర్ 20, 2019న ఈ కంపెనీ షేరు ధర రూ. 8.05. కానీ ప్రస్తుతం సెప్టెంబర్ 23న సోమవారం ఈ షేరు రూ.772కు చేరుకుంది. ఈ విధంగా గత 5 సంవత్సరాలలో ఈ షేరు ధర ఏకంగా 9500 శాతం పెరగడం విశేషం.అంటే ఈ లెక్కన చూస్తే 5 ఏళ్ల క్రితం ఈ కంపెనీలో లక్ష రూపాయలు పెట్టుబడి పెట్టి విక్రయించకుండా ఉంటే, ఇప్పుడు 96 లక్షలు వచ్చాయని చెప్పవచ్చు. ఎందుకంటే షేర్ 9500% బంపర్ రాబడిని ఇచ్చింది. రూ.10,000 ఇన్వెస్ట్ చేసి విక్రయించకుండా ఉంటే, ఆ మొత్తం రూ.9,60,000 అయ్యేవి.అదేవిధంగా రూ.50,000 పెట్టుబడి చేస్తే రూ.48 లక్షలు వచ్చేవి. ఈ కంపెనీ షేర్లు దీర్ఘకాలంలో ఇన్వెస్టర్లకు బలమైన రాబడులను అందించాయి. గత ఆరు నెలల్లో ఈ స్టాక్ దాదాపు 155 శాతం మల్టీబ్యాగర్ రాబడిని ఇచ్చింది. ఏడాది వ్యవధిలో స్టాక్ దాదాపు 180 శాతం పెరిగింది.

ఏప్రిల్–జూన్ 2024 త్రైమాసికంలో కార్యకలాపాల ద్వారా పిక్కాడిలీ ఆగ్రో ఇండస్ట్రీస్ ఏకీకృత ఆదాయం వార్షిక ప్రాతిపదికన రూ. 208.28 కోట్లకు తగ్గింది. త్రైమాసికంలో కన్సాలిడేటెడ్ నికర లాభం ఏడాది ప్రాతిపదికన రూ.14 కోట్లకు పెరిగింది. రూ. 189.30 కోట్లకు ఖర్చులు తగ్గాయి. ఈ కంపెనీ మార్కెట్ క్యాప్ దాదాపు రూ.7300 కోట్లు. షేరు ముఖ విలువ రూ.10. ప్రమోటర్లు జూన్ 2024 చివరి వరకు కంపెనీలో 70.97 శాతం వాటాను కలిగి ఉన్నారు. 2 సంవత్సరాలలో రాబడి 1918 శాతం.1953లో మద్యం పంపిణీ వ్యాపారంలో స్థాపించబడింది.

# వర్చువల్ మేళా ద్వారా సంబరాలలో పాల్గొనండి

**బెంగళూరు 2024: నవభూమి:** భారతదేశంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న అత్యంత విలువైన ప్లాట్ ఫారమ్ ఫ్లిప్ కార్ట్ షాపింగ్ వాతావరణాన్ని గ్రాండ్ Shopsy మేళాగా ప్రారంభిస్తూ పండుగ సంబరాలకు సన్నద్ధమవుతోంది. సాంప్రదా య భారతీయ వేడుకల సారాన్ని సంగ్రహించి, అసమానమైన షాపింగ్ అనుభవాన్ని అందిస్తూ, Shopsy ప్లాట్ ఫారాన్ని శక్తివంతమైన వర్చువల్ మేళాగా మారుస్తుంది.

నాణ్యత, వైవిధ్యాలపై దృష్టి సారించిన గ్రాండ్ Shopsy మేళా ఈ సంవత్సరంలో అతిపెద్ద షాపింగ్ వేడుకలలో ఒకటిగా అవతరిస్తుందని, వినియోగదారులకు పండుగ సీజన్ కోసం అవసరమైన ప్రతీ వస్తువును సరసమైన ధరలకు అందించే వీలు కల్పిస్తుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరికీ ఏదో ఒకటి అందిస్తూ రూ. 199/– లోపు 50 లక్షల ఉత్పత్తుల విస్తృతమైన ఎంపిక ఉంటుంది. ఈ సంవత్సరం, ఫ్యాషన్, బ్యూటీ, హెూమ్, మొబైల్స్ లార్జ్ ఎలక్ట్రానిక్స్ లలో 150 కేటగిరీలకు తన ఆఫర్లను విస్తరిస్తోంది, ఇది గత సంవత్సరపు 60 కంటే రెట్టింపు అధికం. పండుగ సమయంలో కుటుంబాల విభిన్న అవసరాలను తీర్చడానికి కుటుంబంలోని ప్రతి ఒక్కరికీ ఉత్తమమైన విలువ శ్రేణిని అందించడానికి Shopsy నిబద్ధతను ఈ విస్తరణ ప్రతిబింబిస్తుంది. సాంప్రదాయ మేళాలలో, ముఖ్యంగా టైర్ 2 నగరాల్లో వెలుపల వారి ఉత్సాహం ఆసక్తులను అర్థం చేసుకుంటూ, %హాప్తశీజూంఎ% ఈ డిజిటల్ ఫెయిర్ ను ఆలోచనాత్మకంగా నిర్వహిస్తోంది, సరికొత్త, పండుగ ఎంపికలు అద్భుతమైన డీల్ లతో కూడిన ప్రత్యేకమైన ఆకర్షణీయమైన షాపింగ్ అనుభవాన్ని వినియోగదారులకు అందిస్తోంది. ఈ సంవత్సరం అతిపెద్ద అమ్మకం గురించి Shopsy బిజినెస్ హెడ్ ప్రత్యూషా అగర్వాల్ మాట్లాడుతూ, "గ్రాండ్ Shopsy మేళా గతంలో కంటే పెద్దదిగా, ఇంకాస్త మెరుగ్గా వన్ స్టాప్ మేళాగా తిరిగి వస్తోంది. పండుగ సీజన్ కోసం సిద్ధం కావాల్సిన అన్ని వర్గాల భారత్ ఇ–షాపర్లకు విలువైన ఉత్పత్తులను అందిస్తోంది. ఈ సారి ఇది కేవలం ఒక షాపింగ్ కార్యక్రమమే కాదుబీ ఇది భారత్ అతి పెద్ద మేళా – ఈ గ్రాండ్ Shopsy మేళా బీ ఇది సాంప్రదాయ భారతీయ మేళా సారాంశాన్ని ప్రతి లోగిలి హృదయంలోకి తీసుకువచ్చే ఒక శక్తివంతమైన వేడుక. కుటుంబంలోని ప్రతి ఒక్కరి కోసం, పండుగ నిత్యావసరాల నుండి రోజువారీ డీల్ ల వరకు, గ్రాండ్ Shopsy మేళా మా వినియోగదారులకు వారి వాలెట్ పరిమితిలో గరిష్ట పరిమాణంలో పండుగ సమృద్ధిని అందించడానికి ప్రయత్నిస్తుంది. వర్చువల్ ప్రపంచంలో మా వినియోగదారులకు ఈ ఉత్సవ షాపింగ్ అనుభవాన్ని అందించడానికి మేము సంతోషిస్తున్నాము, వైవిధ్యం, నాణ్యత సరసమైన ధరలను ప్రధాన అంశంగా ఉంచుతాము."

**మేళా–ప్రేమికులకు ఒక లీనమయ్యే అనుభవం**

అసాధారణమైన ఆఫర్ లకు మించి, Shopsy తన యాప్ వెబ్ సైట్ లో గంటలవారీ డీల్ లు, 'ట్రెజర్ హంట్ ', 'అంచనా వేయండి గెలవండి ', 'ఝట్ పట్ డీల్ లు', 'లూట్ అవర్స్' ఉత్తేజకరమైన పోటీలతో సహా ఆకర్షణీయమైన కార్యకలాపాలను అందిస్తుంది. 'అంచనా వేయండి గెలుచుకోండి గేమ్ ' సమయంలో 500 లక్కీ విజేతలు ఉచిత ఉత్పత్తులను గెలుచుకుంటారు 100 లక్కీ విజేతలు 1 లక్ష విలువైన గ్రాండ్ బహుమతులను గెలుచుకుంటారు. Shopsy యాప్ మెరుగైన చెల్లింపు అనుభవంతో, షాపింగ్ ప్రయాణంలో మేళా అంశాలను పొందుపరచడంతో పాటు సున్నితమైన అనుభవాన్ని అందిస్తుంది.

**తిరుగులేని ఆఫర్‌లు**

మునుపెన్నడూ లేని విధంగా ఉత్పత్తుల విస్తృత ఎంపిక ఆకర్షణీయమైన ధరలతో, గ్రాండ్ మేళా భారతదేశం అంతటా వస్తువులు వాటి విలువ ఆధారంగా చూసే వినియోగదారులకు అనువైన షాపింగ్ కార్యక్రమంగా ప్రసిద్ధి చెందనుంది. ఝట్ పట్ డీల్ లు వంటి పరిమిత కాల డీల్ లు తక్కువ లో తక్కువగా రూ .1/– నుండి ప్రారంభమవుతాయి పరిమిత సమయం వరకు రోజుకు రెండుసార్లు లైవ్ లో ఉంటాయి. ఇతర డీల్ లలో లెర్నింగ్ ట్యాబ్ లు, సీసాలు, ఛాపర్ లు పోస్టర్ లు రూ. 19/– నుండి, పాశ్చాత్య సాంప్రదాయ చెవిపోగులు రూ. 25/– నుండి, జ్యువెలరీ సెట్లు రూ. 79/–నుండి, నెక్ బ్యాండ్ లు రూ. 119/–నుండి ప్రారంభం అవుతాయి. ఫ్యాషన్ (జాతి దుస్తులు), ఎలక్ట్రానిక్స్ మొబైల్సు గృహ అవసరాలు ఈ సీజన్ లో అగ్ర స్థాయి ఎంపికలలో ఉన్నాయని Shopsy పరిశోధన సూచిస్తుంది. ప్లాట్ ఫారముకు కొత్తగా వచ్చిన వినియోగదారుల కోసం ఆఫర్ లు ఉంటాయి.

**అమ్మకందారులకు బలాన్ని ఇస్తూ**

పండుగ సీజన్ డిమాండ్ కోసం అమ్మకందారుల విశ్వాసానికి సంసిద్ధతకు Shopsy భరోసా ఇస్తుంది. సాధారణంగా, అమ్మకందారులు ఈ సమయంలో అమ్మకాలలో భారీ వృద్ధిని చూస్తున్నందున, బలమైన సరఫరా శ్రేణి మద్దతుతో తగినంత జాబితాను కలిగి ఉండటం వారికి తప్పనిసరి. Shopsy దేశంలోని ప్రతి మూలలో విక్రేత ఈవెంట్ లను నిర్వహిస్తోంది, వినియోగదారులకు నాణ్యత విలువను అందించడంపై దృష్టి సారించి, పండుగ సీజన్ కోసం విక్రేతలను సిద్ధం చేయడానికి ఊతం ఇవ్వడానికి క్రమంగా వర్క్ షాప్ లను నిర్వహిస్తోంది. అమ్మకందారులపై కఠినమైన ప్రమాణాలను అమలు చేయడం, ఖచ్చితత్వం కోసం ఉత్పత్తి జాబితాలను ధృవీకరించడం కస్టమర్ ఫీడ్ బ్యాక్ ను దాని నాణ్యత హామీ ప్రక్రియలలో ఏకీకృతం చేయడం ద్వారా, ప్రతి కొనుగోలు విలువ నాణ్యత పట్ల దాని నిబద్ధతను ప్రతిబింబిస్తుందని నిర్ధారించడానికి Shopsy ప్లాట్ ఫారములో గణనీయమైన పురోగతి సాధించింది. భారతదేశం అంతటా తమ ఉనికిని పెంచుకోవాలని చూసే అమ్మకందారులకు Shopsy మార్కెట్ ప్లేస్ మోడల్ వల్ల భారీ ప్రయోజనం.

**సారా అలీ ఖాన్ తో పండుగలు జరుపుకోవడం**

ఈ ప్రత్యేక సందర్భాన్ని పురస్కరించుకుని, Shopsy సారా అలీ ఖాన్ తో వాణిజ్య ప్రకటనను ప్రారంభించింది, ఈ ప్రకటనలో మేళా సెట్టింగ్ లో ఆమె Shopsy నుండి ఫ్యాషన్ బ్యాగ్ ల నుండి అధునాతన సన్ గ్లాసెస్ వరకు ఉత్తమమైన డీల్ లను ఎంచుకుంటూ కనిపిస్తుంది.

## ఫీథర్ పింక్ కలర్‌లో ఒప్పో కే12ఎక్స్ 5జీ.. 27 నుంచి సేల్స్ షురూ..!




**న్యూఢిల్లీ– నవభూమి:** ప్రముఖ స్మార్ట్ ఫోన్ల తయారీ సంస్థ ఒప్పో తన ఒప్పో కే12ఎక్స్ 5జీ ఫోన్ కొత్తగా ఫీథర్ పింక్ కలర్ ఆప్షన్‌లో మార్కెట్లో ఆవిష్కరించింది. ఇంతకుముందు రెండు నెలల క్రితమే భారత్ మార్కెట్లో ఈ ఫోన్ ఎంటరైంది. తాజాగా ఫ్లిప్ కార్ట్ బిగ్ బిలియన్ డేస్ సేల్ 2024 సందర్భంగా ఫీథర్ పింక్ కలర్ ఆప్షన్‌తో వస్తున్నది. ఈ నెల 26 నుంచి సేల్స్ ప్రారంభం అవుతాయి. మీడియాటెక్ డైమెన్సిటీ 6300 ఎస్వోసీ ప్రాసెసర్ పై పని చేస్తుంది. మిలిటరీ –గ్రేడ్ ఎంఐఎల్ ఎస్టీడీ–810హెచ్ డ్యూరబిలిటీ ఉంటుంది.

ఒప్పో కే12ఎక్స్ 5జీ ఫోన్ 6జీబీ ర్యామ్ విత్ 128 జీబీ స్టోరేజీ వేరియంట్ రూ.12,999 పలుకుతుంది. బిగ్ బిలియన్ డేస్ సేల్ సందర్భంగా (సెప్టెంబర్ 27 నుంచి అక్టోబర్ 6) వరకు రూ.2000 డిస్కౌంట్ ధరతో రూ.10,999లకే సొంతం చేసుకోవచ్చు. ఫ్లిప్ కార్ట్ ప్లస్ కస్టమర్లు ఈ నెల 26 నుంచే ఈ ఫోన్ కొనుగోలు చేయొచ్చు. జూలైలో ఆవిష్కరించిన ఒప్పో కే12ఎక్స్ 5జీ ఫోన్ బ్రీజ్ బ్లూ, మిడ్ నైట్ వయోలెట్ రంగుల్లో లభిస్తుంది.ఒప్పో కే12ఎక్స్ 5జీ ఫోన్ ఆండ్రాయిడ్ 14 బేస్డ్ కలర్ ఓఎస్ వర్షన్‌పై పని చేస్తుంది. 120 హెర్ట్జ్ రీఫ్రెష్ రేటుతోపాటు 6.67 అంగుళాల హెచ్డీ+ (720ఐ1604 పిక్సెల్స్) ఎల్సీడీ స్క్రీన్ కలిగి ఉంటుంది. 6ఎన్ఎం మీడియాటెక్ డైమెన్సిటీ 6300 ప్రాసెసర్, 8 జీబీ ర్యామ్ విత్ 256 జీబీ స్టోరేజీ వరకూ కలిగి ఉంటాయి. 32–మెగా పిక్సెల్ సెన్సర్ మెయిన్ కెమెరాతోపాటు 2–మెగా పిక్సెల్ సెన్సర్, సెల్ఫీలూ వీడియో కాల్స్ కోసం 8–మెగా పిక్సెల్ సెన్సర్ కెమెరా ఉంటాయి. 45 వాట్ల సూపర్ వూక్ చార్జింగ్ మద్దతుతో 5100 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీతో వస్తోంది.

## బడ్జెట్ ధరకే శాంసంగ్ గెలాక్సీ ఎం55ఎస్ 5జీ.. ఇవీ స్పెషిఫికేషన్స్..!



**న్యూఢిల్లీ– నవభూమి:** M55s 5G దక్షిణ కొరియా ఎలక్ట్రానిక్ దిగ్గజం శాంసంగ్ ) తన శాంసంగ్ గెలాక్సీ ఎం55ఎస్ 5జీ ఫోన్‌ను సోమవారం భారత్ మార్కెట్లో ఆవిష్కరించింది. 50–మెగా పిక్సెల్ ట్రిపుల్ రేర్ కెమెరా, 50–మెగా పిక్సెల్ సెల్ఫీ కెమెరాతోపాటు స్నాప్ డ్రాగన్ 7 జెన్ 1 చిప్ సెట్ తో వస్తోంది. 45వాట్ల ఫాస్ట్ చార్జింగ్ మద్దతుతో 5000 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీతో అందుబాటులో ఉంటుంది. డ్యుయల్ టెక్చర్ ఫినిష్ కోసం రేర్ ప్యానెల్ మీద ఫుషన్ డిజైన్ ఉంటుంది. శాంసంగ్ గెలాక్సీ ఎం55ఎస్ 5జీ ఫోన్ రూ.19,999లకు లభిస్తుంది. అమెజాన్, శాంసంగ్ ఇండియా వెబ్ సైట్, సెలెక్టెడ్ ఆఫ్ లైన్ రిటైల్ స్టోర్లలో ఈ నెల 26 నుంచి సేల్స్ ప్రారంభం అవుతాయి. రూ.2,000 బ్యాంక్ డిస్కౌంట్ లభిస్తుంది. కోరల్ గ్రీన్, థండర్ బ్లాక్ రంగుల్లో అందుబాటులో ఉంటుంది.

శాంసంగ్ గెలాక్సీ ఎం55ఎస్ 5జీ ఫోన్ 120 హెర్ట్జ్ రీఫ్రెష్ రేటుతోపాటు 6.7 అంగుళాల ఫుల్ హెచ్డీ+ ఎస్ అమోలెడ్ స్క్రీన్, 1000 నిట్స్ పీక్ బ్రైట్ నెస్ కలిగి ఉంటుంది. స్నాప్ డ్రాగన్ 7 జెన్ 1 ఎస్వోసీ ప్రాసెసర్ పై పని చేస్తుంది. వర్చువల్ రామ్‌తోపాటు 16 జీబీ ర్యామ్, 256 జీబీ ఆన్ బోర్డ్ స్టోరేజీతో వస్తున్నది.శాంసంగ్ గెలాక్సీ ఎం55ఎస్ 5జీ ఫోన్ ఆప్టికల్ ఇమేజ్ స్టెబిలైజేషన్ (ఓఐఎస్) మద్దతుతో 50–మెగా పిక్సెల్ ప్రైమరీ సెన్సర్ కెమెరా, 8–మెగా పిక్సెల్ సెన్సర్ విత్ ఆల్ట్రావైడ్ యాంగిల్ లెన్స్, 2–మెగా పిక్సెల్ మాక్రో లెన్స్ కెమెరాతోపాటు సెల్ఫీలూ వీడియో కాల్స్ కోసం 50–మెగా పిక్సెల్ సెన్సర్ కెమెరా ఉంటాయి. ఒకేసారి బ్యాక్, ఫ్రంట్ కెమెరాలతో ఫోటోలు, వీడియోల రికార్డింగ్ చేయొచ్చు. 45వాట్ల వైర్డ్ ఫాస్ట్ చార్జింగ్ మద్దతుతో 5000 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీతో వస్తుంది. శాంసంగ్ నాక్స్ వాల్ట్ సెక్యూరిటీ, ఇన్ డిస్ ప్లే ఫింగర్ ప్రింట్ సెన్సర్ కలిగి ఉంటది.

## ఫైనాన్షియల్ గోల్స్ సాకారం కావాలంటే.. ఈ అడ్డంకులను అధిగమించాల్సిందే!



**న్యూఢిల్లీ– నవభూమి:** పతీ ఒక్కరికీ వారివారి ఆర్థిక లక్ష్యాల సాధనకు నగదే ప్రధానం. కానీ ఆ నగదు పొదుపు విషయంలో అనేక అడ్డంకులు వస్తున్నాయి. అందుకే పట్టుదల, క్రమశిక్షణ, సరైన వ్యూహాలుండాలి. అప్పుడే ఫైనాన్షియల్ గోల్స్ సాకారం కాగలవు. అసలు ఆర్థిక లక్ష్యాల సాధనను ఏవి పక్కదారి పట్టిస్తున్నాయో చూస్తే..

ఫైనాన్షియల్ గోల్స్ సాకారం కావాలంటే.. ఈ అడ్డంకులను అధిగమించాల్సిందే!

ప్రతీ ఒక్కరికీ వారివారి ఆర్థిక లక్ష్యాల సాధనకు నగదే ప్రధానం. కానీ ఆ నగదు పొదుపు విషయంలో అనేక అడ్డంకులు వస్తున్నాయి. అందుకే పట్టుదల, క్రమశిక్షణ, సరైన వ్యూహాలుండాలి. అప్పుడే ఫైనాన్షియల్ గోల్స్ సాకారం కాగలవు. అసలు ఆర్థిక లక్ష్యాల సాధనను ఏవి పక్కదారి పట్టిస్తున్నాయో చూస్తే..

**క్రమశిక్షణారాహిత్యం**

క్రమశిక్షణ లేకపోవడం వల్ల ఆర్థిక లక్ష్యాల సాధన జటిలంగా మారుతుంది. ఉదాహరణకు మార్కెట్‌లో కొత్త స్మార్ట్‌ఫోన్ కనిపించిందని, ఇప్పుడున్న ఫోన్ బాగున్నా కొనేయడం అక్షరాలా దుబారానే. అలాగే అనవసరపు టూర్లతోనూ లేనిపోని ఖర్చే. ఇలాంటివన్నీ చాపకింద నీరులా మీ ఆర్థిక లక్ష్యాలను దెబ్బతీస్తాయని మరువద్దు.

**ద్రవ్యోల్బణం**

ద్రవ్యోల్బణాన్ని దృష్టిలో పెట్టుకొని మన ఆదాయాలను పెంచుకుంటూపోవాలి. లేకపోతే మన సంపాదన, పొదుపును పెరిగే ధరలు మింగేస్తాయి. అది పిల్లల చదువుకయ్యే ఖర్చులు కావచ్చు లేదా మనం కొనాలనుకునే ఇల్లు కావచ్చు ఏదైనాసరే రోజులు గడుస్తున్నకొద్దీ మరింత ఎక్కువగా నగదును పెట్టాల్సి వస్తుందని మరువద్దు.

**అత్యవసరాలు**

జీవితంలో ఎప్పుడు ఏం జరుగుతుందో ఊహించలేం. ముఖ్యంగా వైద్యవసరాలు ఎలా ఉంటాయో కూడా తెలియదు. అనుకోని ఆరోగ్య సమస్యలతో కూడా ఆర్థిక లక్ష్యాలు దెబ్బతింటాయి.

**మార్కెట్ ఒడిదొడుకులు**

మార్కెట్‌లో నెలకొనే ఒడిదొడుకులు కూడా ఆర్థిక లక్ష్యాలకు ఆటంకమే. పెట్టిన పెట్టుబడుల్లో రాబడులు తగ్గి అనుకున్న స్థాయిలో నగదు సమీకరణలు కష్టమవుతాయి. కాబట్టి మన చేతిలో లేనివాటికి మనం ఏమీ చేయలేం. ఉన్నవాటికైనా జాగ్రత్తతో ముందుకెళ్తే అనుకున్నది సాధించవచ్చు.

## నోకియా, ఎరిక్సన్, సామ్‌సంగ్‌లకు వొడాఫోన్ ఐడియా 30,000 కోట్ల ఆర్డర్

**న్యూఢిల్లీ–నవభూమి:** పీకల్లోతు ఆర్థిక కష్టాల్లో ఉన్న వొడాఫోన్ ఐడియా మరోసారి భారత టెలికాం మార్కెట్లో తన అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు రెడీ అవుతోంది. ఇందుకు పెద్దఎత్తున తన 4జీ సేవలను విస్తరించడంతో పాటు 5జీ సేవల ప్రారంభానికీ సిద్ధమవుతోంది . ఇందుకు అవసరమైన నెట్‌వర్క్ యంత్రపరికరాల కొనుగోలు కోసం నోకియా, ఎరిక్సన్, సామ్‌సంగ్ కంపెనీలకు 360 కోట్ల డాలర్ల (సుమారు రూ.30,000 కోట్లు) విలువైన కాంట్రాక్టు ఇచ్చింది. ఈ కంపెనీలు ఈ పరికరాల సరఫరా వచ్చే నెల నుంచే ప్రారంభిస్తాయి. 4జీ, 5జీ టెలికాం సేవల ద్వారా రిలయన్స్ జియో, ఎయిర్‌టెల్ కంపెనీలతో దీటుగా పోటీపడవచ్చని వొడాఫోన్ ఐడియా భావిస్తోంది.

## దేవి శరన్నవరాత్రులు.. వాహనాలకు భారీగా డిమాండ్..!



**న్యూఢిల్లీ– నవభూమి:** ఈ ఏడాది దసరా శరన్నవరాత్రుల సీజన్‌లో వాహనాల విక్రయాలు భారీగా పెరగనున్నాయని కంపెనీలు అంచనా వేస్తున్నాయి. ఈ ఏడాది దేవీ శరన్నవరాత్రుల రోజుల్లో దాదాపు 4వేల వాహనాలు డెలివరీ కనున్నాయి. వీటి విలువ రూ.400 కోట్ల వరకు ఉంటుందని అంచనా. గతేడాదితో పోలిస్తే ఈ ఏడాది వాహనాల డెలివరీ భారీగా పెరగనున్నట్లు సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. గతేడాది ఈ కాలంలో 3400 వాహనాలు డెలివరీ అయ్యాయి. డీలర్ల నివేదిక ప్రకారం.. ఈ సారి 1800 ఫోర్ వీలర్స్, 2200 ద్విచక్ర వాహనాలు డెలివరీ అయ్యే అవకాశం ఉందని అంచనా. వాస్తవానికి హిందువులు దేవి శరన్నవరాత్రులను శుభప్రదమైనవిగా భావిస్తారు. చాలామంది వాహనాలను కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపుతుంటారు. ఇప్పటికే పలువురు వాహనాల కోసం అడ్వాన్స్ బుకింగ్ సైతం చేసుకుంటున్నారు. ఈ సారి నవరాత్రులతో పాటు ధన్‌తేరస్, దీపావళితో సహా ఇతర పండుగల సీజన్‌లో భారీగా వ్యాపారం జరుగుతుందని అంచనా. లగ్జరీ వాహనాల బుకింగ్స్ సైతం పెద్ద ఎత్తున జరిగాయి.50 లక్షలకుపైగా విలువైన 500 వాహనాలు బుక్ అయ్యాయి. గతేడాది ఇలాంటి వాహనాలు 361 మాత్రమే అడ్వాన్స్ బుకింగ్ చేసుకున్నారు. వాహనాల రిజిస్ట్రేషన్‌తో రవాణా శాఖకు ఆదాయం సైతం పెరగనున్నది. మహీంద్రా కంపెనీ జనరల్ మేనేజర్ సంతోఖ్ సింగ్ మాట్లాడుతూ.. ఈ ఏడాది వాహనాలు తొలి నుంచి ఎక్కువగానే విక్రయించినట్లు తెలిపారు. ఈ క్రమంలో నవరాత్రుల్లోనూ భారీగానే అమ్మకాలు ఉంటాయని ఆశాభావం వ్యక్తం చేశారు. అదే సమయంలో ఎక్కువ మంది కొత్త మోడల్స్‌కి ప్రాధాన్యం ఇస్తున్నారని టాటా మోటార్స్ వీరేంద్ర సింగ్ తెలిపారు. ఈ సారి హైబ్రిడ్ వాహనాల బుకింగ్‌లో భారీ పెరుగుదల కనిపిస్తుందని.. దీనికి కారణం 100శాతం పన్ను మినహాయింపేనని అంచనా వేస్తున్నారు. ఇప్పటి వరకు దాదాపు 400 హైబ్రిడ్ వాహనాలు బుక్ అయ్యాయి. ఇందులో ఎలక్ట్రిక్ వాహనాలకు సైతం డిమాండ్ ఉంటుందని పేర్కొంటున్నారు. ఈవీ వాహనాల తయారీలో కంపెనీలకు ఈ ఏడాది ఇబ్బంది లేదని.. సెమీకండక్టర్ల లభ్యత పెరిగిందని సంబంధిత వర్గాలు తెలిపాయి. దాంతో వాహనాలు సకాలంలో డెలివరీ అయ్యే అవకాశం ఉంటుందని వివరించారు. ఇక 2021లో 1,245 వాహనాలు, 2022లో 1475, 2023లో 3400 వాహనాలు డెలివరీలు కాగా.. 2024లో 4వేల వాహనాలు డెలివరీలు అయ్యే అవకాశం ఉందని అంచనా.

## పెరిగిన ధరలకు బ్రేక్.. స్వల్పంగా తగ్గిన బంగారం, వెండి



**న్యూఢిల్లీ– నవభూమి:** దేశంలో గత రెండు రోజులుగా పెరిగిన బంగారం వెండి ధలరకు బ్రేక్ పడింది. ఈ నేపథ్యంలో నేడు (సెప్టెంబర్ 23, 2024)న ఈ రేట్లు స్వల్పంగా తగ్గుముఖం పట్టాయి. దీంతో 10 గ్రాముల బంగారం ధర రూ. 10 తగ్గగా, కేజీ వెండి రేటు రూ. 100 తగ్గింది. ఈ క్రమంలో ఉదయం 6.25 గంటల నాటికి హైదరాబాద్, విజయవాడలో 24 క్యారెట్ల గోల్డ్ ధర 10 గ్రాములకు రూ. 75,920కి చేరగా, 10 గ్రాముల 22 క్యారెట్ల పసిడి ధర రూ. 69,590కి చేరుకుంది.ఇక ఢిల్లీలో 24 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములకు రూ. 76,070కి చేరుకోగా, 22 క్యారెట్ల పుత్తడి ధర 10 గ్రాములకు రూ. 69,740కి చేరింది.




## పుణె విమానాశ్రయానికి 'సంత్ తుకారాం మహరాజ్' పేరు

**న్యూఢిల్లీ- నవభూమి:** విమానాశ్రయం పేరు మార్పుతో సహా సోమవారం నాడు జరిగిన మంత్రివర్గ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నట్టు మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే మీడియాతో మాట్లాడుతూ చెప్పారు. పుణె విమానాశ్రయానికి 'సంత్ తుకారాం మహరాజ్' పేరుముంబై: పుణె లోని లెహగావ్ విమానాశ్రయం పేరు మారనుంది. దీనికి 'జగద్గురు సంత్ తుకారాం మహారాజ్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్'గా పేరు మారుస్తూ మహారాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. విమానాశ్రయం పేరు మార్పుతో సహా సోమవారంనాడు జరిగిన మంత్రివర్గ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నట్టు మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే మీడియాతో మాట్లాడుతూ చెప్పారు. ఓబీసీ జాబితాలో మూడు కుంబి ఉప-కులాలను చేర్చాలనే మరో కీలక నిర్ణయాన్ని కూడా మంత్రివర్గం తీసుకున్నట్టు సీఎం చెప్పారు. రూ.1,484 కోట్లతో శిరూర్ నుంచి ఛత్రపతి శంభాజినగర్ గ్రీన్‌ఫీల్డ్ ప్రాజెక్టుకు మంత్రివర్గం ఆమోదం తెలిపిందన్నారు. పన్ను చెల్లింపుదారుల ప్రయోజనాలను పరిరక్షించే జీఎస్‌టీ యాక్ట్‌కు సవరణలు చేయడం, సకల సదుపాయాలతో స్పోర్ట్ ఫెసిలిటీ ఏర్పాటుకు క్రికెటర్ అజింక్య రహానేకు బాంద్రాలో స్థలం కేటాయించాలని కూడా మంత్రివర్గం నిర్ణయించినట్టు ఏక్‌నాథ్ షిండే చెప్పారు.

# హమాస్ చీఫ్‌నూ లేపేసిన ఇజ్రాయెల్?



**న్యూఢిల్లీ- నవభూమి:** సరిగ్గా గత ఏడాది అక్టోబరు 7న జరిగింది ఇజ్రాయెల్ పై హమాస్ దాడి. భయంకరమైన నాటి దాడితో ప్రపంచమే దిగ్భ్రాంతి చెందింది. అత్యంత అలర్ట్ గా ఉండే ఇజ్రాయెల్ కూడా ఇంతటి దాడికి గురవుతుందా? అని ఆశ్చర్యపోయారు. ఇది జరిగి ఏడాది అవుతున్నప్పటికీ నాటి ఘటనలను తలచుకుంటే ఒళ్లు గగుర్పొడుస్తోంది. ఇంతటి భీకర దాడికి పాల్పడిన హమాస్ పై ఏడాది నుంచి ఇజ్రాయెల్ యుద్ధం చేస్తోంది. హమాస్ ను దాదాపు కుదేలు చేసినా.. హెజ్బొల్లా, ఇరాన్ నుంచి ముప్పు పొంచి ఉంది. ఇలాంటి సమయంలో ఇజ్రాయెల్ మాస్టర్ స్ట్రోక్ ఇచ్చింది. మొన్న హనియా.. హమాస్ భయంకర ఉగ్ర సంస్థ. అలాంటి సంస్థకు నంబర్ 2 ఇస్మాయిల్ హనియా. గత నెలలో అతడిని ఇరాన్ లో హతమార్చింది ఇజ్రాయెల్. బయటకు తెలియకపోయినా.. ఈ హత్య జరిగిన తీరుతో ఈ పని ఇజ్రాయెల్ దేనని స్పష్టమైంది. హనియాను హత్య చేసేందుకు ఇజ్రాయెల్ నిఘా విభాగం మొస్సాద్ ఇద్దరు ఇరాన్ ఏజెంట్లనూ నియమించుకున్నట్లు తేలింది. ఇరాన్ కొత్త అధ్యక్షుడి ప్రమాణ స్వీకారానికి హాజరైన హనియాను అతడు భవనంలోనే బాంబులు అమర్చి చంపేసింది అనే ఊహాగానాలు వచ్చాయి. వాస్తవానికి హనియా బస చేసింది ఇరాన్ రెవల్యూషనరీ గార్డ్స్ కార్ప్ (ఐఆర్జీసీ) గెస్ట్ హౌస్ లో కావడం గమనార్హం. ఇప్పుడు ఇతడి వంతు.. హమాస్ నంబర్ 2 తర్వాత ఇజ్రాయెల్ టార్గెట్ ఎవరు? అనేది పెద్ద ప్రశ్నగా మారింది. దానికి సమాధానం హమాస్ అధినేత యాహ్యా సిన్వార్. తాజాగా సిన్వార్ మృతి చెందినట్లు పెద్దఎత్తున ప్రచారం జరుగుతోంది. అయితే, ఎప్పటిగానే ఇజ్రాయెల్ దీనిపై నోరు మెదపడం లేదు. అక్టోబరు 7న ఇజ్రాయెల్ పై దాడికి రూపకర్త యాహ్యానే అని ఇజ్రాయెల్ గట్టి నమ్మకం. అయితే, చాలా రోజుల నుంచి అతడి నుంచి ఎలాంటి ప్రకటనలూ లేవు. దీంతోనే యాహ్యా బతికి లేడని చెబుతుతోంది. దీనిని బలపరిచే ఆధారాలు లేకున్నా.. ఇజ్రాయెల్ అనుమానిస్తుందంటేనే నమ్మాలి. ఇజ్రాయెల్ మీడియా మాత్రం సిన్వర్ చనిపోయాడనే చెబుతున్నాయి. ఈ మేరకు కథనాలు ఇస్తున్నాయి. ఇజ్రాయెల్ మిలటరీ ఇంటెలిజెన్స్ స్పందన కూడా అనుమానాస్పదంగానే ఉంది. సిన్వర్ చనిపోయాడని లీక్ లు ఇస్తూనే.. బలపరిచే ఆధారాలు దొరకలేదని అంటోంది. కాగా, హమాస్ ను ఇంతకాలం పోరాడేలా చేసింది అవి తవ్వుకున్న సొరంగాలే. అంతూ దరి లేని ఈ సొరంగాలు ఇజ్రాయెల్ కూ ఓ పట్టాన కొరుకుడు పడలేదు. అయితే, వాటిని ఇజ్రాయెల్ ఇటీవల తీవ్రంగా దెబ్బతీసింది. ఇందులోనే సిన్వర్ కూడా ప్రాణాలు కోల్పోయినట్లు తెలుస్తోంది. సిన్వర్ ఉన్నట్లుగా భావిస్తున్న ప్రాంతాలు కూడా ఇందులో ఉన్నాయి. ఈ నేపథ్యంలో అతడు గాయపడ్డాడా? లేక ఉద్దేశపూర్వకంగానే దాక్కొని ఉంటున్నాడా అనేది అర్థం కావడం లేదు. కాగా, ఇజ్రాయెల్.. హెజ్బొల్లాను టార్గెట్ చేసుకుంటూనే హమాస్ కమాండర్ల ధైర్యాన్ని దెబ్బతీసేందుకు ప్రయత్నాలు సాగిస్తుందనే కథనాలు వస్తున్నాయి. హమాస్ ను లొంగదీసుకోవడానికి సిన్వర్ చనిపోయాడనే ప్రచారాన్ని తెరపైకి తెస్తున్నదనే అనుమానాలు ఉన్నాయి. వాస్తవానికి గత ఏడాది డిసెంబరులోనే సిన్వర్ మృతి చెందినట్లు వార్తలొచ్చాయి. అనుచరులకూ దొరకకుండా.. సిన్వర్ ఎప్పటికప్పుడు జాగ్రత్తలు పాటిస్తుంటాడు. ఇప్పుడు కూడా అతడు దాక్కోవడంలో భాగంగానే అనుచరులకు దూరంగా ఉన్నట్లు తేలింది. మరోవైపు ఇజ్రాయెల్ వాయుసేన సెంట్రల్ గాజాలో జరిపిన వైమానిక దాడిలో హమాస్ కమాండ్ కంట్రోల్ సెంటర్ దెబ్బతిన్నది. దీనిని ఖలీద్ ఇబ్న్ అల్ వాలీద్ పాఠశాలలో నిర్వహిస్తున్నట్లు ఇజ్రాయెల్ పేర్కొంటోంది.

## చాపకింద నీరులా మంకీపాక్స్.. భారత్‌లో మూడో కేసు నమోదు




**న్యూఢిల్లీ- నవభూమి:** ప్రపంచ దేశాల్లో కోరలు చాస్తున్న మంకీపాక్స్ (భారత్‌లోనూ విజృంభిస్తోంది. దేశంలో సోమవారం మూడో మంకీపాక్స్ కేసు నమోదు అయింది. దుబాయ్ నుంచి కేరళకు వచ్చిన వ్యక్తికి ఎంపాక్స్ లక్షణాలున్నట్లు అధికారులు గుర్తించారు. అనుమానంతో టెస్టులు చేయగా పాజిటివ్ వచ్చింది. అతనికి మంకీపాక్స్ గ్రేడ్-1 బి వైరస్ నిర్ధారణ అయింది. ఇప్పటికే పలు దేశాలను కలవరపెడుతున్న మంకీపాక్స్ (ఎంపాక్స్) కేసుల సంఖ్య భారత్‌లో క్రమంగా పెరుగుతోంది. కేసులు పెరుగుతున్న దృష్ట్యా కేంద్ర వైద్యారోగ్య శాఖ అప్రమత్తమైంది. విదేశాల నుంచి వచ్చే వారిలో ఎవరికైనా మంకీపాక్స్ లక్షణాలు కనబడితే వెంటనే తమకు సమాచారం ఇవ్వాలని కోరింది. భారత్‌లో సెప్టెంబర్ 9న తొలి కేసు, సెప్టెంబర్ 18న రెండు, సెప్టెంబర్ 23న మూడో కేసు నమోదైంది.

**మంకీపాక్స్ లక్షణాలు ఏంటి?**

మంకీపాక్స్ ఇన్‌ఫెక్షన్ సాధారణంగా 2-4 వారాల పాటు ఉంటుందని, సపోర్టివ్ మేనేజ్‌మెంట్‌తో రోగులు కోలుకుంటున్నారని ఆరోగ్య మంత్రిత్వ శాఖ సమావేశంలో వెల్లడైంది. అలైంగిక సంపర్కం, గాయపడిన వ్యక్తితో ప్రత్యక్ష సంబంధం లేదా సోకిన వ్యక్తి దుస్తులు లేదా బెడ్‌షీట్‌లను ఉపయోగించడం ఈ వ్యాధి సోకే అవకాశం ఉంటుంది. వాపు శోషరస కణుపులు జ్వరం చలిగా అనిపించడం కండరాల నొప్పి తలనొప్పి అలసట చికిత్స ఎలా ? చాలా సందర్భాలలో దానంతటదే తగ్గుతుంది. కానీ కొందరిలో ఇది తీవ్రంగా ఉంటుంది. ఇప్పటి వరకు ఈ వ్యాధికి వ్యాక్సిన్ లేదా సూచించిన మందులు లేవు. రోగికి అతని లక్షణాల ఆధారంగా మాత్రమే చికిత్స చేస్తారు. వైద్యులు యాంటీవైరల్ మందులు ఇవ్వడం ద్వారా వ్యాధిని నియంత్రిస్తారు.

## కంగనా రనౌత్‌కు కాంగ్రెస్ వార్నింగ్

**సిమ్లా: నవభూమి:** బీజేపీ ఫైర్‌బ్రాండ్‌గా తరచు వివాదాస్పద వ్యాఖ్యలతో ఇబ్బందుల్లో చిక్కుకుంటున్న ఆ పార్టీ మండి నియోజకవర్గం ఎంపీ కంగనా రనౌత్ ఈసారి కాంగ్రెస్ పార్టీ ఆగ్రహానికి గురైంది. కాంగ్రెస్ పాలిత హిమాచల్ ప్రదేశ్ ప్రభుత్వం రుణాలు తీసుకుని ఆ సొమ్మును సోనియాగాంధీకి సమర్పిస్తోందంటూ కంగన చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ మండిపడింది. ఈ ఆరోపణలను కంగన రుజువు చేయాలని, లేదంటే సోనియాగాంధీకి క్షమాపణ చెప్పాలని కాంగ్రెస్ సీనియర్ నేత, రాష్ట్ర మంత్రి విక్రమాదిత్య సింగ్ సవాలు విసిరారు. చేసిన ఆరోపణలకు రుజువులు చూపకుంటే పరువునష్టం దావా వేస్తామని హెచ్చరించారు. 'సోనియాగాంధీపై కంగనా చేసిన వ్యాఖ్యలు ఆమె తెలివితక్కువ తనాన్ని చాటుతున్నాయి. కనీసం ఒక్క రూపాయి అయినా దారి మళ్లించినట్టు కంగనా నిరూపించాలి. లేదంటే ఇలాంటి అనుచితమైన వ్యాఖ్యలు చేసినందుకు సోనియాగాంధీకి క్షమాపణ చెప్పాలి. లేదంటే మాత్రం పరువునష్టం కేసు వేస్తాం" అని విక్రమాదిత్య సింగ్ స్పష్టం చేశారు. కంగనా రనౌత్ తన 'ఎమర్జెన్సీ' సినిమాకు సెన్సార్ బోర్డు అనుమతి ఇవ్వడకపోవడంతో బాధలో ఉన్నందునే ఇలాంటి వ్యాఖ్యలు చేసి ఉండవచ్చని కూడా వ్యంగ్యోక్తులు గుప్పించారు.

## హర్యానాలో కాంగ్రెస్‌కు కొత్త తలనొప్పి..

### సీఎం రేసులో ఉన్నానంటూ బాంబు పేల్చిన సీనియర్ నేత



**న్యూఢిల్లీ-నవభూమి:** హర్యానాలో ఎన్నికల పోలింగ్ సమయం దగ్గరపడుతున్న కొద్దీ అక్కడి రాజకీయం మరింత వేడెక్కుతోంది. ప్రస్తుతం హర్యానా రాజకీయం మొత్తం కాంగ్రెస్ నాయకురాలు కుమారి సెల్జా చుట్టూ తిరుగుతోంది. అసెంబ్లీ ఎన్నికల ప్రచారానికి ఆమె దూరంగా ఉండటంతో రాజకీయాలు వేడెక్కాయి. తాను పార్టీ వైఖరిపై అసంతృప్తితో ఉన్నట్లు అంగీకరించిన ఆమె పార్టీ మారే ఉద్దేశం లేదని స్పష్టత ఇచ్చారు. బీఎస్పీ, బీజేపీ నుంచి వచ్చిన ఆఫర్లను తిరస్కరించారు. అదే సమయంలో తాను సీఎం రేసులో ఉన్నట్లు ప్రకటించారు. దీంతో ఇప్పటికే సీఎం కుర్చీపై ఆశలు పెట్టుకున్న సీనియర్ నేత భూపేంద్ర సింగ్ హుడాకు ఆమె షాక్ ఇచ్చినట్లైంది. హర్యానాలో అధికారంలోకి వస్తామని పూర్తి విశ్వాసంతో ఉన్న కాంగ్రెస్ అంతర్గత విభేధాలతో కొంత ఇబ్బందిపడుతున్నట్లు నాయకుల వైఖరి చూస్తుంటే అర్థమవుతోంది. సెల్జా సూచించన అభ్యర్థులకు టికెట్లు నిరాకరించడంపై ఆమె అసంతృప్తితో ఉన్నట్లు తెలుస్తోంది. సిర్సా ఎంపీగా ఉన్న కుమారి సెల్జా సెప్టెంబర్ 12 నుంచి పూర్తిగా సైలెంట్ మోడ్‌లో ఉన్నారు. కాంగ్రెస్ ఎన్నికల ప్రచారంలో ఆమె యాక్టివ్‌గా కనిపించడం లేదు. సోషల్ మీడియాలోనూ ఎక్కువగా కనిపించడంలేదు. ఈక్రమంలో పార్టీ మార్పుపై సెల్జా స్పందించారు. కాంగ్రెస్ పార్టీని వీడి ఇతర పార్టీలో చేరడంపై సెల్జా ఓ ఇంటర్వ్యూలో స్పందిస్తూ.. పార్టీలో కొన్ని పరిణామాలు జరుగుతుంటాయని.. అవన్నీ పార్టీ అంతర్గత విషయాలుగా చూడాల్సి ఉంటుందన్నారు. తన ప్రాణం పోయే వరకు కాంగ్రెస్‌ను వీడబోనని స్పష్టం చేశారు. హర్యానాలో బీజేపీ పతనమైందని, జాతీయ స్థాయిలోనూ ఆ పార్టీ బలహీనపడుతుందన్నారు. తాను ఎట్టి పరిస్థితుల్లోబ బీజేపీలో చేరేదిలేదని సెల్జా క్లారిటీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీలో తాను అసంతృప్తితో ఉన్నప్పటికీ ఆ విషయాలను బహిరంగంగా పంచుకోవడం తనకు ఇష్టం లేదన్నారు. ప్రజల అభిమానంతో కాంగ్రెస్ పార్టీ మరింత బలంగా ముందుకెళ్తోందని కుమారి సెల్జా చెప్పారు. హర్యానా ప్రజలు కాంగ్రెస్‌తో కలిసి ముందుకు సాగుతున్నారని తెలిపారు. హర్యానాలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడుతుందని దేశం మొత్తం చెబుతోందని.. ఇందులో తన పాత్ర కొంతమేర ఉంటుందని భావిస్తున్నట్లు తెలిపారు. క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ కార్యకర్తల సహకారం అంతకంటే ఎక్కువగా ఉంటుందన్నారు. ఎన్నికల ప్రచారానికి దూరంగా ఉండటంపై సెల్జా స్పందిస్తూ గతంలో తాను ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నానని, ప్రస్తుతం కూడా ప్రచారానికి వెళ్తానన్నారు. పార్టీలో అంతర్గతంగా కొన్ని సమస్యలు ఉంటాయని.. వాటిని బహిరంగ వేదికలపై చెప్పడం సరికాదన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో టికెట్ల కేటాయింపులో సెల్జా సిఫార్సు చేసిన అభ్యర్థులకు ప్రాధాన్యత లేదన్న అంశంపై ఆమె మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ కొందరు అభ్యర్థులను సిఫార్సు చేస్తున్నారని.. చివరికి అధిష్టానం నిర్ణయమే శిరోధార్యమన్నారు. ఎవరిని అదృష్టం వరిస్తుందో కాలమే నిర్ణయిస్తుందని తెలిపారు.

తాను ఉక్లానా నుంచి అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయాలనుకున్నట్లు తెలిపారు. ఉక్లానా తన స్వగ్రామమని.. అయినప్పటికీ టికెట్ దక్కలేదన్నారు. ప్రతిచోట మంచి అభ్యర్థులు ఉన్నారని, అటువంటి పరిస్థితుల్లో ఆశించిన అందరికీ టికెట్లు దక్కలేదని సెల్జా తెలిపారు.

## హెలికాప్టర్‌లోనూ 'పేజర్' పేలుడు.. అందుకే ఆ దేశాధ్యక్షుడి మరణం



**న్యూఢిల్లీ- నవభూమి:** ఆయనో శక్తిమంతమైన దేశానికి అధ్యక్షుడు. పైగా అణు సామర్థ్యం కలిగిన దేశం.. అత్యంత కీలకమైన ప్రాంతంలో ఉన్న దేశం.. అమెరికాకు ఆగర్భ శత్రువు కూడా.. అలాంటి దేశానికి అధ్యక్షుడు అంటే.. భద్రత మామూలుగా ఉండదు కదా.. ఇక ఆ ప్రాంతమంతా తీవ్ర స్థాయి ఘర్షణలతో ఉద్రిక్తంగా మారిన సమయంలో ఏ చిన్న ఘటన జరిగినా పెద్ద సంచలనమే.. అలాంటిది ఏకంగా దేశాధ్యక్షుడే చనిపోయారు.. దీనివెనుక ఎవరున్నారు? ఆయన పదవిపై కన్నేసిన పార్టీ నేతలా..? లేక శత్రు దేశ భద్రతా దళాలా..? లేక కేవలం ప్రమాదమా..? అనే చర్చ ప్రపంచాన్ని కుదిపేసింది. అయితే, దీనికి సమాధానం దొరకలేదు కానీ.. కీలక విషయం బయటపడింది. ఆ కొండల్లో.. కూలింది అందుకేనా ఇరాన్ అధ్యక్షుడిగా ఉన్న ఇబ్రహీం రైసీ తరచూ ఇజ్రాయెల్, అమెరికాలపై వ్యతిరేకతను వ్యక్తం చేస్తుండేవారు. ఓవైపు హమాస్ తో ఇజ్రాయెల్ యుద్ధం సాగుతున్నవేళ హమాస్ కు అండగా నిలిచే ఆయన అనూహ్యంగా మే నెలలో హెలికాప్టర్ కూలడంతో ప్రాణాలు కోల్పోయారు. అజర్ బైజాన్ సరిహద్దు కొండల్లో ఓ ప్రాజెక్టు ప్రారంభానికి వెళ్లిన ఆయన తిరిగి రాలేదు. అప్పట్లో వాతావరణం బాగోలేకనే ఈ దుర్ఘటన జరిగిందని అంతా భావించారు. ఇజ్రాయెల్ చేసిన పని అని కూడా చాలామంది అనుమానించారు. కానీ, ఏ ఆధారాలూ దొరకలేదు. ఆయన పేజర్ వాడారు.. లెబనాన్ లో గత మంగళవారం వరుసగా పేజర్లు పేలాయి. ఆ తర్వాత వాకీటాకీలు పేలాయి. దీంతో 700 మందికి పైగా చనిపోయినట్లు తేలింది. వేలాది మంది గాయపడ్డారు. దీంతో పేజర్ల వాడకం చర్చనీయాంశమైంది. ఉగ్రవాద సంస్థ హెజ్బొల్లాను టార్గెట్ చేసుకుని ఇజ్రాయెల్ చేసిన పని ఇదని అందరికీ తెలిసింది. ఇలాంటి సమయంలో ఇరాన్ ఎంపీ అహ్మద్ అర్దెస్తానీ కీలక వ్యాఖ్యలు చేశారు. రైసీ హెలికాప్టర్ ప్రమాదం-పేజర్ల పేలుళ్లను ముడిపెట్టారు. రైసీ కూడా పేజర్ వాడేవారని తెలిపారు. ఆ మేరకు ఫొటో ఒకటి బయటకు వచ్చింది. తాజాగా ఇరాన్ ఎంపీ వ్యాఖ్యలతో మరింత ప్రాధాన్యం సంతరించుకుంది. వీరు పేల్చేశారు.. అంతా బాగుండి రైసీ హెలికాప్టర్ కూలడం వెనుక కారణం పేజర్ పేలుడు అనే అభిప్రాయం వినిపిస్తోంది. రైసీ పేజర్ వాడేవారని.. అయితే హెజ్బొల్లాల కంటే ఇది మెరుగైన పేజర్ అని తెలుస్తోంది. అధ్యక్షుడు కాబట్టి భద్రతా ఫీచర్లు మెరుగ్గా ఉండొచ్చు.

## స్పేస్ స్టేషన్ కమాండర్‌గా సునీతా విలియమ్స్



**న్యూఢిల్లీ- నవభూమి:** అంతర్జాతీయ స్పేస్ స్టేషన్‌లో సునీతా విలియమ్స్ చిక్కుకున్న విషయం తెలిసిందే. 8 రోజుల మిషన్ కోసం వెళ్లిన ఆమె.. బోయింగ్ స్టార్‌లైనర్ స్పేస్‌క్రాఫ్ట్ సమస్య వల్లే 8 నెలలుగా అక్కడే ఉండిపోయారు. ఇప్పుడు ఆ స్పేస్ స్టేషన్‌కు కమాండర్‌గా మారింది సునీతా విలియమ్స్. రష్యా కాస్మోనాట్ ఓలెగ్ కోనెనెంకో ఆ కమాండ్‌ను సునీతాకు అప్పగించినట్లు నాసా ప్రకటించింది. కమాండర్ బాధ్యతలు అప్పగింత సమయంలో స్పేస్ స్టేషన్‌లో ఓ సెర్మనీ కూడా జరిగింది. కోనెనెంకో స్పేస్ స్టేషన్‌కు వెళ్లి ఏడాది కావోస్తోంది. అతని తో పాటు ట్రేసీ డైసన్, నికోలయి చుబ్‌లు కూడా త్వరలో భూమికి తిరిగిరానున్నారు. స్పేస్ స్టేషన్‌లోని మైక్రోగ్రావిటీ ల్యాబ్‌లో సునీతా వర్క్ చేస్తున్నది. మానవ, రోబోటిక్ మిషన్స్‌కు చెందిన టెక్నాలజీపై ఆమె సైంటిఫిక్ స్టడీ చేస్తున్నది. స్పేస్ స్టేషన్ కమాండ్‌ను సునీతా స్వీకరించడం ఇది రెండోసారి. 12 ఏళ్ల క్రితం కూడా ఆమె ఆ బాధ్యతలు నిర్వర్తించారు. స్పేస్ స్టేషన్‌లో భద్రతను చూసుకోవడమే ఆమె కీలక బాధ్యత అవుతుంది.

## చరిత్రలో తొలిసారి మనోళ్లకు 2 స్వర్ణాలు



**న్యూఢిల్లీ- నవభూమి:** మనోళ్లు అదరగొట్టేశారు. చరిత్రలో తొలిసారి మన భారత చెస్ క్రీడాకారులు విదేశీ వేదిక మీద చెలరేగిపోయారు. దీంతో.. గతంలో ఎప్పుడు లేని విధంగా చెస్ ఒలింపియాడ్ లో భారత్ చెస్ క్రీడాకారులు హిస్టరీ క్రియేట్ చేశారు. ఈ ఈవెంట్ లో తొలిసారి 2 స్వర్ణాలు సాధించారు. బుడాపెస్ట్ లో జరిగిన 45వ చెస్ ఒలింపియాడ్ లో పురుషుల.. మహిళల జట్లు తొలిసారి స్వర్ణాలు సాధించాయి. పురుషుల జట్టుకు సంబంధించి స్లోవేనియాతో జరిగిన 11వ రౌండ్ లోడి.గుకేశ్.. అర్జున్ ఇరిగేశీ.. ప్రజ్ఞానందలు తమ గేమ్ లతో విజయం సాధించారు. వాడ్లిమిర్ ఫెదోసీవ్ ను గుకేశ్ ఓడించారు. జాన్ సుబెల్జ్ పై ఇరగేశీ.. అంటన్ డెమ్చెంకో పై ప్రజా?నంద విజయం సాధించారు. వాస్తవానికి టైటిల్ గెలిచేందుకు పురుషుల జట్టుకు 11వ రౌండ్ లో డ్రా సరిపోతుంది. మిగిలిన గేమ్ లలో ఓడినా స్వర్ణం ఖాయమైంది. తాజా టోర్నీలో పురుషుల జట్టు తొలి ఎనిమిది రౌండ్ లలో గెలిచి.. తొమ్మిది రౌండ్ ను డ్రాగా ముగించారు. కీలకమైన పదో రౌండ్ లో అమెరికాను మట్టి కరిపించారు. చివరిదైన పదకొండో రౌండ్ లో స్లోవేనియాపై పైచేయి సాధించారు. ఇలా పురుషుల జట్టు సంతోషకరమైన వార్తతో సిద్ధం కాగా.. అనూహ్య పరిణామం ఒకటి చోటు చేసుకుంది. అదేమంటే.. భారత మహిళల జట్టు కూడా తొలిసారి బంగారుపతకాన్ని సాధించి రికార్డును క్రియేట్ చేశారు. 11వ రౌండ్ లో అజర్ బైజాన్ పై విజయం సాధించారు. హారిక.. దివ్య.. దేశ్ ముఖ్ లు తమ గేమ్ లలో విజయం సాధించగా.. ఆర్ వైశాలి మాత్రం డ్రాగా ముగించింది. వంతిక అగర్వాల్ మాత్రం అద్భుతమైన విజయాన్ని సాధించటంతో మహిళా జట్టు విజయాన్ని ఖాయం చేసుకుంది. దీంతో.. గతంలో ఎప్పుడూ లేని విధంగా రెండు స్వర్ణాలతో అదరగొట్టేశారు.

## బొగ్గు గని పేలుడు ఘటనలో 38 మంది మృతి: 14 మంది మిస్సింగ్



**టెహ్రాన్-నవభూమి:** ఇరాన్ బొగ్గు గనిలో జరిగిన పేలుడు ఘటనలో అనేక మంది మృతిచెందారు. ఇప్పటి వరకు కనీసం 38 మంది మరణించి ఉంటారని అంచనా వేశారు. మరో 14 మంది గని కార్మికుల ఆచూకీ ఇంకా చిక్కలేదు. రాజధాని టెహ్రాన్‌కు 335 కిలోమీటర్ల దూరంలో ఉన్న తబాస్‌లో బొగ్గు గని ఉన్నది. శనివారం రాత్రి గనిలో పేలుడు జరిగింది. ఆదివారం చాలా మంది మృతదేహాలను వెలికితీశారు. గనిలో ఉన్న సమయంలో భారీగా స్మోక్ వచ్చిందని, ఆ సమయంలో శ్వాస తీసుకోవడం ఇబ్బందిగా మారిందని ఓ కార్మికుడు తెలిపాడు. మీథేన్ వాయువు అకస్మాత్తుగా లీక్ కావడం వల్ల పేలుడు జరిగి ఉంటుందని భావిస్తున్నారు. కానీ పేలుడుకు ముందు లీకేజీ ఉన్నట్లు ఎటువంటి సంకేతాలు కనిపించలేదని అధికారులు వెల్లడించారు. అయితే మృతదేహాలపై ఎటువంటి బ్లాస్ట్ గాయాలు లేవని, వాళ్లు పేలుడుకు ముందే వాయువు వల్ల ప్రాణాలు కోల్పోయి ఉంటారని భావిస్తున్నారు. మందాన్‌జో కంపెనీ తబాస్ పర్వాదేహ్ 5 మైన్‌ను ఆపరేట్ చేస్తున్నది.

## లిక్కర్ తీసుకునే అలవాటు ఉందా? చదవటం మిస్ చేయొద్దు



**న్యూఢిల్లీ- నవభూమి:** హాని అన్న విషయం తెలిసినా.. పట్టించుకోకుండా వ్యవహరించే తీరు కనిపిస్తుంది. అది ధూమపానం విషయంలో కానీ మద్యపానం అంశంలో కానీ. ప్రతి సిగిరెట్ పాకెట్ మీదా.. ప్రతి లిక్కర్ సీసా మీదా.. డేంజర్ అలెర్టు ఉండటమే కాదు.. ఆరోగ్యం ఎంత ఖరాబు అవుతుందన్న విషయాన్ని చెప్పినా.. పట్టించుకోకుండా ఉండటం చూస్తూనే ఉంటాం. తాజాగా మద్యపానం అలవాటు ఉన్న వారికి మెదడులో రక్తస్రావం అధికంగా ఉండే ముప్పు ఉందన్న విషయాన్ని అమెరికాలో చేపట్టిన తాజా అధ్యయనం వెల్లడించింది. ఈసందర్భంగా పలు అంశాల్ని గుర్తించారు. మెట్లు ఎక్కితే నిమిషానికి ఖర్చుఅయ్యే కేలరీలు ఎంతో తెలుసా? ఫ్లోరిడా అట్లాంటిక్ వర్సిటీకి చెందిన షిమిట్ కాలేజీ ఆఫ్ మెడిసిన్ పరిశోధకులు చేపట్టిన అధ్యయనంలో కింద పడటం కారణంగా తలకు గాయాలపాలైన 3128 మందిపై పరిశోధనలు చేపట్టారు. వీరిలో 18.2 శాతం మందికి మద్యం అలవాటు ఉందని.. అందులో ఆరు శాతం మంది రోజూ తాగుతారన్న విషయాన్ని గుర్తించారు. మద్యం తాగని వారితో పోలిస్తే.. అప్పుడప్పుడు మద్యం తీసుకునే వారి మెదడులో రక్తస్రావం కావటం రెట్టింపుగా ఉన్నట్లు గుర్తించారు. అదే సమయంలో అప్పుడప్పుడు మద్యం తాగే వారిలో ఉండే ఈ ముప్పుతో పోలిస్తే.. రోజు మద్యం తాగే వారిలో ఈ ముప్పు 150 శాతం ఎక్కువగా ఉన్నట్లు గుర్తించారు. జర్నల్ ఆఫ్ ది అమెరికన్ కాలేజీ ఆఫ్ ఎమర్జెన్సీ ఫిజిషియన్స్ ఓపెన్ లో ఈ ఆసక్తికర అంశాలు వెలుగు చూశాయి. ఇదంతా 65 ఏళ్లకు పైబడిన పెద్ద వయస్కులు కింద పడి తలకు దెబ్బ తగిలి తీవ్ర గాయాలు అయినప్పుడు ఈ పరిస్థితి ఉందని గుర్తించారు. మొత్తంగా మద్యం తాగే వారిలో మెదడుపై పడే ప్రభావం.. రక్తస్రావానికి సంబంధించిన కారణాలపై కొందరు వైద్యులు మరిన్ని ఆసక్తికర అంశాల్ని చెబుతున్నారు. తల పుర్రెకు మెదడుకు మధ్య చిన్నచిన్న రక్తనాళాలు అనేకం ఉండటం తెలిసిందే. మామూలుగా కపాలం.. మెదడు మధ్య ఖాళీ ఉండదని.. వయసు పెరిగేకొద్దీ గ్రే మ్యాటర్ తగ్గుతూ మెదడు కుంచించుకుపోతుందని చెబుతున్నారు. మద్యం తాగే వారిలో ఇది వేగంగా.. ఎక్కువగా ఉంటుందని.. ఫలితంగా మెదడు.. కపాలం మధ్య ఖాళీ ఏర్పడి.. చిన్న గాయమైనా రక్తనాళాలు తెగి రక్తస్రావానికి అవకాశం ఉందంటున్నారు. దెబ్బ తగిలిన వెంటనే కాకున్నా.. కొద్ది రోజుల తర్వాత రక్తస్రావం జరుగుతుందని చెబుతున్నారు. దీర్ఘకాలంగా మద్యం తీసుకునే వారిలో బీ1 లోపం వస్తుందని.. దీని కారణంగా మతిమరుపు.. గందరగోళం.. ఒక వస్తువు రెండుగా కనిపించటం..కంటి కండరాలు పని చేయకపోవటం లాంటివి తలెత్తుతాయని చెబుతున్నారు. ఇక.. లిక్కర్ తీసుకునే వారికి.. వారి కాలేయం మీద ప్రభావం పడటం తెలిసిందే. శరీరంలో చేరే కొన్ని విషపదార్థాలు సహజంగా బయటకు వెళ్లిపోవాలి. కాలేయం పని చేయనప్పుడు అమ్మోనియా.. మాంగనీస్ రక్తంలో పేరుకుపోతాయని.. ఈ రెండింటి కారణంగా మెదడు దెబ్బ తింటుందని.. చురుకుదనం తగ్గి..జీవితకాలం తగ్గటం జరుగుతుందని చెబుతున్నారు. అంతేకాదు మెదడులో గ్రేమ్యాటర్.. వైట్ మ్యాటర్ అనేవి రెండు ఉంటాయని.. అల్కహాల్ తాగేవారిలోఆ రెండింటికి నష్టం జరుగుతుం దని.. ఫలితంగా ఫ్రాంటల్ బోబ్ పని చేయదని హెచ్చరిస్తున్నారు. మద్యం తాగే వారు తస్మాత్ జాగ్రత్త.

### ఉల్లి ధరలకు చెక్.. బఫర్ స్టాక్ విడుదలకు కేంద్రం నిర్ణయం

**దిల్లీ-నవభూమి:** దేశంలో ఉల్లి ధరలను నియంత్రించడానికి కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇది వరకే సేకరించి ముందస్తుగా నిల్వ చేసిన స్టాక్‌ను హోల్‌సేల్ మార్కెట్లోకి విడుదల చేయాలని నిర్ణయించింది. ఉల్లి ఎగుమతులపై ఆంక్షలు తొలగించిన నేపథ్యంలో దేశీయంగా ఉల్లి రిటైల్ ధరలు పెరుగుతుండడంతో కేంద్రం చర్యలు చేపట్టింది. దిల్లీతో పాటు మరికొన్ని ప్రధాన నగరాల్లోని హోల్‌సేల్ మార్కెట్లోకి బఫర్ స్టాక్‌ను విడుదల చేయాలని నిర్ణయించినట్లు వినియోగదారు వ్యవహారాల మంత్రిత్వ శాఖ కార్యదర్శి నిధి ఖరే సోమవారం పేర్కొన్నారు.

## 150 హిజ్‌బొల్లా టార్గెట్లపై ఐడీఎఫ్ వైమానిక దాడి



**ఖియాం-నవభూమి:** ఇజ్రాయిల్ దళాలుఇవాళ భీకర దాడికి దిగాయి. లెబనాన్‌పై రాకెట్ల వర్షం కురిపించాయి. దీంతో అనేక బోర్డర్ పట్టణాల్లో.. పొగ కమ్ముకున్నది. హిజ్‌బొల్లాకు చెందిన 150 టార్గెట్లపై అటాక్ చేసిన ఇజ్రాయిల్ రక్షణ శాఖ తెలిపింది. దక్షిణ లెబనాన్‌లో ఉన్న మారజయౌన్ పట్టణ సమీపంలో వైమానిక దాడి జరిగింది. వైమానిక దళానికి చెందిన ఫైటర్ జెట్స్.. దాడుల్లో పాల్గొన్నట్లు మిలిటరీ వెల్లడించింది. భారీగా రాకెట్ దాడులకు హిజ్‌బొల్లా ప్లాన్ వేసినట్లు తెలియడంతో ముందే అటాక్ చేసినట్లు ఐడీఎఫ్ తెలిపింది. దాడుల నేపథ్యంలో ఇండ్లను విడిచి వెళ్లాలని లెబనీస్ ప్రజలను ఐడీఎఫ్ కోరింది. హిజ్‌బొల్లా మిలిటెంట్ సంస్థ.. కొన్ని ఇండ్లను ఆయుధ క్షేత్రాలుగా వాడుతోందని, వాటిపై అటాక్ జరిగే అవకాశం ఉన్న నేపథ్యంలో ఆ ఇండ్ల నుంచి వెళ్లిపోవాలని ఆదేశించింది. దాడులు, ప్రతిదాడుల నేపథ్యంలో.. లెబనీస్ బోర్డర్ సమీపంలో అలర్ట్ సైరన్లు మోగుతున్నాయి.

## శివగామి పాత్రను స్ఫూర్తిగా తీసుకున్నా: స్వాగ్ భామ రీతూ వర్మ



హిట్లు, ఫ్లాపులతో సంబంధం లేకుండా కథను నమ్మి సినిమాలు చేసే యాక్టర్లలో ముందుంటాడు శ్రీ విష్ణు . ఈ టాలెంటెడ్ యాక్టర్ కాంపౌండ్ నుంచి వస్తోన్న తాజా చిత్రం స్వాగ్ హసిత్ గోలి దర్శకత్వం వహిస్తున్నాడు. పెళ్లి చూపులు ఫేం రీతూ వర్మ హీరోయిన్‌గా నటిస్తుండగా.. దక్షా నగార్కర్ మరో కీలక పాత్రలో నటిస్తోంది. స్వాగ్‌లో రీతూవర్మ వింజామర వంశపు రాణి రుక్మిణి దేవి పాత్రలో కనిపించనుంది. ఇప్పటికే రాజసం ఉట్టిపడే రాయల్ లుక్‌ను విడుదల చేయగా నెట్టింట వైరల్ అవుతోంది. ఈ చిత్రం అక్టోబర్ 4న గ్రాండ్‌గా విడుదల కానున్న నేపథ్యంలో ప్రమోషన్స్‌లో బిజీగా ఉంది స్వాగ్ టీం. ఈ సినిమాతో రీతూవర్మ శ్రీవిష్ణుతో కలిసి పదకొండేళ్ల (ప్రేమ ఇష్క్ కాదల్) తర్వాత సిల్వర్ స్క్రీన్‌పై మెరువబోతుంది. కాగా ప్రమోషనల్ ఇంటర్వ్యూలో రీతూవర్మ సినిమా గురించి మాట్లాడుతూ.. ఈ సినిమా ముందుగా అనుకున్న ప్రకారం గతేడాది విడుదల కావాల్సింది. పదేండ్ల తర్వాత వీఎఫ్ఎక్స్ పనుల కారణంగా కొంత ఆలస్యమవుతూ వచ్చింది. మేమిద్దరం చాలా సిగ్గపడే వ్యక్తులం. ఇద్దరి మధ్య ఉన్న కామన్ థింగ్ అదే. కానీ చాలా ఏండ్లుగా అతన్ని చూస్తున్నా. ఇండస్ట్రీలో తనకంటూ ఒక సముచిత స్థానాన్ని ఏర్పరచుకున్నాడు. సినిమాలో నా పాత్రకు బాహుబలిలో రమ్యకృష్ణ పోషించిన రాజమాత శివగామి పాత్రను స్ఫూర్తిగా తీసుకున్నానని చెప్పుకొచ్చింది రీతూ వర్మ.

నవచిత్ర



## ట్రిప్‌లో స్టైలిష్‌గా ప్రియాంకా జవాల్కర్.. ఇంతకీ ఎక్కడికెళ్లిందో తెలుసా..?



టాక్సీవాలా సినిమాతో తెలుగు ఫిలిం ఇండస్ట్రీకి ఎంట్రీ ఇచ్చింది ప్రియాంకా జవాల్కర్ . 2018లో విజయ్‌దేవరకొండతో కలిసి నటించిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద ఆశించిన స్థాయిలో ఆకట్టుకోలేకపోయినా.. ప్రియాంకా జవాల్కర్‌కు మాత్రం మంచి ఫ్యాన్ బేస్ సంపాదించి పెట్టింది. ఆ తర్వాత ఎస్ఆర్ కల్యాణ మండపం సినిమాతో మంచి బ్రేక్ అందుకుంది. 2024లో టిల్లు 2తో మెరిసిన ఈ బ్యూటీ కొత్త సినిమా ప్రకటించాల్సి ఉంది. ఈ భామ ప్రస్తుతం స్టైలిష్‌గా ప్రెట్టీ ఉమెన్ అవతార్‌లోకి మారిపోయిన లుక్స్ నెట్టింటిని షేక్ చేస్తున్నాయి. ఇంతకీ ఈ బ్యూటీ ఎక్కడికెళ్లిందనే కదా మీ డౌటు. పాపులర్ సిటీ న్యూయార్క్. ఎడ్వర్డ్ : యువరాణి ఓ గుర్రం ద్వారా రక్షించబడిన తర్వాత ఏమి జరుగుతుంది? వివియన్ : ఆమె వెంటనే అతన్ని రక్షించింది! ప్రెట్టీ ఉమెన్ సినిమా నుండి.. మీరు చూశారా? అంటూ క్యాప్షన్ ఇచ్చింది ప్రియాంకా జవాల్కర్. ప్రియాంకా జవాల్కర్ బ్లాక్ టాప్, సిల్వర్ జాకెట్ మ్యాచింగ్ ప్యాంట్స్‌లో స్టైలిష్‌గా కనిపిస్తూ నెటిజన్లకు కంటి మీద కునుకు లేకుండాచేస్తోంది. ఐకానిక్ స్ట్రీట్స్ మనహట్టన్ వీధుల్లో కెమెరాకు స్టన్నింగ్ ఫోజులిస్తూ దిగిన ఫొటోలపై మీరూ ఓ లుక్కేయండి మరి.




## నా డ్యాన్స్‌లను ఇష్టపడిన ప్రతీ ఒక్కరికి అంకితం : గిన్నీస్ రికార్డ్‌పై చిరంజీవి



టాలీవుడ్ మెగాస్టార్ చిరంజీవి చిరంజీవి గిన్నీస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో చెరగని స్థానం సంపాదించుకున్నాడని తెలిసిందే. డ్యాన్సుల్లో గిన్నీస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో స్థానం సంపాదించుకున్న తొలి నటుడిగా అరుదైన రికార్డు నెలకొల్పిన చిరంజీవి బాలీవుడ్ స్టార్ హీరో అమీర్ ఖాన్ చేతుల మీదుగా చిరంజీవి (యాక్టర్/డ్యాన్సర్)అవార్డును అందుకున్నాడు. ఈ సందర్భాన్ని సెలబ్రేట్ చేసుకుంటున్న చిరంజీవి తాజాగా సోషల్ మీడియాలో తన సక్సెస్‌లో భాగస్వాములైన అందరికీ కృతజ్ఞతలు తెలియజేశాడు. నేనెప్పుడూ ఊహించలేదు. దశాబ్దాలుగా ఇది కేవలం నాకు అవకాశం ఇచ్చిన నిర్మాతలు, డైరెక్టర్ల వల్లే సాధ్యమైంది. అందరూ మ్యూజిక్ డైరెక్టర్లు గొప్ప పాటలను అందించారు. కొరియోగ్రఫర్లు గుర్తుండిపోయే డ్యాన్సింగ్ మూవ్స్ కంపోజ్ చేశారు. ఇన్నేండ్లుగా నా పనిని ప్రశంసిస్తున్న మూవీ లవర్స్ వల్లే ఈ అవకాశం దక్కింది. నా స్నేహితులు, ప్రియమైన అభిమానులు, కుటుంబం, కోస్టార్లు, సినీ ఇండస్ట్రీకి చెందిన పెద్దలు, రాజకీయ, మీడియా ప్రతినిధులు, మీడియా మిత్రులు, గౌరవనీయ మంత్రులు, ప్రజా ప్రతినిధులు, మెంబర్స్ ఆఫ్ పార్లమెంట్, ఎమ్మెల్యేలతోపాటు ప్రతీ ఒక్కరు ఎల్లప్పుడూ నాపై చూపిస్తున్న ప్రేమాభిమానాలు, ఆశీస్సులకు నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు. ఈ గిన్నీస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ ఘనత.. నాతో సినిమాలు నిర్మించిన నిర్మాతలకి.. నన్ను నడిపించిన దర్శకులకి, అద్భుతమైన పాటలు ఇచ్చిన సంగీత దర్శకులకి, ఇన్ని విభిన్నమైన దక్కుతుంది. నన్ను అమితంగా ప్రేమించి, నా డ్యాన్సులను ఇష్టపడిన ప్రతి ఒక్కరికి ఇది అంకితం.. అంటూ సుదీర్ఘ సందేశాన్ని పోస్ట్ చేశాడు చిరంజీవి.

## ఈ మాటలు స్వయంగా చెప్పాలనుకున్నా.. : అచ్చ తెలుగులో మాట్లాడి ఆకట్టుకున్న జాన్వీ కపూర్..



తెలుగు అభిమానులకు బాలీవుడ్ స్టార్ నటి జాన్వీ కపూర్ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ మేరకు ఓ ప్రత్యేక వీడియోను ఇన్‌స్టా వేదికగా షేర్ చేశారు. ప్రస్తుతం జాన్వీ.. ఎన్టీఆర్ 'దేవర' చిత్రంలో నటిస్తున్న విషయం తెలిసిందే. ఆ చిత్రం ప్రీ రిలీజ్ ఈవెంట్ అనూహ్యంగా రద్దైంది. దీంతో చిత్ర బృందంతోపాటు, అభిమానులు తీవ్ర నిరాశలో ఉన్నారు. ఇక ఈ ఈవెంట్‌లో ప్రేక్షకులు, అభిమానులకు చెప్పాలనుకున్న మాటలను జాన్వీ ఈ వీడియో ద్వారా చేరవేశారు. ఇందులో జాన్వీ అచ్చతెలుగులో మాట్లాడటం అందరినీ ఆకట్టుకుంటోంది. 'అందరికీ నమస్కారం. నన్ను ఇంతగా ఆదరిస్తూ, నాపై ఇంత ప్రేమను చూపిస్తున్నందుకు తెలుగు ఆడియన్స్‌కు ధన్యవాదాలు. నన్ను జానూ పాప అని పిలుస్తున్న ఎన్టీఆర్ అభిమానులకు ప్రత్యేక కృతజ్ఞతలు. నన్ను మీరు సొంత మనిషిలా భావించడం చాలా సంతోషాన్నిస్తోంది. మా అమ్మ మీకు ఎంత ముఖ్యమో నాకు తెలుసు. మా అమ్మకు కూడా మీరందరూ అంతే ముఖ్యం. అలాగే నాకు కూడా. నన్ను ఇంతలా సపోర్ట్ చేస్తున్న మీరందరూ గర్వపడేలా ప్రతిరోజూ కష్టపడతాను. దేవర నా మొదటి అడుగు. శివ సర్, ఎన్టీఆర్ సర్ నన్ను ఈ సినిమాకు ఎంపిక చేయడం నా అదృష్టంగా భావిస్తున్నాను. మా ప్రయత్నం మీ అందరికీ నచ్చుతుందని ఆశిస్తున్నాను. ఈ ప్రయత్నంలో నాకు ప్రతి అడుగులోనూ సపోర్ట్‌గా నిలిచినందుకు దేవర టీమ్ ప్రతి ఒక్కరికీ పేరుపేరునా నా ధన్యవాదాలు' అని తెలిపారు. ఈ మాటలు తాను స్వయంగా చెప్పాలనుకున్నట్లు జాన్వీ తెలిపారు. అయితే, ఈ సారి అలా కుదరలేదన్నారు. త్వరలోనే అందరినీ కలుస్తానన్నారు. ప్రస్తుతానికి ఇది తన తరఫు నుంచి అభిమానులకు చిన్న మెసేజ్ అంటూ వీడియోకు క్యాప్షన్ ఇచ్చారు. ప్రస్తుతం ఈ వీడియో వైరల్‌గా మారింది. వీడియోలో జాన్వీ లంగా ఓణీ కట్టుకుని అచ్చ తెలుగులో మాట్లాడుతూ ఆకట్టుకున్నారు.

## బోటులో రౌడీ హీరో షికారు..



టాలీవుడ్ రౌడీ హీరో విజయ్ దేవరకొండ, జెర్సీ ఫేమ్ గౌతమ్ తిన్ననూరి కాంబినేషన్ లో ఓ సినిమా వస్తున్న విషయం తెలిసిందే. 'వీడీ12' అనే వర్కింగ్ టైటిల్‌తో ఈ ప్రాజెక్ట్ రానుండగా విజయ్ దేవరకొండ కెరీర్‌లోనే అత్యంత భారీ బడ్జెట్‌తో ఈ సినిమా తెరకెక్కుతుంది. పీరియాడికల్ బ్యాక్‌డ్రాప్‌లో ఈ సినిమా వస్తుండగా.. ప్రస్తుతం శ్రీలంకలో శరవేగంగా షూటింగ్ జరుపుకుంటుంది. ఇదిలావుంటే ఈ సినిమా షూటింగ్ అనంతరం ఖాళీ సమయంలో విజయ్ దేవరకొండ బోట్ రైడ్ చేశాడు. విజయ్ ఒక్కడే బోట్ రైడ్ చేస్తూ నీటిలో దూసుకెళ్లిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. 'సప్త సాగరాలు దాటి' ఫేమ్ రుక్మిణీ వసంత్ కూడా ఈ సినిమాలో కథానాయికగా ఎంపిక అయినట్లు టాక్. కాగా దీనిపై చిత్రబృందం నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. అనిరుధ్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రాన్ని సితార ఎంటర్‌టైన్‌మెంట్ సంస్థ తెరకెక్కిస్తున్నది. ఈ యాక్షన్ థ్రిల్లర్‌లో విజయ్ గూఢచారి పాత్రలో కనిపించనున్నారు.

## ఇంటి సహాయకుడిపై దాడి.. 'ది గోట్' నటి పార్వతి నాయర్‌పై కేసు నమోదు



కోలీవుడ్ హీరోయిన్, 'ది గోట్' నటి పార్వతి నాయర్ పై కేసు నమోదు అయ్యింది. పార్వతి నాయర్ ఇంట్లో పనిచేస్తున్న తనను దొంగతనం నెపంతో గదిలో బంధించి దాడి చేసినట్లు సుభాష్ చంద్రబోస్ అనే వ్యక్తి ఫిర్యాదు చేశాడు. దీంతో హీరోయిన్ పార్వతి నాయర్, సహా మరో నలుగురిపై తేనాంపేట పోలీసులు కేసు నమోదు చేశారు. నటిపై పలు సెక్షన్ల కింద పోలీసులు కేసులు బుక్ చేసి దర్యాప్తు చేపట్టారు. సుభాష్ మొదట్లో కేజీఆర్ స్టూడియోస్‌లో సహాయకుడిగా పని చేసేవాడు. ఆ తర్వాత 2022 నుంచి పార్వతి నాయర్ నివాసంలో పని చేస్తున్నాడు. అయితే, తన ఇంట్లో ఖరీదైన వాచీలు, ల్యాప్‌టాప్‌లు, ఐఫోన్లు చోరీకి గురయ్యాని పార్వతి పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు సుభాషే దొంగతనం చేశాడని ఆరోపించింది. నటి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి అతన్ని అరెస్ట్ చేశారు. ఆ తర్వాత కొన్ని రోజులకు ఈ కేసులో సుభాష్‌ను పోలీసులు విడుదల చేశారు. దీంతో అతను కేజేఆర్ స్టూడియోస్‌లోనే తిరిగి పనిలోచేరారు. అయితే, అక్కడ పనిచేస్తున్న తనను పార్వతి చెప్పుతో కొట్టిందని సుభాష్ ఆరోపించాడు. ఆమెతోపాటు మరో నలుగురు తనను దూషించారని తెలిపాడు. ఈ మేరకు నటిపై చెన్నైలోని తేనాంపేట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. అయితే, పోలీసులు ఎలాంటి చర్యలూ తీసుకోలేదు. దీంతో అతను సైదానెట్ 19 ఎంఎం కోర్టును ఆశ్రయించాడు. నటితో పాటు మరికొందరు దొంగతనం నెపంతో తనను వేధించారని వాపోయాడు. కేసును పరిశీలించిన సైదాపేట మెజిస్ట్రేట్ నటిపై చర్యలు తీసుకోవాలని పోలీసులను ఆదేశించింది. కోర్టు ఆదేశాల మేరకు పార్వతి నాయర్, మరో నలుగురిపై తేనాంపేట పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఈ మేరకు విచారణ చేపట్టారు. కాగా, పార్వతి.. పాపిన్స్, స్టోరీ కథే, యెన్నై అరిందాల్, ఉత్తమ్ విలన్, నిమిర్ వంటి చిత్రాల్లో నటించి మెప్పించింది. ఇక రణవీర్ సింగ్ 83లో చిత్రంలో కూడా పనిచేసింది. ఇక పార్వతి నాయర్ చివరిసారిగా దళపతి విజయ్ నటించిన 'గోట్' చిత్రంలో కనిపించింది.

## కివీస్‌పై 63 రన్స్ తేడాతో నెగ్గిన శ్రీలంక



**గాలె–నవభూమి:** న్యూజిలాండ్‌తో జరిగిన తొలి టెస్టులో శ్రీలంక విజయం సాధించింది. 63 రన్స్ తేడాతో గాలె టెస్టులో విక్టరీ కొట్టింది. లంక స్పిన్నర్ ప్రభాత్ జయసూర్య రెండో ఇన్నింగ్స్‌లో కీలకమైన అయిదు వికెట్లు తీసి కివీస్‌ను దెబ్బతీశాడు. 275 రన్స్ టార్గెట్‌తో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన కివీస్.. కేవలం 211 రన్స్‌కు ఆలౌటైంది. ఇవాళ అయిదో రోజు ఆట ఆరంభమైన 15 నిమిషాల్లోనే చివరి రెండు వికెట్లను న్యూజిలాండ్ కోల్పోయింది. రచిన్ రవీంద్ర ఒంటరి పోరాటం చేసి 92 రన్స్ చేశాడు. సుడులు తిరుగుతున్న గాలె పిచ్‌పై కివీస్ బ్యాటర్లు పరుగులు రాబట్టడంలో తడబడ్డారు. ఇదే పిచ్‌పై గురువారం రెండో టెస్టు ప్రారంభంకానున్నది.

## బుమ్రా.. దేవుడు చేసిన అద్భుతం.. ఎందుకంటే?



**న్యూఢిల్లీ–నవభూమి:** అంతర్జాతీయ క్రికెట్‌లో టీమిండియా విజయాల్లో ఒకప్పుడు బ్యాటర్ల వాటానే సింహభాగం ఉండేది. కానీ ఇప్పుడు ట్రెండ్ మారింది. బౌలర్లు సైతం మేము కూడా జట్టును గెలిపించగలం అని చాటుతున్నారు. అందుకు..పేసర్ జస్ప్రీత్ బుమ్రా నే పెద్ద ఉదాహరణ. గత కొంతకాలంగా అతడు భారత జట్టుకు కొండంత భరోసా ఇస్తున్నాడు. మొన్న టీ20 వరల్డ్ కప్‌లో సంచనల ప్రదర్శనతో జట్టును విజేతగా నిలిపిన యార్కర్ కింగ్.. తాజాగా చెపాక్ స్టేడియంలో బంగ్లాదేశ్ నడ్డి విరిచాడు.

మ్యాచ్ విన్నర్‌గా పేరొందిన బుమ్రా ఈతరంలో తనకు సాటి ఇంకొకరు లేరని చాటాడు. తొలి టెస్టులో అద్భుత బౌలింగ్‌తో అదరగొట్టిన బుమ్రాపై యువపేసర్ ఆకాశ్ దీప్ సంచలన వ్యాఖ్యలు చేశాడు. 'దేవుడు బుమ్రాను ప్రత్యేకంగా తయారు చేశాడ'ని ఆకాశ్ అన్నాడు.

నవక్రీడ

## ప్రపంచ కప్ ప్రమోషనల్ సాంగ్ వచ్చేసింది.. ఫుల్ జోష్‌లో అభిమానులు



**న్యూఢిల్లీ–నవభూమి:** మహిళల టీ20 వరల్డ్ కప్ తొమ్మిదో ఎడిషన్‌కు ఇంకో పది రోజులే ఉంది. క్రికెట్ అభిమాను లతో పాటు అన్ని జట్లు కూడా ఈ మెగా టోర్నీ కోసం ఉత్సాహంగా ఎదురుచూస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఐసీసీ పొట్టి వరల్డ్ కప్ క్రేజ్‌ను మరింత పెంచేందుకు థీమ్ పాటను విడుదల చేసింది. 'వాటెవర్ ఇట్ టేక్స్'తెలుగులో 'ఏదైనా చేసేద్దాం' అనే టైటిల్‌తో కూడిన ఈ పాట వీడియో వరల్డ్ కప్ ట్రోఫీతో మొదలవుతుంది. ఒక నిమిషం 40 సెకండ్ల నిడివిగల ఈ వీడియో మహిళల క్రికెట్ కోసం ఎంతో కృషి చేసిన క్రీడాకారిణుల ప్రయాణాన్ని కళ్లకు కట్టింది. అంతేకాదు మెగా టోర్నీలో పాల్గొంటున్న జట్లు, గతంలో ట్రోఫీని ముద్దాడిని జట్ల విజయోత్సవ సంబురాలను అద్భుతంగా ఆవిష్కరించారు. దాంతో, ఈ వీడియో చూసిన అభిమానులు వరల్డ్ కప్ జోష్‌లో మునిగి తేలుతున్నారు.

Printed,Published & Owned by SHAIK SHAHANAZ, Printed at SUPER PRINTERS Web offset Printers 2-3-655/C/118,Azad Nagar,Amberpet Circle 23,HYDERABAD -500113(T.S.), and Published D.No: 10-2-287/1/,Ground Floor,Santhinagar,A.C Guards,Masabtank,HYDERABAD - 500028,State TELANGANA (India). Editor: **SHAIK SHAHANAZ**, Phone: 9246213493,Email : navabhoomidaily@gmail.com,navabhoomi1@gmail.com **RNI No: TEL TEL: 82083**